www.ninadam.co.in

తెలుగు దినపత్రిక

# నినాదం

నిఖార్సైన జర్నలిజం

| సోమవారం 7- 1 - 2025 | సంపుటి : 21 | సంచిక : 111 | పేజీలు : 12 + 12 వెల : రూ. 7/- |
|---|---|---|---|

Published from Vijayawada Circulated from Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Ananthapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam

## పిల్లలకు విషమిచ్చి..



బెంగుళూరు, (నినాదం):

కర్ణాటక రాజధాని బెంగళూరులో ఘోరం జరిగింది. చిన్నారులైన తమ ఇద్దరు పిల్లలకు విషమిచ్చి దంపతులు ఆత్మహత్యకు పాల్పడ్డారు. ఈఘటనతో స్థానికంగా తీవ్ర విషాదం అలుముకుంది. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. వివరాల్లోకి వెళ్తే.. ఉత్తరప్రదేశ్ రాష్ట్రం ప్రయాగరాజ్‌కు చెందిన అనూప్ కుమార్ (38) ఉద్యోగరీత్యా భార్యపిల్లలతో కలిసి కర్ణాటక రాజధాని బెంగళూరులో ఉంటున్నాడు. అనూప్ భార్య రాఖీ (35) గృహిణి. వీరికి అనుప్రియ (5), ప్రియాన్ష్ (2) అనే ఇద్దరు పిల్లలు ఉన్నారు.

2

## మెటానిమో కేసులతో అప్రమత్తం

### వైద్యారోగ్యశాఖ మంత్రి

**అమరావతి:** కర్ణాటక, గుజరాత్‌లో హ్యూమన్ మెటానిమో వైరస్ కేసులు బయటపడిన నేపథ్యంలో అప్రమత్తమైనట్లు ఏపీ వైద్యారోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలిపారు. రాష్ట్రానికి వైరస్ వల్ల ఎలాంటి ముప్పు లేదని ఇప్పటికే ఐసీఎంఆర్ ప్రకటించిందని స్పష్టం చేశారు. నూతన వైరస్‌పై వైద్యాధికారులతో సమీక్ష నిర్వహించినట్లు చెప్పారు. కావాల్సిన వైద్య పరికరాలను సిద్ధం చేసుకుంటున్నట్లు తెలిపారు.

## అవగాహన లేని సకల శాఖల మంత్రి..

### లోకేశ్‌పై గుడివాడ సెటైర్లు



**వైజాగ్:** ఏపీ మంత్రి నారా లోకేశ్‌పై మాజీ మంత్రి, వైసీపీ నేత గుడివాడ అమర్‌నాథ్ తీవ్ర విమర్శలు గుప్పించారు. రాష్ట్రంలోని ఏ శాఖ మీద అవగాహన లేకుండానే నారా లోకేశ్ సకల శాఖల మంత్రిగా తయారయ్యారని ఎద్దేవా చేశారు. వైజాగ్‌లో గుడివాడ అమర్‌నాథ్ మీడియాతో మాట్లాడుతూ.. మాజీ సీఎం వైఎస్ జగన్ మీద మాట్లాడి లోకేశ్ అభాసుపాలయ్యారని విమర్శించారు.

2

## ఛత్తీస్‌ఘడ్‌లో పేలిన మందుపాతర

### తొమ్మిదిమంది భద్రతా బలగాల హతం

### మరో ఆరుగురి పరిస్థితి విషమం

### బీజాపూర్ ఆస్పత్రికి క్షతగాత్రుల తరలింపు

-రాయపూర్, (నినాదం)

ఛత్తీస్‌గఢ్‌లోని సుకుమా జిల్లాలో మావోయిస్టులు ఘాతుకానికి పాల్పడ్డారు. కుత్రు అటవీ ప్రాంతంలో భద్రతాబలగాలు ప్రయాణిస్తున్న వాహనాన్ని మందుపాతర పెట్టి పేల్చివేశారు. ఈ ఘటనలో 9 మంది జవాన్లు మృతి చెందగా.. పలువురికి గాయాలయ్యాయి. ఐఈడీ పేలిన సమయంలో వ్యాన్‌లో 15 మంది జవాన్లు ఉన్నట్లు సమాచారం. క్షతగాత్రులను బీజాపూర్ జిల్లా ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. పెట్రోలింగ్‌లో భాగంగా ఉదయం జవాన్లు కుత్రు అటవీ ప్రాంతంలో ప్రయాణిస్తుండగా.. వారిని లక్ష్యంగా చేసుకొని మావోయిస్టులు ఐఈడీ పేల్చివేశారు.

గతకొన్నాళ్లుగా ఛత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్, సుకుమా జిల్లాల్లో మావోయిస్టుల కదలికలు పెరుగుతున్నాయి. ఈ క్రమంలో పోలీసులు, మావోయిస్టుల మధ్య తరచూ కాల్పులు చోటు చేసుకుంటున్నాయి. శనివారం అర్ధరాత్రి ఛత్తీస్‌గఢ్ లోని బస్తర్ ప్రాంతంలో భద్రతా దళాలు, మావోయిస్టులకు మధ్య జరిగిన కాల్పుల్లో నలుగురు మావోయిస్టులు మృతి చెందగా..ఓ కానిస్టేబుల్ ప్రాణాలు కోల్పోయినట్లు అధికారులు పేర్కొన్నారు.

ఈ నేపథ్యంలో సోమవారం భద్రతా దళాలు మావోయిస్టుల కోసం గాలిస్తున్న సమయంలో ఈ ఘటన చోటుచేసుకుంది. ఛత్తీస్‌గఢ్ దండకారణ్యం నెత్తురోడుతోంది. తాజాగా.. మావోయిస్టుల ఘతుకానికి తొమ్మిది మంది జవాన్లు మరణించారు. ఈ దారుణ ఘటన ఛత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్‌లో చోటుచేసుకుంది.. మావోయిస్టులు భద్రతా బలగాల వాహనాన్ని మందుపాతరతో పేల్చేశారు. ఈ ఘటనలో తొమ్మిది

➢ 2వ పేజిలో..



## కరెంట్ బిల్లు భారం ఉండదు



- కుప్పం నియోజకవర్గంలో పీఎం సూర్య ఘర్ సోలార్ పైలట్ ప్రాజెక్టు ప్రారంభం
- మన ఇళ్లపై మనమే కరెంట్ ఉత్పత్తి చేసుకోవాలి: సీఎం

### ప్రతి ఇంటికి నెలకు 200 యూనిట్లు ఉత్పత్తి చేసుకునే అవకాశం

### ఏడాదికి రూ.4 వేల విలువైన కరెంట్ వినియోగం

కుప్పం, (నినాదం):

మన ఇళ్లపై మనమే కరెంట్ ఉత్పత్తి చేసుకోవాలని సీఎం చంద్రబాబు సూచించారు. సౌర, పవన విద్యుత్‌కు ఎక్కువ ప్రాధాన్యం ఇచ్చామని తెలిపారు. తమ చిన్నప్పుడు కరెంట్ ఉంటే గొప్పగా చెప్పుకునేవాళ్లమని గుర్తు చేసుకున్నారు. సౌర, పవన విద్యుత్ వల్ల ప్రజలకు భారం తగ్గుతుందని అన్నారు. కుప్పం నియోజకవర్గంలోని నడిమూరు గ్రామంలో పీఎం సూర్య ఘర్ సోలార్ పైలట్ ప్రాజెక్టును సీఎం చంద్రబాబు ప్రారంభించారు.

కరెంట్ బిల్లు కట్టే భారం ఉండదు: ఈ పథకం ద్వారా ప్రతి ఇల్లూ నెలకు 200 యూనిట్లు ఉత్పత్తి చేసుకునే అవకాశం ఉందని సీఎం చంద్ర బాబు తెలిపారు. 60 యూనిట్లు వాడుకోవచ్చని, 140 యూనిట్లు గ్రిడ్‌కు ఇవ్వవచ్చని అన్నారు. ఏడాదికి రూ.4 వేల విలువైన కరెంట్ ఉచితంగా వాడుకోవచ్చన్న సీఎం, మీకు అదనంగా ఏడాదికి రూ.5 వేల వరకు ఆదాయం వస్తుందని పేర్కొన్నారు. భవిష్య త్తులో కరెంట్ బిల్లు కట్టే భారం ఉండదని సీఎం చంద్రబాబు చెప్పారు. కుప్పంలో మొత్తం ఎలక్ట్రిక్ వాహనాలు ఉండేలా చర్యలు తీసుకుంటామ న్నారు.

మోడల్ నియోజకవర్గంగా కుప్పం: మనం ఇప్పుడు కాలుష్య కోరల్లో ఉన్నామని సీఎం చంద్రబాబు అన్నారు. ఎరువులు, పురుగుమం దులు వేసిన ఆహారం మనం తింటున్నామని, ఇళ్లు, పరిసరాల్లో చెత్తాచెదారం పోగేసుకుంటున్నా మని తెలిపారు. చెత్తాచెదారం వల్ల అనేక వ్యాధులు వస్తున్నాయని, జీరో ఎమిషన్ అంటున్న ఐఐటీ కాన్పూర్ బృందాన్ని అభినందిస్తు న్నానని అన్నారు. ఆటోలు, బైకులను ఇంటివద్దే ఛార్జింగ్ చేసుకోవచ్చని, భవిష్యత్తులో ఎలక్ట్రిక్ సైకిళ్లు బాగా పెరగాలని సూచించారు. కుప్పంను మోడల్ నియోజకవర్గంగా మారుస్తా మన్న బృందానికి అభినందనలు తెలియజేశారు.

### సాగునీరు తెస్తాం..

జూన్‌లోగా కుప్పంకు సాగునీరు: ఎక్కడికక్కడ చెట్లు పెంచాలని, నీరు నిల్వ చేసుకోవాలని సీఎం చంద్రబాబు పిలుపునిచ్చారు. వచ్చే జూన్‌లోగా హంద్రీనీవా పూర్తి చేసి కుప్పంకు సాగునీరు తెస్తామని వెల్లడించారు. గతంలో జన్మ భూమి, శ్రమదానం కుప్పం నుంచే ప్రారంభించామని గుర్తు చేశారు.

➢ 2వ పేజిలో..

## ధాన్యం సేకరణ

### మంత్రి నాదెండ్ల మనోహర్ వెల్లడి



**అమరావతి, (నినాదం:**

ధాన్యం సేకరించిన 24 గంటల్లో రైతుల ఖాతాల్లో సొమ్ము జమ చేస్తున్నామని మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. ఆదివారం నాటికి 27లక్షల మెట్రిక్ టన్నులు సేకరించామని చెప్పారు. ధాన్యం సేకరణపై మంత్రి 'ఎక్స్'లో పోస్ట్ చేశారు. '4,15,066 మంది రైతుల నుంచి ఖరీఫ్ సీజన్‌లో ధాన్యం సేకరించాం. వైకాపా హయాంలో కేవలం 2 లక్షల మంది రైతుల నుంచే ధాన్యం కొన్నారు. ధాన్యం సేకరించిన 24 గంటల్లో రైతుల ఖాతాల్లో సొమ్ము జమ చేస్తున్నాం. రైతుల ఖాతాల్లో ఇప్పటివరకు రూ.6,083.69 కోట్లు జమ చేశాం. వైకాపా హయాంలో ధాన్యం డబ్బులు కూడా సక్రమంగా ఇవ్వలేదు. రైతుల కుటుంబాల్లో కూటమి ప్రభుత్వం సంక్రాంతి సందడి తెచ్చింది'అని నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు.

➢ 2వ పేజిలో..

## ఢిల్లీ సిఎం అతిషీపై అనుచిత వ్యాఖ్యలు

మీడియా ముందు భోరున విలపించిన అతిషి



➢ 2వ పేజిలో..



## చైనా వైరస్

### భారీగా నష్టపోయిన షేర్ మార్కెట్

ముంబై: కొత్త వైరస్ ప్రకంపనలతో షేర్ మార్కెట్ కుదేలయ్యింది. మరోసారి వైరస్ గుబులు మొదలైంది. దేశంలో హెచ్‌ఎంపీవీ కేసులు వెలుగు చూసిన వేళ సూచీలు అమ్మకాల ఒత్తిడి ఎదుర్కొన్నాయి. ఆసియా మార్కెట్ల నుంచి బలహీన సంకేతాలు, విదేశీ మదుపర్ల అమ్మకాలు సూచీలను పడేశాయి. ఇంట్రాడేలో సెన్సెక్స్ 1400 పాయింట్ల మేర పతనం అవ్వగా.. నిఫ్టీ 23,550 స్థాయికి చేరింది. ఆసియా మార్కెట్ల నుంచి బలహీన సంకేతాలు కూడా మన మార్కెట్లపై ప్రభావం చూపాయి. మరికొన్ని రోజుల్లో అమెరికా అధ్యక్షుడిగా ట్రంప్ బాధ్యతలు స్వీకరించనున్న నేపథ్యంలో చైనా సహా మరికొన్ని దేశాలపై టారిఫ్‌ల భయం వెంటాడుతోంది. దీంతో జపాన్ నిక్కీ, హాంకాంగ్, షాంఘై మార్కెట్లు నష్టాల్లో ముగిశాయి.

➢ 2వ పేజిలో..

## హెచ్‌ఎంపీవీ కొత్తది కాదు..

### ఆందోళన వద్దు: కేంద్ర ఆరోగ్య మంత్రి జేపీ నడ్డా



న్యూఢిల్లీ: దేశంలోకి వ్యాపించిన హ్యూమన్ మెటా ప్న్యూమో వైరస్ (హెచ్‌ఎంపీవీ) కొత్తది కాదని కేంద్ర ఆరోగ్య మంత్రి జేపీ నడ్డా తెలిపారు. 2001లో గుర్తించిన ఈ వైరస్ గురించి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అన్నారు. కర్ణాటక రాజధాని బెంగళూరులో ఇద్దరు శిశువులు, గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో ఒక చిన్నారి, పశ్చిమ బెంగాల్‌లో

➢ 2వ పేజిలో..

## రెరా వ్యవహారాలన్నీ ఇక ఆన్‌లైన్‌లోనే

### రెరా పెండింగ్ దరఖాస్తులపై స్పెషల్ డ్రైవ్

### అధికారుల తీరుపై మంత్రి నారాయణ ఆగ్రహం



విజయవాడ (నినాదం):

ఆఫ్‌లైన్ కాకుండా ఇక ఆన్‌లైన్‌లోనే రెరా కార్యకలాపాలు వచ్చే నెల నుంచి అమలు చేసేలా చూస్తామని పురపాలకశాఖ మంత్రి నారాయణ ప్రకటించారు. రెరాలో ఆలస్యాలపై వచ్చిన ఫిర్యాదులపై స్పందిస్తూ..రెరా అధికారుల తీరుపై మంత్రి నారాయణ ఆగ్రహం వ్యక్తం చేశారు. దరఖాస్తులు పెండింగ్‌లో పెట్టడంపై మంత్రి ఫైర్ అయ్యారు. ఏపీ రెరాలో పెండింగ్ దరఖాస్తులపై మంత్రి ఈరోజు స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. రెరా అధికారులపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

రెరాలో అనుమతుల కోసం నెలల తరబడి దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయి. ఈ విషయాన్ని మంత్రి దృష్టికి పలువురు బిల్డర్లు, డెవలపర్లు తీసుకొచ్చారు. ఎనిమిది నెలలుగా ఎందుకు దరఖాస్తులు పెండింగ్‌లో పెట్టారని మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. కావా లనే దరఖాస్తురాదులను వేధిం పులకు గురి చేస్తునట్లు మంత్రికి ఫిర్యాదు చేశారు. ప్రభు త్వానికి చెడ్డ పేరు తెచ్చేలా వ్యవహరిస్తు న్నారని కొంతమంది అధికారుల తీరుపై మండిపడ్డారు. అంశాల వారీగా పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులపై మంత్రి నారాయణ ఆరా తీశారు. రెరా అధికారులతో నారాయణ సమీక్ష సమావేశం నిర్వహిం చారు. ఆయన మాట్లాడుతూ.. మంత్రి ఏపీ రెరాకు సంబం ధించి అనేక వినతులు వచ్చాయని.. 167 దరఖాస్తులు షార్ట్ ఫాల్స్ పంపారని తెలిపారు. పరిష్కారం కావడం లేదని కొన్ని ఫిర్యాదులు వచ్చాయన్నారు. మా సమాచారం అందుకుని 30మంది క్లయింట్లు, ప్రతినిధులు వచ్చారు. అనేక అంశాల పై

➢ 2వ పేజిలో..

## ఫ్యాన్స్ మరణానికి కారణం మీరు కాదా..

### మాజీ మంత్రి రోజా



➢ 2వ పేజిలో..

Twitter

గేమ్‌ఛేంజర్ సినిమా ప్రిరిలీజ్ ఈవెంట్‌కు వెళ్లొస్తుండగా ఇద్దరు అభిమానులు మరణించిన ఘటన ఇప్పుడు రాజకీయ రంగు పులుముకుంటున్నది. ఇద్దరు అభిమానుల మృతిపై స్పందించిన డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్.. గత వైసీపీ ప్రభుత్వం రోడ్లను పాటించకపోవడం వల్లే ఈ దుర్ఘటన జరిగిందని వ్యాఖ్యానించారు. పవన్ కల్యాణ్ చేసిన ఈ కామెంట్లపై వైసీపీ నేత, మాజీ మంత్రి రోజా సెల్వమణి మండిపడ్డారు. మానవత్వం మరిచి నిందలు వేస్తారా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఫ్యాన్స్ చనిపోయి మూడు రోజులైనా వారి కుటుంబాలను పరామర్శించకపోగా చౌకబారు రాజకీయం చేయడం తగునా అని ప్రశ్నించారు.

## పేర్ని నాని కేసులో 8 వరకు ఆంక్షలు అమలు

➢ 2వ పేజిలో..

## పుష్పకేమో నీతులు చెప్తారా? గేమ్‌ఛేంజర్‌కి పాటించరా..

### పవన్‌పై అంబటి రాంబాబు సెటైర్లు



Twitter

➢ 2వ పేజిలో..

ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌పై మాజీ మంత్రి అంబటి రాంబాబు మరోసారి విమర్శలు గుప్పించారు. గేమ్‌ఛేంజర్ ప్రీ రిలీజ్ ఈవెంట్‌కు వెళ్లొస్తూ ఇద్దరు అభిమానులు మరణించిన ఘటనపై పవన్ కల్యాణ్ వ్యవహరించిన తీరుపై మండిపడ్డారు. పుష్పకేమో నీతులు చెప్తారా? గేమ్‌ఛేంజర్‌కి పాటించరా అంటూ ట్విట్టర్ (ఎక్స్) వేదికగా ప్రశ్నించారు. అంతకుముందు గేమ్‌ఛేంజర్ ఈవెంట్ సమయంలో పవన్ కల్యాణ్ చేసిన వ్యాఖ్యలపైనా అంబటి రాంబాబు విమర్శలు చేశారు.

## ప్రధాని మోడీతో సత్యనాదెళ్ల భేటీ

### కృత్రిమ మేథ విస్తరించడంలో కలిసి పనిచేస్తాం

**విజయవాడ, (నినాదం):**

కృత్రిమ మేధను విస్తరించడంలో భారత్‌తో కలిసి పనిచేస్తామని మైక్రోసాఫ్ట్ సీఈవో సత్య నాదెళ్ల పేర్కొన్నారు. భారత్‌ను ఏఐ-ఫస్ట్‌గా రూపొందించడం కోసం పనిచేయడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ప్రతి భారతీయుడు వీటి ప్రయోజనాలను పొందేందుకు వీలుగా తమ సేవలను విస్తరిస్తామన్నారు.



➢ 2వ పేజిలో..

# రెరా వ్యవహారాలన్నీ ఇక ఆన్‌లైన్‌లోనే..

ఈరోజు వారితో చర్చించాం. ఇబ్బందులు పరిష్కారం కోసం కొన్ని సూచనలు చేశాం. ఇతర రాష్ట్రాల్లో అమలు చేసిన విధానా లను కూడా కొన్ని పరిశీలించాం. కమిటీ వేసి మరింత సరళతరంగా ఉండేలా చూస్తాం. అపార్ట్‌మెంట్, విల్లాలుకొనే వారు నష్టపోకుండా చూస్తాం. ప్రకటనలు చూసి కొనేవారు మోసపోకూడదనే రెరా తీసుకు వచ్చాం. అక్కడ ఉన్న సదుపాయాలు అగ్రిమెంట్ ప్రకారం ఉన్నాయా లేదా అనేది రెరా అథారిటీ పరిశీలిస్తుంది. నాలుగైదు అంశాలు మినహా అన్ని సమస్యలు పరిష్కరించాం' అని మంత్రి వెల్లడించారు. 2016 లో రెరా చట్టం అమల్లోకి వస్తే 2017 నుంచి నిబంధనలు అమలు చేస్తున్నామన్నారు. 167 దరఖా స్తులు పెండింగ్‌లో ఉండగా ఈనెలాఖరుకు పరిష్కరించాలని ఆదేశించామన్నారు. గత ప్రభుత్వంలో ఎన్నో ఇబ్బందులు పడ్డారని.. ఇప్పుడు వీటిని సాధ్యమైనంత త్వరగా పరిష్కరిస్తామని తెలిపారు. ఆఫ్ లైన్‌లో జరిగే విధానాన్ని ఆన్ లైన్‌లోకి తెస్తామన్నారు. టీడీఆర్ బాండ్‌లను తాత్కాలికంగా అన్ని చోట్లా ఆపామన్నారు.



తణకు అంశంపై విచారణ పూర్తి అయ్యాక సీఎం చంద్రబాబుతో చర్చిస్తామని తెలిపారు. శు క్రవారం , శనివారం మధ్యాహ్నం మున్సిపల్ కమిషనర్‌లతో మాట్లాడానని.. ఈరోజు సాయంత్రం కూడా కాన్ఫరెన్స్ పెట్టినట్లు చెప్పారు. 822 టీడీఆర్‌లు రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్నాయన్నారు. ఈనెలాఖరులోపు వీటిని కూడా పూర్తి చేస్తామని స్పష్టం చేశఆరు. విశాఖలో అత్యధికంగా 184 టీడీఆర్‌లు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. రాష్ట్రంలో రియల్ ఎస్టేట్ బాగా అభివృద్ధి చెందాలని.. అనుమతుల విషయంలో ఎక్కడా ఇబ్బందులు లేకుండా చూస్తున్నామని చెప్పారు. అన్ని రకాల నిబంధనలు పరిశీలించి సరళ తరం చేస్తామన్నారు. సెంట్రల్ యాక్ట్ ప్రకారం లిబరైజ్ చేస్తున్నామని వెల్లడించారు. బిల్డర్లు కూడా నిబంధనలు పాటించి నిర్మాణాలు చేయాలని కోరుతున్నామ న్నారు. రాష్ట్ర ప్రభుత్వం సహకారం అంది స్తుందని.. సద్వినియోగం చేసుకోవాల న్నారు. చాలా మంది బిల్డింగ్‌లు నిర్మించారని.. సెంట్రల్ యాక్ట్ ప్రకారం మార్పులను రెరా సూచనలు చేస్తుందన్నారు. బిల్డర్లకు పూర్తిగా చెల్లిస్తే రిజిస్ట్రేషన్ చేయాల్సిందే అని స్పష్టం చేశారు. డబ్బు పెండింగ్‌లో ఉన్నప్పటికీ కొంతమంది ఫిర్యాదు చేస్తున్నారన్నారు. కోర్టులో ఉన్న అంశాలు అక్కడ పరిష్కారం అయ్యాకే అనుమతి ఇస్తామని తెలిపారు. నూతననంగా విధి విధానాలను త్వరలోనే ప్రకటిస్తామన్నారు. ' రెరాపై ఫిర్యాదులు వచ్చాయనే నేను ఈరోజు పరిశీలించా. యాక్ట్‌లో లేని అంశాలు కొన్ని పెట్టినందున కొన్ని ఇబ్బందులు వచ్చాయి.

## ఛత్తీస్‌ఘడ్‌లో పేలిన మందుపాతర

మంది జవాన్లు మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. మందుపాతర పేలుడులో 9 మంది మరణించగా.. ఆరుగురికి గాయాలయ్యాయని పోలీసులు తెలిపారు.. ముగ్గురి పరిస్థితి విషమంగా ఉందని స్థానిక పోలీసు అధికారులు తెలిపారు.. మరణించిన తొమ్మిది మందిలో ఎనిమిది మంది దంతెవాడ డిస్ట్రిక్ట్ రిజర్వ్ గార్డ్ జవాన్లు, ఒక డ్రైవర్ ఉన్నారు. దంతేవాడ, నారాయణపూర్–బీజాపూర్ జిల్లాల నుంచి బృందాలు పాల్గొన్న జాయింట్ ఆపరేషన్ తర్వాత సిబ్బంది తిరిగి వస్తున్నారని, ఈ సమయంలో ఈ ఘటన చోటుచేసుకుందని బస్తర్ ఐజి తెలిపారు. దివారం బస్తర్ ప్రాంతంలో భద్రతా బలగాలతో జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఐదుగురు మరణించారు. ఆదివారం 4 మృతదేహాలను స్వాధీనం చేసుకోగా.. సోమవారం మరో మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్నారు.. ఈ ఎన్కౌంటర్ నారాయణపూర్ –దంతేవాడ జిల్లాల సరిహద్దు వెంబడి దక్షిణ అబుజ్‌మాడ్‌లోని అటవీ ప్రాంతంలో శనివారం సాయంత్రం జరిగింది.

## ఇంజిన్‌లో మంటలు.. తప్పిన పెను ప్రమాదం

**న్యూఢిల్లీ, (నినాదం:** నేపాల్‌లో ఓ విమానానికి పెను ప్రమాదం తప్పింది. బుద్ధ ఎయిర్‌లైన్స్‌కు చెందిన విమానంఇంజిన్‌లో మంటలు చెలరేగాయి. దీంతో విమానాన్ని కాఠ్‌మాండూ ఎయిర్‌పోర్ట్‌లో అత్యవసరంగా ల్యాండ్ చేశారు. బుద్ధ ఎయిర్‌లైన్స్ విమానం సోమవారం సిబ్బంది సహా మొత్తం 76 మంది ప్రయాణికులతో నేపాల్ రాజధాని కాఠ్‌మాండూలోని త్రిభువన్ అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి భద్రాపూర్‌కు బయలుదేరింది. అయితే, విమానం గాల్లోకి ఎగిరిన కాసేపటికే సాంకేతిక సమస్య తలెత్తింది. ఎడమవైపు ఇంజిన్‌లో మంటలు చెలరేగాయి. అప్రమత్తమైన పైలట్ ఈ విషయాన్ని వెంటనే అధికారులకు తెలియజేశారు. అనంతరం విమానాన్ని త్రిభువన్ ఎయిర్‌పోర్ట్‌కు మళ్లించి అక్కడ సేఫ్‌గా ల్యాండ్ చేశారు. దీంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. ఈ సమస్యపై ఎయిర్‌లైన్స్ స్పందించింది. విమానం ఇంజిన్‌లో సాంకేతిక సమస్య తలెత్తినట్లు వివరించింది. 'ఇంజిన్‌లో సాంకేతిక సమస్య తలెత్తింది. దీంతో విమానాన్ని తిరిగి కాఠ్‌మాండూ ఎయిర్‌పోర్ట్‌కు మళ్లించాం. ఉదయం 11:15 గంటలకు త్రిభువన్ అంతర్జాతీయ విమానాశ్రయంలో సురక్షితంగా ల్యాండ్ అయ్యింది. మా సాంకేతిక బృందం ప్రస్తుతం విమానాన్ని తనిఖీ చేస్తోంది. మరో విమానంలో ప్రయాణికులను భద్రాపూర్‌కు పంపించేందుకు ఏర్పాట్లు చేస్తున్నాం' అని బుద్ధ ఎయిర్‌లైన్స్ ఎక్స్ వేదికగా తెలిపింది.

## టూరిస్టు వెహికల్ ముందు ఖడ్గమృగం

### పడిపోయిన తల్లీకూతురు



**న్యూఢిల్లీ, (నినాదం:** పార్క్‌లో సఫారీకి వెళ్లిన కొందరు టూరిస్ట్‌లకు భయంకరమైన అనుభవం ఎదురైంది. టూరిస్ట్ వెహికల్ నుంచి ప్రమాదవశాత్తూ తల్లీ కూతురు కిందపడిపోయారు. ఈ ఘటనలో వారిద్దరూ తృటిలో ప్రాణాపాయం నుంచి తప్పించుకున్నారు. అస్సాం రాష్ట్రంలోని కాజీరంగ్ నేషనల్ పార్క్‌లో ఎన్నో అడవి జంతువులుంటాయి. అందులో ముఖ్యంగా ఒక కొమ్ము కలిగిన ఖడ్గమృగాలు చాలా ప్రత్యేకం. దేశంలోకెల్లా ఈ ఖడ్గమృగాలు కాజీరంగ్ పార్క్ లో తప్ప మరెక్కడా లేవు. చాలా అరుదుగా కనిపించే ఈ ఖడ్గమృగాలను చూసేందుకు దేశంలోని పలు ప్రాంతాల నుంచి పర్యాటకులు తరలివస్తుంటారు. అలా సఫారీకి వెళ్లిన తల్లీ కూతురికి ఊహించని అనుభవం ఎదురైంది. పర్యాటకులతో మూడు జీపులు ఒంటి కొమ్ము ఖడ్గమృగాలు ఉన్న చోటుకు రైడ్‌కు వెళ్లాయి. ఈ క్రమంలో రెండు వెహికల్స్ రైట్ తీసుకుంటుండగా.. ఓ జీపులోని తల్లీ కూతురు ఒక్కసారిగా రోడ్డుపైకి ఎగిరి పడ్డారు. ఖడ్గమృగం ముందు పడిపోయారు. ఇంతలో వారికి సమీపంలో ఉన్న మరో రినో మూడో జీపువైపుకు దూసుకెళ్లింది. ఈ ఘటనలో ఆ తల్లీ కూతురు తృటిలో తప్పించుకుని ప్రాణాలతో బయటపడ్డారు. ఇందుకు సంబంధించిన షాకింగ్ వీడియో ప్రస్తుతం వైరల్ అవుతోంది.

## టిడిపి నేతలపై దాడి కేసు

### పిన్నెల్లి అనుచరుడు కిశోర్‌కు రిమాండ్

పల్నాడు: టిడిపి నేతలు బొండా ఉమా మహేశ్వరరావు, బుద్ధా వెంకన్నపై దాడి కేసులో నిందితుడు, మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ప్రధాన అనుచరుడు తురకా కిశోర్‌కు మాచర్ల జూనియర్ సివిల్ కోర్టు 14 రోజుల రిమాండ్ విధించింది. హైదరాబాద్‌లో పిన్నెల్లి రామకృష్ణారెడ్డిని కలిసేందుకు వస్తున్నాడన్న సమాచారం మేరకు విజయపురి సౌత్ ఠాణా ఎస్సై షఫీ బృందం రెండ్రోజుల క్రితం హైదరాబాద్‌కు వెళ్లింది. ఈ క్రమంలో ఉదయం కిశోర్‌ను, అతని సోదరుడు శ్రీకాంత్‌ను అదుపులోకి తీసుకుని.. మాచర్లకు తీసుకొచ్చారు. కిశోర్‌పై మూడు హత్యాయత్నాలతోపాటు మరో ఏడు ఇతర కేసులున్నాయి. ఆదివారం అతడిని హైదరాబాద్‌లో అరెస్టు చేసిన ఏపీ పోలీసులు.. కోర్టులో హాజరుపరిచారు. విచారణ చేపట్టిన న్యాయస్థానం రెండు వారాల రిమాండ్ విధించింది. ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో అరాచకాలకు పాల్పడటంతో నమోదైన కేసుల నేపథ్యంలో మే 22న పిన్నెల్లి సోదరులు హైదరాబాద్‌కు పారిపోయారు. అప్పటి నుంచి వారి అనుచరులు కూడా అజ్ఞాతంలోకి వెళ్లారు. తరువాత పిన్నెల్లి సోదరులిద్దరూ ముందస్తు బెయిల్‌పై బయట ఉన్నారు. ఈ నేపథ్యంలో ఆరు నెలలుగా కిశోర్.. బెంగళూరులో సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌గా పనిచేస్తున్న తన అన్న శ్రీకాంత్ వద్దే ఉన్నట్లు సమాచారం. గత స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా వైకాపా నేతలు మాచర్ల నియోజకవర్గంలోని బొదిలవీడులో తెదేపా వారిని నామినేషన్లు వేయనీయకుండా కిశోర్ అడ్డుకున్నారు. దీంతో పార్టీ ఎన్నికల పరిశీలకులుగా బొండా ఉమ, బుద్ధా వెంకన్నలను చంద్రబాబు అక్కడికి పంపారు. వీరి కారు మాచర్ల సాగర్ రింగ్‌రోడ్డు వద్దకు రాగానే కర్రలు, కత్తులతో సిద్ధంగా ఉన్న వైకాపా నేతలు దాడులకు తెగబడ్డారు. బొండా ఉమ, బుద్ధా వెంకన్నలు ప్రయాణిస్తున్న కారు అద్దాల్లో నుంచి పెద్ద కర్రలతో కిశోర్ వారిపై దాడి చేశాడు. ఈ వీడియోలు అప్పట్లో సంచలనం రేకెత్తించాయి. ఆ దాడిలో వారిద్దరూ తీవ్రంగా గాయపడ్డారు. అతడిపై చర్యలు తీసుకోవాలంటూ తెదేపా నేతలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు అతడిని ఆదివారం అరెస్టు చేశారు.

### గేమ్‌ఛేంజర్ మృతుల కుటుంబాలకు

## పవన్‌కళ్యాణ్ ఆర్థిక సాయం

**రాజమండ్రి:** రాంచరణ్ హీరోగా నటిస్తున్న గేమ్ ఛేంజర్ ప్రీ రిలీజ్ ఈవెంట్‌ను రాజమండ్రిలో శనివారం నిర్వహించిన విషయం తెలిసిందే. ఈ వేడుకకు జనసేన చీఫ్, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అయితే ఈవెంట్ అనంతరం తిరుగు ప్రయాణంలో ఉన్న రాంచరణ్ అభిమానులు కాకినాడ జిల్లా గైగోలుపాడుకు చెందిన ఆరవ మణికంఠ (23), తోకాడ చరణ్(22) ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదంలో మరణించారు. ఈ ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన మృతుల కుటుంబ సభ్యులకు పవన్ కల్యాణ్ రూ.5 లక్షల చొప్పున ఆర్థిక సాయాన్ని ప్రకటించారు. కాకినాడ–రాజమండ్రి మధ్య ఎడిబి రోడ్డును గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని పవన్ కల్యాణ్ ఆవేదన వ్యక్తం చేశారు. ఏళ్ల తరబడి శిథిలావస్థకు చేరిన ఈ రోడ్డుకు సరైన నిర్వహణ, మరమ్మతులు లేకపోవడంతో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. ప్రస్తుతం ఈ రోడ్డు మరమ్మతులు చేస్తున్నారు. కాగా నిర్మాత దిల్ రాజు ఇప్పటికే ఇద్దరు అభిమానుల కుటుంబసభ్యులకు రూ. 5 లక్షల చొప్పున ఆర్థిక సాయాన్ని ప్రకటించారు.

### తమిళనాడు అసెంబ్లీ నుంచి


## గవర్నర్ వాకౌట్

**చెన్నై, (నినాదం:** తమిళనాడు గవర్నర్ ఆర్ఎన్ రవి అసెంబ్లీ నుంచి వాకౌట్ చేశారు. జాతీయ గీతాన్ని అవమానించినట్లు ఆరోపించారు. అసెంబ్లీ సమావేశాల తొలి రోజు సంప్రదాయంగా సభ నుద్దేశించి ప్రసంగించేందుకు ఆయన నిరాకరించి వెళ్లిపోయారు. ఆ రాష్ట్రంలో శీతాకాల అసెంబ్లీ సమావేశాలు సోమవారం ప్రారంభమయ్యాయి. సంప్రదాయం ప్రకారం సభ సమావేశమైనప్పుడు రాష్ట్ర గీతం తమిళ్ థాయ్ వాల్తు, సభ ముగిసిన తర్వాత చివరలో జాతీయ గీతం ఆలపిస్తారు. అయితే ఈ నిబంధన మార్చాలని గవర్నర్ రవి డిమాండ్ చేశారు. సభ ప్రారంభంలో కూడా జాతీయ గీతం ఆలపించాలని సభా నాయకుడైన సీఎం స్టాలిన్, స్పీకర్ ఎం అప్పావును కోరారు. వారు నిరాకరించడంతో గవర్నర్ రవి సభ నుంచి వాకౌట్ చేశారు. ఈ నేపథ్యంలో గవర్నర్ చదవాల్సిన సంప్రదాయ ప్రసంగాన్ని స్పీకర్ ఎం అప్పావు చదివి వినిపించారు. కాగా, అసెంబ్లీ నుంచి గవర్నర్ రవి వాకౌట్‌పై రాజ్‌భవన్ ఒక ప్రకటన విడుదల చేసింది. తమిళనాడు అసెంబ్లీలో భారత రాజ్యాంగం, జాతీయ గీతాన్ని మరోసారి అవమానించినట్లు ఆరోపించింది. 'జాతీయ గీతాన్ని గౌరవించడం మన రాజ్యాంగంలో పొందుపరిచిన మొదటి ప్రాథమిక విధి. అన్ని రాష్ట్రాల శాసనసభల ప్రారంభం, చివరిలో జాతీయ గీతాన్ని పాడతారు. ఇవాళ తమిళనాడు అసెంబ్లీ ప్రారంభంలో తమిళ గీతం మాత్రమే పాడారు. జాతీయ గీతం కూడా పాడాలన్న గవర్నర్ విన్నపాన్ని నిరాకరించారు. ఈ నేపథ్యంలో రాజ్యాంగాన్ని, జాతీయతను అగౌరవపరిచే విషయంలో గవర్నర్ తీవ్ర ఆందోళన చెంది సభ నుంచి వెళ్లిపోయారు' అని పేర్కొంది. మరోవైపు గత ఏడాది ఫిబ్రవరిలో కూడా గవర్నర్ రవి అసెంబ్లీ నుంచి వాకౌట్ చేశారు. ప్రసంగం ప్రతి పెద్దగా ఉందని ఆరోపించారు. అలాగే బీఆర్ అంబేద్కర్, పెరియార్, సీఎన్ అన్నాదురై పేర్లతో పాటు 'ద్రావిడియన్ మోడల్' అనే పదం, శాంతిభద్రతలకు సంబంధించిన ప్రసంగంలోని భాగాలను చదవడానికి ఆయన నిరాకరించి సభ నుంచి వెళ్లిపోయారు.

### కప్పు టీ కూడా ఇవ్వలేదు..

## కిరణ్‌కుమార్ రెడ్డి కీలక వ్యాఖ్యలు

**నెల్లూరు, (నినాదం):** మాజీ ముఖ్యమంత్రి నల్లారి కిరణ్‌కుమార్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. సీఎం పదవి కోసం తాను ఎలాంటి లాబీయింగ్ చేయలేదని వివరించారు. సోమవారం నాడు



నెల్లూరులో పర్యటించిన కిరణ్‌కుమార్ రెడ్డి.. తనకు ముఖ్యమంత్రి పదవి కావాలని ఎవరినీ అడగలేదని తెలిపారు. సీఎం పదవి కోసం ఎవరికీ కనీసం కప్పు టీ కూడా ఇవ్వలేదని స్పష్టం చేశారు.కానీ ముఖ్యమంత్రి పదవి వచ్చినప్పుడు ప్రజలకు ఎలా మేలు చేయాలనేది ఆలోచించానని కిరణ్‌కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. ప్రజలకు మేలు చేయాలనే ఉద్దేశంతోనే అప్పుడు ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేశానని వివరించారు. ఏపీ అప్పులమయంగా మారిందని అన్నారు. అభివృద్ధిలో బాగా వెనుకబడ్డామని ఆవేదన వ్యక్తం చేశారు. అభివృద్ధిని వేగవంతం చేయాల్సిన అవసరం ఉందని చెప్పారు.ఏపీకి పోలవరం ఒక వరమని ఆయన పేర్కొన్నారు. పోలవరం పనులను త్వరగా పూర్తి చేసుకోవాలని సూచించారు. అలాగే అమరావతిని కూడా త్వరగా పూర్తి చేసుకోవాలని.. ఎంత వేగంగా అభివృద్ధి చేస్తే అంతకంటే వేగంగా నిధులు ఇచ్చేందుకు కేంద్రం సిద్ధంగా ఉందని తెలిపారు. వైఎస్ జగన్‌కు బీజేపీ సపోర్టు చేస్తుందని అనడం సరికాదని హితవుపలికారు. అది కోర్టుల్లో ఉన్న వ్యవహారమని.. సీఐడీ, ఈడీ కోర్టులకు సంబంధంచినదని తెలిపారు ఏడాదిలోపే విచారణ పూర్తి కావాల్సి ఉన్నా ప్రజాస్వామ్యంలో ఉన్న లొసుగుల వల్ల జాప్యం జరుగుతుండొచ్చని అభిప్రాయపడ్డారు.

### ఢిల్లీ సిఎం అతిషీపై

## అనుచిత వ్యాఖ్యలు

### మీడియా ముందు భోరున విలపించిన అతిషి

**న్యూఢిల్లీ:** ఢిల్లీ సీఎం అతిశీ మీడియా ముందే భోరున విలపించారు. మాజీ ఎంపీ, కల్కాజీ అసెంబ్లీ బీజేపీ అభ్యర్థి రమేష్ బిధూరి తన తండ్రిపై చేసిన అనుచిత వ్యాఖ్యలపై సోమవారం ఆమె స్పందించారు. రమేష్ బిధూరి వ్యాఖ్యలపై అతిశీ మీడియాతో మాట్లాడుతూ.. నా తండ్రిని బీజేపీ నేత ఘోరంగా అవమానించాడని కన్నీరు పెట్టుకున్నారు. రాజకీయాల కోసం బీజేపీ నేతలు దిగజారి పోతున్నారని.. రమేష్ బిధూరి వ్యాఖ్యలే ఇందుకు నిదర్శనమని ధ్వజమెత్తారు.నా తండ్రి తన జీవితమంతా ఉపాధ్యాయుడిగా పని చేసి.. ఎంతోమంది పేద, దిగువ మధ్యతరగతి కుటుంబాలకు చెందిన పిల్లలకు విద్య నేర్పించారనే విషయం రమేష్ బిధూరికి చెప్పాలనుకుంటున్నా. ఇప్పుడు నా తండ్రికి 80 సంవత్సరాలు. రాజకీయాల కోసం 80 ఏళ్ల వృద్ధుడిని రమేష్ బిధూరి దుర్భాషలాడాడు. ఈ దేశంలో రాజకీయాలు ఇంత దిగజారిపోతాయని నేను ఎప్పుడూ అనుకోలేదు' అంటూ అతిశీ ఎమోషనల్ అయ్యారు. త్వరలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో అతిశీ కల్కాజీ అసెంబ్లీ స్థానం నుండి బరిలోకి దిగుతోన్న విషయం తెలిసిందే. అతిశీకి పోటీగా కల్కాజీ నుంచి రమేష్ బిధూరి బీజేపీ అభ్యర్థిగా పోటీకి నిలబడ్డారు. ఈ క్రమంలోనే రమేష్ బిధూరి కల్కాజీలో ప్రచారం నిర్వహిస్తూ అతిశీపై అనుచిత వ్యాఖ్యలు చేశారు. ఇప్పటి వరకు అతిశీ మ్లనాగా ఉన్న ఆమె.. ఇప్పుడు అతిషి ఇప్పుడు సింగ్‌గా మారిందని.. రాజకీయాల కోసం అతిశీ తన తండ్రిని కూడా మార్చేసిందని.. ఇది ఆమ్ ఆద్మీ పార్టీ లక్షణాన్ని ప్రతిబింబిస్తోందని రమేష్ బిధూరి వ్యక్తిగత విమర్శలు చేశారు. అంతేకాకుండా.. 2001లో భారత పార్లమెంట్?పై దాడికి పాల్పడిన ఉగ్రవాది అఫ్జల్ గురును క్షమించాలని ఆమె తల్లిదండ్రులు క్షమాభిక్ష పిటిషన్‌ను సమర్పించారని ఆయన ఆరోపించారు. అతిశీ కంటే ముందుగా రమేష్ బిధూరి కాంగ్రెస్ అగ్రనేత ప్రియాంక గాంధీపైన ఇలాగే అనుచిత వ్యాఖ్యలు చేశారు. తనను ఎన్నికల్లో గెలిపిస్తే.. కల్కాజీలో రోడ్లను ప్రియాంక గాంధీ బుగ్గల్లా నున్నగా చేస్తానని షాకింగ్ కామెంట్స్ చేశారు. రాజకీయ లబ్ధి కోసం మహిళలపై అనుచిత వ్యాఖ్యలు చేస్తోన్న రమేష్ బిధూరిపై సర్వత్రా విమర్శలు వ్యక్తం అవుతున్నాయి.

### మోహన్‌బాబు

## ముందస్తు బెయిల్ కేసు

### గురువారానికి వాయిదా వేసిన ధర్మాసనం

**న్యూఢిల్లీ, (నినాదం):** జర్నలిస్టుపై దాడి కేసులో సినీ నటుడు మోహన్ బాబు ముందస్తు బెయిల్ పిటిషన్ విచారణను అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు వాయిదా వేసింది. సోమవారం మోహన్ బాబు బెయిల్ పిటిషన్‌పై జస్టిస్ సుధాంశు దులియా, జస్టిస్ ప్రశాంత్ కుమార్ మిశ్రా ధర్మాసనం విచారణ చేపట్టింది. అయితే సీనియర్ న్యాయవాది ముకుల్ రోహత్గీ అందుబాటులో లేకపోవడంతో మోహన్ బాబు తరఫు న్యాయవాది ధర్మాసనాన్ని పాస్ ఓవర్ కోరారు. అయితే ఇందుకు న్యాయమూర్తులు అంగీకరించ లేదు. దీంతో కేసు విచారణను గురువారానికి వాయిదా వేశారు. కొద్దిసేపటి తర్వాత సుప్రీంకోర్టు వద్దకు ముకుల్ రోహత్గీ చేరుకున్నారు. బెయిల్ పిటిషన్‌పై విచారణ చేయాలని విజ్ఞప్తి చేశారు. దీనికి ససేమిరా అన్న ధర్మాసనం.. గురువారానికి కేసు విచారణను వాయిదా వేసినట్లు తెలిపింది.

## భక్తులపైకి దూసుకెళ్లిన...

### ఇద్దరు మహిళలు మృతి



**తిరుపతి, (నినాదం):** ఆంధ్రప్రదేశ్‌లోని తిరుపతి జిల్లాలో విషాదం చోటుచేసుకున్నది. చంద్రగిరి మండలం నరిశింగాపురం సమీపంలో కాలినడకన తిరుమలకు వెళ్తున్న భక్తులపైకి 108 అంబులెన్స్ దూసుకెళ్లింది. దీంతో ఇద్దరు మహిళలు మృతిచెందగా, మరో ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని క్షతగాత్రులను దవాఖానకు తరలించారు.బాధితులంతా పుంగనూరు నుంచి తిరుమలకు పాదయాత్రగా వెళ్తున్నారని పోలీసులు తెలిపారు. మృతులను అన్నమయ్య జిల్లా రామసముద్రం మండలం చెంపాలపల్లికి చెందిన పెద్దరెడ్డమ (40), శేగంవారిపల్లికి చెందిన లక్ష్మమ్మ (45)గా గుర్తించారు. అంబులెన్స్ మదనపల్లి నుంచి తిరుపతి రుయా దవాఖానకు రోగిని తీసుకెళ్తున్న సమయంలో ఈ ప్రమాదం జరిగిందని చెప్పారు. ఈ ఘటనపై కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

### పుష్పకేమో నీతులు చెప్తారా?

హీరోలు వచ్చి మాకు నమస్కారం పెట్టాలనే మనస్తత్వం మాది కాదంటూ గేమ్‌ఛేంజర్ ఈవెంట్‌లో పవన్ కల్యాణ్ వ్యాఖ్యానించారు. పవన్ కల్యాణ్ చేసిన ఈ వ్యాఖ్యలపై అంబటి రాంబాబు ట్విట్టర్ వేదికగా సెటైర్లు వేశారు. తోటి హీరోను అన్యాయంగా అరెస్టు చేస్తే 27 రోజులు నోరు విప్పకపోవడం మీ స్వభావం అంటూ మండిపడ్డారు.రాజమహేంద్రవరంలో శనివారం జరిగిన గేమ్‌ఛేంజర్ ప్రీరిలీజ్ వేడుకలకు హాజరై తిరిగి వెళ్తున్న సమయంలో కాకినాడ జిల్లా గైగోలుపాడుకు చెందిన ఆరవ మణికంఠ (23), తోకాడ చరణ్(22) అనే ఇద్దరు అభిమానులు రోడ్డు ప్రమాదంతో మరణించారు. దీంతో చిత్ర బృందం తరఫున చెరో 5 లక్షల పరిహారం ప్రకటించింది. తాజాగా ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కూడా ఈ ఘటనపై దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు జనసేన పార్టీ తరఫున చెరో 5లక్షల చొప్పున ఆర్థిక సాయం ప్రకటించారు.

## పేర్నినాని కేసులో 8 వరకు ఆంక్షలు అమలు

**అమరావతి,, (నినాదం):** : రేషన్ బియ్యం మాయం వ్యవహారంలో వైకాపా నేత, మాజీ మంత్రి పేర్ని నాని దాఖలు చేసిన ముందస్తు బెయిల్ పిటిషన్‌పై హైకోర్టులో విచారణ జరిగింది. పేర్నినానిపై ఎలాంటి కఠిన చర్యలు తీసుకోవద్దంటూ గతంలో జారీ చేసిన మధ్యంతర ఉత్తర్వులను 8వ తేదీ వరకు పొడిగించింది. పిటిషన్‌పై తదుపరి విచారణను 7వ తేదీకి వాయిదా వేసింది. రేషన్ బియ్యం మాయం కేసులో పేర్ని నానిని ఏ6గా చేరుస్తూ మచిలీపట్నం తాలూకా పీఎస్‌లో పోలీసులు కేసు నమోదు చేశారు. నాని ఆదేశాల మేరకే లావాదేవీలు జరిగినట్లు ఆరోపణలు ఉన్నాయి. కేసు నమోదైన నేపథ్యంలో ఆయన పరారీలో ఉన్నారు.

## బెంగళూరులో ఘోరం.. పిల్లలకు విషమిచ్చి దంపతుల ఆత్మహత్య..!

**బెంగుళూరు, (నినాదం):** కర్ణాటక రాజధాని బెంగళూరులో ఘోరం జరిగింది. చిన్నారులైన తమ ఇద్దరు పిల్లలకు విషమిచ్చి దంపతులు ఆత్మహత్యకు పాల్పడ్డారు. ఈ ఘటనతో స్థానికంగా తీవ్ర విషాదం అలుముకుంది. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. వివరాల్లోకి వెళ్తే.. ఉత్తరప్రదేశ్ రాష్ట్రం ప్రయాగరాజ్ కు చెందిన అనూప్ కుమార్ (38) ఉద్యోగరీత్యా భార్యపిల్లలతో కలిసి కర్ణాటక రాజధాని బెంగళూరులో ఉంటున్నాడు. అనూప్ భార్య రాఖీ (35) గృహిణి. వీరికి అనుప్రియ (5), ప్రియాన్ష్ (2) అనే ఇద్దరు పిల్లలు ఉన్నారు. అనూప్ ఓ ప్రైవేటు కంపెనీలో సాఫ్ట్‌వేర్ కన్సల్టెంట్‌గా పనిచేస్తున్నాడు. సంతోషంగా జీవనం సాగిస్తున్న వీరి కుటుంబంలో ఒక్కసారిగా విషాదం అలుముకుంది. సోమవారం ఉదయం పనిమనిషి వచ్చి తలుపుతట్టగా ఎంతకూ తీయలేదు. దాంతో ఆమె ఇరుగుపొరుగుకు సమాచారం ఇచ్చింది.వారు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో ఘటనా ప్రాంతానికి చేరుకున్న పోలీసులు.. తలుపులు పగులగొట్టి లోపలికి వెళ్లారు. లోపల అనూప్, అతని భార్య రాఖీతోపాటు పిల్లలు విగతజీవులుగా పడివున్నారు. పిల్లలిద్దరి మృతదేహాలు బెడ్‌పై పడివుండగా.. అనూప్, రాఖీల మృతదేహాలు ఫ్యాన్‌కు వేలాడుతూ కనిపించాయి. దాన్నిబట్టి అనూప్ దంపతులు ముందుగా పిల్లలిద్దరికి విషమిచ్చి చంపి, తర్వాత వాళ్లు ఉరేసుకున్నట్లుగా ప్రాథమిక అంచనాకు వచ్చారు.

## ప్రధాని మోడీతో సత్యనాదెళ్ల భేటీ

**న్యూఢిల్లీ, (నినాదం):** ప్రధాని మోదీతో భేటీ అనంతరం ఈ మేరకు ట్వీట్ చేశారు. సత్య నాదెళ్లతో భేటీ కావడంపై ప్రధాని మోదీ స్పందించారు. టెక్నాలజీ, ఇన్నోవేషన్, ఏఐ తదితర అంశాలపై తాము చర్చించామన్నారు. భారత్‌లో మైక్రోసాఫ్ట్ విస్తరణ, పెట్టుబడుల ప్రణాళిక గురించి తెలుసుకోవడం సంతోషంగా ఉందన్నారు. ప్రధాని మోదీతో అమెరికా జాతీయ భద్రతా సలహాదారు జేక్ సలీవాన్ అయ్యారు. ఈ భేటీ గురించి ప్రధాని 'ఎక్స్' (ట్విటర్) వేదికగా షేర్ చేసుకున్నారు. భారత్– అమెరికా మధ్య సహకారం ఉన్నత శిఖరాలకు చేరిందన్నారు. 'సాంకేతికత, రక్షణ, అంతరిక్షం, బయోటెక్నాలజీ, కృత్రిమమేధ రంగాలు సహా.. భారత్– అమెరికాల మధ్య అంతర్జాతీయ వ్యూహాత్మక భాగస్వామ్యం ఉన్నత శిఖరాలకు చేరుకుంది. ఇరుదేశాల ప్రయోజనాలతో పాటు ప్రపంచ అభివృద్ధి కోసం భారత్– అమెరికాల మధ్య సహకారాన్ని మరింత బలోపేతం చేసుకునేందుకు ప్రయత్నిస్తున్నాం' అని ప్రధాని మోదీ ట్వీట్ చేశారు. అంతకుముందు, ఐఐటీ–దిల్లీలో ప్రసంగించిన జేక్ సలీవాన్.. ఇండో–పసిఫిక్ ప్రాంతంలో శాంతి, సుస్థిరతలకు భారత్– అమెరికా మధ్య సహకారం కీలకమని వ్యాఖ్యానించారు. మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ హయాంలో అప్పటి అమెరికా అధ్యక్షుడు జార్జ్ బుష్‌తో అణు ఒప్పందం కుదిరిందని.. రెండు దశాబ్దాలు గడుస్తున్నా అది ముందుకు సాగలేదన్నారు. ప్రస్తుతం ఈ ఒప్పందాన్ని పూర్తి స్థాయిలో ముందుకు తీసుకెళ్లేందుకు అమెరికా యోచిస్తోందని తెలిపారు.

## ఆ ఇద్దరు ఫ్యాన్స్ మరణానికి కారణం మీరు కాదా..

గేమ్ ఛేంజర్ సినిమా ప్రీరిలీజ్ ఈవెంట్‌కు వెళ్లి ఇద్దరు అభిమానులు మణికంఠ, చరణ్ లు మరణించడం బాధాకరమని రోజా సెల్వమణి అన్నారు. తన కోసం వచ్చిన ఇద్దరు అభిమానులు చనిపోయి మూడు రోజులైనా డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కనీసం పరామర్శించకపోవడం అమానవీయమని అన్నారు. తెలంగాణలో అల్లు అర్జున్, పుష్ప టీమ్ మానవత్వంతో వ్యవహరించలేదన్న పవన్ కల్యాణ్ ఇప్పుడు తన అభిమానులు మరణించి మూడు రోజులైనా వారి ఇళ్లకు వెళ్లి ధైర్యం చెప్పకపోవడం దారుణమని మండిపడ్డారు. ఆ యువకుల తల్లులు, కుటుంబాల కన్నీటి రోదన కనిపించడం లేదా అని ప్రశ్నించారు.బాధితుల కుటుంబాలను పరామర్శించకపోగా వీరి మరణానికి గత వైసీపీ ప్రభుత్వం రోడ్డు వేయకపోవడమే కారణమని చౌకబారు రాజకీయం చేయడం తగునా అని పవన్ కల్యాణ్‌ను రోజా నిలదీశారు. ఏడు నెలలుగా రాష్ట్రాన్ని పాలిస్తున్నది మీ ప్రభుత్వ మే కదా అని ప్రశ్నించారు. 7 నెలలుగా ఆ జిల్లాకు మంత్రిగా ఉన్నది మీరే కాదా పవన్ కళ్యాణ్ అని అడిగారు. అంటే వీరిద్దరి మరణానికి మీకు ఓట్లేసి గెలిపించినందుకు మీరు కారణం కాదా అని ప్రశ్నించారు. మీ గుండె మీద చెయ్యి వేసుకొని ఆత్మ విమర్శ చేసుకోవాలని హితవు పలికారు. ఇదిలా ఉంటే ఈ



ఘటనపై మాజీ మంత్రి అంబటి రాంబాబు కూడా పవన్ కల్యాణ్‌పై విమర్శలు గుప్పించారు. పుష్పకేమో నీతులు చెప్తారా? గేమ్‌ఛేంజర్‌కి పాటించరా అంటూ ట్విట్టర్ (ఎక్స్) వేదికగా ప్రశ్నించారు.

# మార్కెట్లపై చైనా వైరస్ ప్రకంపనలు

### మార్కెట్లపై చైనా వైరస్ ప్రకంపనలు

### భారీగా నష్టపోయిన షేర్ మార్కెట్

**ముంబై, (నినాదం:** : కొత్త వైరస్ ప్రకంపనలతో షేర్ మార్కెట్ కుదేలయ్యింది. మరోసారి వైరస్ గుబులు మొదలైంది. దేశంలో హెచ్‌ఎంపీవీ కేసులు వెలుగు చూసిన వేళ సూచీలు అమ్మకాల ఒత్తిడి ఎదుర్కొన్నాయి. ఆసియా మార్కెట్ల నుంచి బలహీన సంకేతాలు, విదేశీ మదుపర్ల అమ్మకాలు సూచీలను పడేశాయి. ఇంట్రాడేలో సెన్సెక్స్ 1400 పాయింట్ల మేర పతనం అవ్వగా.. నిఫ్టీ 23,550 స్థాయికి చేరింది. ఆసియా మార్కెట్ల నుంచి బలహీన సంకేతాలు కూడా మన మార్కెట్లపై ప్రభావం చూపాయి. మరికొన్ని రోజుల్లో అమెరికా అధ్యక్షుడిగా ట్రంప్ బాధ్యతలు స్వీకరించనున్న నేపథ్యంలో చైనా సహా మరికొన్ని దేశాలపై టారిఫ్‌ల భయం వెంటాడుతోంది. దీంతో జపాన్ నిక్కీ, హాంకాంగ్, షాంఘై మార్కెట్లు నష్టాల్లో ముగిశాయి. హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, రిలయన్స్, ఐటీసీ, టాటా స్టీల్ వంటి అధిక వెయిటేజీ ఉన్న స్టాక్స్‌లో అమ్మకాల ఒత్తిడి సూచీల పతనానికి కారణమయ్యాయి. దేశీయ ఈక్విటీ మార్కెట్లలో ఎఫ్‌ఐఐల అమ్మకాలు కొనసాగుతుండడం మన మార్కెట్లలో అమ్మకాల ఒత్తిడికి కారణమని అనలిస్టులు విశ్లేషిస్తున్నారు. మదుపర్ల సంపదగా భావించే బీఎస్‌ఈలో నమోదిత కంపెనీల మొత్తం మార్కెట్ విలువ దాదాపు రూ.12 లక్షల కోట్ల మేర క్షీణించి రూ.439 లక్షల కోట్లకు చేరింది. ఉదయం సెన్సెక్స్ 79,281.65 (క్రితం ముగింపు 79,223.11) పాయింట్ల వద్ద ఎ÷–లాట్‌గా ప్రారంభమైంది. ఉదయం కాసేపు లాభనష్టాల మధ్య చలించింది. బెంగళూరులో ఇద్దరు చిన్నారుల్లో హెచ్‌ఎంపీవీని గుర్తించినట్లు వార్తలు రావడంతో సూచీల పతనం ప్రారంభమైంది.అనంతరం భారీ నష్టాల్లోకి జారుకుంది. ఇంట్రాడేలో 77,781.62 పాయింట్ల కనిష్ఠాన్ని తాకిన సూచీ.. చివరికి 1258.12 పాయింట్ల నష్టంతో 77,964.99 వద్ద ముగిసింది. నిఫ్టీ సైతం 388.70 పాయింట్లు నష్టపోయి 23,616.05 వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ మరో 3 పైసలు క్షీణించి 85.82గా ఉంది. సెన్సెక్స్ 30 సూచీలో టైటాన్, సన్‌ఫార్మా షేర్లు మినహా మిగిలిన అన్ని కంపెనీల షేర్లూ నష్టాల్లో ముగిశాయి. టాటా స్టీల్, ఎన్టీపీసీ, కోటక్ మహీంద్రా బ్యాంక్, ఇండస్ ఇండ్ బ్యాంక్, పవర్ గ్రిడ్ కార్పొరేషన్ షేర్లు ప్రధానంగా నష్టపోయాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ 76.30 డాలర్ల వద్ద ట్రేడవుతుండగా.. బంగారం ఔన్సు 2645 డాలర్ల వద్ద కొనసాగుతోంది. చైనాలో వెలుగుచూసిన హ్యూమన్ మెటానిమో వైరస్ కేసులు భారత్‌లోనూ నమోదుకావడం సెంటిమెంట్‌ను దెబ్బతీసింది. ఉదయం ఎ÷–లాట్‌గా సూచీలు ప్రారంభం కాగా.. బెంగళూరులో 2, గుజరాత్‌లో ఒక కేసు నమోదైనట్లు వార్తలు రావడం కలకలం రేపింది. ఈ వార్తలు ప్రధానంగా సూచీలను పడేశాయి.

### ఏ శాఖ మీద అవగాహన లేని

## సకల శాఖల మంత్రి..

ప్రధాని మోదీ శంకుస్థాపన చేసిన ప్రాజెక్టులన్నీ వైసీపీ ప్రభుత్వ హయాంలో వచ్చినవేనని గుడివాడ అమర్‌నాథ్ తెలిపారు. కానీ జగన్ పాలనలో వచ్చిన ప్రాజెక్టులను తమ పాలనలో వచ్చినట్లు టీడీపీ నేతలు చెప్పుకుంటున్నారని విమర్శించారు. 15 ఏళ్లు ముఖ్యమంత్రిగా ఉండి ఉత్తరాంధ్రకు చంద్రబాబు ఏం చేశారో చెబితే బాగుంటుందని అన్నారు. ఉత్తరాంధ్ర అభివృద్ధిపై బహిరంగ చర్చకు సిద్ధమని ప్రకటించారు.

శ్రీకాకుళం జిల్లాలో కిడ్నీ రీసెర్చ్ సెంటర్, మూలపేట పోర్టు నిర్మాణం నారా లోకేశ్‌కు కనిపించడం లేదా అని గుడివాడ అమర్‌నాథ్ నిలదీశారు. మెడికల్ కాలేజీలు, భోగాపురం ఎయిర్‌పోర్టు ఎవరి హయాంలో నిర్మాణ పనులు జరిగాయని ప్రశ్నించారు. ఇన్ఫోసిస్ ఐటీ పరిశ్రమ ఎవరి హయాంలో వచ్చిందని ప్రశ్నించారు. మేం తీసుకొచ్చిన టీసీఎస్‌ను కూడా మీరే తీసుకొచ్చినట్లు చెప్పుకుంటున్నారని టీడీపీ నేతలపై మండిపడ్డారు. వైజాగ్‌లో ఐటీ రావడానికి వైఎస్ కుటుంబమే కారణమని స్పష్టం చేశారు.

వైజాగ్ స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ జరగదని ప్రధాని మోదీతో నారా లోకేశ్ చెప్పించగలరా అని గుడివాడ అమర్‌నాథ్ ప్రశ్నించారు. పుట్టని బిడ్డకు పేరు ఎలా పెడతారని నారా లోకేశ్ అంటున్నారని గుర్తుచేశారు. మరి వైసీపీ హయాంలో వచ్చిన ప్రాజెక్టులు తమవని ఎలా చెప్పుకుంటారని మండిపడ్డారు.

### కుప్పంకు సాగునీరు తెస్తాం..

జూన్‌లోగా కుప్పంకు సాగునీరు: ఎక్కడికక్కడ చెట్లు పెంచాలని, నీరు నిల్వ చేసుకోవాలని సీఎం చంద్రబాబు పిలుపునిచ్చారు. వచ్చే జూన్‌లోగా హంద్రీనీవా పూర్తి చేసి కుప్పంకు సాగునీరు తెస్తామని వెల్లడించారు. గతంలో జన్మభూమి, శ్రమదానం కుప్పం నుంచే ప్రారంభించామని గుర్తు చేశారు. పేదవాళ్లను ఆర్థికంగా పైకి తీసుకువచ్చే బాధ్యత తీసుకుంటానన్న సీఎం, ప్రకృతి సాగును బాగా ప్రోత్సహిస్తామని తెలిపారు. సహజ పద్ధతుల్లో పండిన ఉత్పత్తులకు అధిక ధర కూడా వస్తుందని అన్నారు. వర్షపునీటిని సమర్థంగా ఎలా ఉపయోగించుకోవచ్చో తెలుసుకోవాలని సీఎం చంద్రబాబు సూచించారు. వాటర్ రీసైక్లింగ్ పద్ధతులపై అవగాహన పెంచుకోవాలని, చెత్త నుంచి ఎరువులు, కరెంట్ తయారుచేసుకోవచ్చని తెలిపారు.

## చాలా ట్రై చేశా.. నాతో అవ్వట్లేదు..

### వెక్కి వెక్కి ఏడ్చేసిన మాధవీలత

సినీ నటి, బీజేపీ నేత మాధవీలతపై టీడీపీ సీనియర్ నేత జేసీ ప్రభాకర్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపుతున్నాయి. మాధవీలతను ప్రాస్టిట్యూట్ అని పరుష పదజాలం వినియోగించడంపై బీజేపీ నుంచి తీవ్ర విమర్శలు రావడంతో జేసీ ప్రభాకర్ రెడ్డి వెనక్కి తగ్గి క్షమాపణలు చెప్పారు. అయినప్పటికీ ఆయన చేసిన వ్యాఖ్యలను మాధవీలత మరిచిపోలేకపోతు న్నారు. ఇదే విషయాన్ని చెబుతూ ఫేస్‌బుక్‌లో మాధవీలత ఒక వీడియో పోస్టు చేశారు. నార్మల్‌గా ఉండటానికి చాలా ట్రై చేశా.. కానీ నాతో అవ్వడం లేదంటూ చెబుతూనే వెక్కి వెక్కి ఏడ్చేశారు. ' చాలా ప్రయత్నం చేశా.. కానీ నేను మనిషినే.. నా ఆత్మ గౌరవం మీద జరిగిన దాడి.. నాకున్న బాధను వర్ణించే పదాలు లేవు. ప్రతిక్షణం వేదనతో నిండి ఉంది. కోపం, నిరాశ, ఆవేదన, దుఃఖం.. అన్నీ ఒకేసారి నన్ను కుదిపేస్తున్నాయి.' అని మాధవీలత అన్నారు. ఎన్నోసార్లు ఎందరో తన ఆత్మవిశ్వాసాన్ని చిదిమివేయాలని ప్రయత్నం చేశారని.. పదే పదే ఇవే మాటలన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నా పార్టీ ( ప్రజల) కోసం, మహిళల కోసం హిందూ ధర్మం కోసం మాతరమే నిస్వార్థంగా నా వంతు పోరాడుతున్నానని మాధవీలత తెలిపారు. రూపాయి తీసుకున్నది లేదు.. ఎవరికీ ద్రోహం చేసింది లేదు.. మోసం చేసింది లేదు.. కానీ కక్ష గట్టి మాటలంటూ ఉన్నారని వాపోయారు. ఆడపిల్లగా ఎప్పుడూ నేను సింపథీ గేమ్ ఆడలేదని.. మహిళలకు అనుకూలంగా ఉన్న చట్టాలను ఉపయోగించలేదని పేర్కొన్నారు. మగాడిలా పోరాడుతూనే ఉన్నానని స్పష్టం చేశారు. ఈ కష్టాలను అధిగమిస్తానని తెలిపారు. తన ధైర్యాన్ని కోల్పోనని పేర్కొన్నారు. తన కుటుంబంతో పాటు అభిమానులు, సోషల్‌మీడియాలో ఫాలో అవుతున్న ఎందరో శ్రేయోభిలాషులు ఉన్నారని చెప్పారు. నా బాధను మీతో పంచుకున్నందుకు క్షమించండి. మీ ప్రేమాభిమానాలు, ఆశీర్వాదాలు నాకు శక్తినిస్తాయని వ్యాఖ్యానించారు.

# ఇందిరమ్మ రాజ్యంలో అంతా సుభిక్షం

- ఎవరు చేయని పనులు చేసి చూపుతున్నాం..
- వాగ్దానాలన్నీ నెరవేరుస్తున్నాం..
- ప్రతి పేదోడి కల ఇల్లు నిర్మించి ఇవ్వబోతున్నాం..
- రేషన్ కార్డులకు దరఖాస్తుల స్వీకరిస్తాం..
- సాగుయోగ్యమైన భూమికి రైతు భరోసా..
- మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి
- వరంగల్, హన్మకొండ జిల్లాలపై రివ్యూ
- అభివృద్ధి పనులపై వివరాల సేకరణ..




**వరంగల్ బ్యూరో, (నినాదం):**రాజ్యంలోనే ప్రతి పేదోడి కల ఇందిరమ్మ ఇల్లు సకారం అవుతుందని, తమ ప్రభుత్వం ఆ దిశగా ముందుకెళ్లోతందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. హనుమకొండ కలెక్టర్ సమావేశ మందిరంలో సోమవారం మంత్రి హనుమకొండ, వరంగల్ జిల్లాల్లో ఇందిరమ్మ ఇళ్ల సర్వే పురోగతి, భద్రకాళి చెరువు పూడికతీత అభివృద్ధి తదితర అంశాలపై సమీక్షించారు. అనంతరం మంత్రి పొంగులేటి మాట్లాడుతూ ఇందిరమ్మ రాజ్యం ఏర్పడిన తర్వాత వరంగల్ ప్రాముఖ్యతను గుర్తించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హైదరాబాద్ తర్వాత సమానంగా చేయాలన్న ఆలోచనతో ముందుకెళ్తున్నారన్నారు. దానికి అనుగుణంగా మొదటి సంవత్సరం పూర్తి కాక ముందే సీఎం రెండు పర్యాయాలు వరంగల్ కు వచ్చారని మొదటిసారి వచ్చిన సందర్భంగా అభివృద్ధిపై స్థానిక ప్రజా ప్రతినిధులతో చర్చించి అభిప్రాయాలను తీసుకొని ఎయిర్ పోర్ట్, వరంగల్ అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, ఇన్నర్, ఔటర్ రింగ్ రోడ్, కాకతీయ మెగా టెక్స్ టైల్ పార్క్ ఇలా అన్నింటిని అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో ఉమ్మడి జిల్లా ఇన్చార్జి మంత్రిగా తనకు బాధ్యతలు అప్పగించారన్నారు. రెండో పర్యాయం వచ్చినప్పుడు అనేక అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారని, వరదలా నిధులు మంజూరు చేశారని అన్నారు. 2041 మాస్టర్ ప్లాన్ మంజూరీ జరిగిందన్నారు. భద్రకాళి చెరువు పూడికతీత, అభివృద్ధి, మౌలిక వసతులు కల్పన టెండర్లు పిలిచామని అన్నారు. హైదరాబాదులో లాగా వరంగల్ లో కూడా కొన్ని ఎలక్ట్రికల్ బస్సులు ఈరోజు లాంచనంగా ప్రారంభించుకున్నామని, సంక్రాంతిలోపు రెండో విడతలో మరికొన్ని ఎలక్ట్రికల్ బస్సులు ఇవ్వబోతున్నట్లు తెలిపారు. దేశంలో టీజీఆర్టీసీని మోడల్ గా తీర్చిదిద్దే విధంగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఆ శాఖను మంత్రి పొన్నం ప్రభాకర్ ముందుకు తీసుకెళ్తున్నారని అన్నారు.

**- ఇండ్లు కట్టించిన ఘనత ఇందిరమ్మ సర్కార్ దే..** గృహ నిర్మాణ శాఖకు సంబంధించి 2004 నుంచి 2014 వరకు 25 లక్షల ఇల్లు కట్టించిన ఘనత ఇందిరమ్మ ప్రభుత్వాన్నిదని మంత్రి పొంగులేటి అన్నారు. గత ప్రభుత్వం 10 ఏళ్లలో డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను ఇస్తామని కలలు కలలుగానే ఉంచిందన్నారు. ఇళ్ల నిర్మాణం చేసి మొండిగా వదిలేసిందన్నారు. ఇందిరమ్మ ప్రభుత్వంలో ఈ సంవత్సరం రాష్ట్రవ్యాప్తంగా 4.5 లక్షల ఇళ్ళు, ప్రతి నియోజకవర్గానికి 3500 చొప్పున మంజూరు చేస్తూ, 4 సంవత్సరాలలో 80 లక్షల ఇళ్ల నిర్మించే లక్ష్యంగా ఆర్థికంగా ఇబ్బందులు ఉన్న పేదోడి కల నెరవేర్చాలని దృఢ సంకల్పంతో చిత్తశుద్ధితో ముందుకెళ్తున్నదని అన్నారు. ఈ నెల 31 లోగా అత్యంత పారదర్శకంగా అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లను అందిస్తామన్నారు. దరఖాస్తు చేసుకున్న ఏ ఒక్క పేదవాడు అభద్రతకు లోను కావద్దని, రాజకీయాలకతీతంగా నిరుపేదలకు అందిస్తామన్నారు. ఇందిరమ్మ ఇళ్లకు దరఖాస్తు చేసుకొని అర్హులైన వారు సంబంధిత ఎంపీడీఓ కార్యాలయంలో ఆఫ్ లైన్లో దరఖాస్తు చేసుకోవాలని, అధికారులు యాప్ లో నమోదు చేస్తారని అన్నారు. గత ప్రభుత్వం మొండి గోడలతో వదిలేసిన 1.5 లక్షల ఇళ్ల పూర్తి చేస్తామన్నారు. ప్రజా పాలనలో రాష్ట్రవ్యాప్తంగా 80 లక్షల మంది ఇందిరమ్మ ఇళ్ల కొరకు దరఖాస్తు చేసుకోగా, ఇంటింటికి సర్వే నిర్వహించి ఇప్పటికే 65 లక్షల మంది వివరాలు ఆప్ ద్వారా సేకరించామని తెలిపారు. రైతు భరోసా విషయంలో రాష్ట్రవ్యాప్తంగా కమిటీ పర్యటించి రైతుల నుంచి అభిప్రాయాలు సేకరించిందని తెలిపారు. రాజ్యాంగం ఏర్పడి 75 సంవత్సరాలు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా జనవరి 26వ తేదీ నుండి వ్యవసాయ యోగ్యత గల భూమికి ప్రతి సంవత్సరం ఎకరాకు రైతు భరోసా కింద 12 వేల రూపాయలు అందిస్తామన్నారు. దేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వం చేయని విధంగా భూమిలేని పేద వ్యవసాయ కూలీలకు రూ 12 వేలు చెల్లిస్తామని అన్నారు. గత ప్రభుత్వం 10 సంవత్సరాలలో కేవలం 108 వేల రేషన్ కార్డులు మంజూరు చేసి కొన్ని తొలగించిందన్నారు.

జనవరి 26 నుండి కొత్త రేషన్ కార్డుల కొరకు దరఖాస్తులు స్వీకరిస్తామని మంత్రి పొంగులేటి తెలిపారు. కార్యక్రమంలో మంత్రులు కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్, రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య, వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య, నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి, ఎమ్మెల్సీ బసవరాజు సారయ్య, శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, రేవూరి ప్రకాశ్ రెడ్డి, యశస్విని రెడ్డి , గండ్ర సత్యనారాయణ, దొంతి మాధవరెడ్డి, కె ఆర్ నాగరాజ్, హౌసింగ్ మేనేజింగ్ డైరెక్టర్ గౌతమ్, హనుమకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లు ప్రావీణ్య, డాక్టర్ సత్య శారద, కుడా చైర్మన్ ఇనగల వెంకటరామిరెడ్డి, జీడబ్ల్యూఎంసీ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే తదితరులు పాల్గొన్నారు.

## రైతు భరోసాపై నాట్లు వేస్తున్న కూలీల నిరసన

### వరంగల్ డిక్లరేషన్ పత్రాలను దహనం చేసిన కూలీలు



వనపర్తి : రైతు భరోసాపై కాంగ్రెస్ ఎన్నికల్లో ఇచ్చిన హామీని నెరవేర్చాలని రాష్ట్ర వ్యాప్తంగా అన్ని వర్గాల ప్రజల నుంచి ఆందోళనలు మొదలయ్యాయి. తాజాగా వనపర్తి జిల్లా పెద్దగూడెం గ్రామంలో మహిళా కూలీలు నాట్లు వేస్తున్న నిరసన వ్యక్తం చేశారు. 'రేవంత్ రెడ్డి మాటలు నమ్మి మోసపోయాం. మహిళకు రూ.2,500 ఇస్తామంటే గంప గుత్తగా ఓట్లు వేశాం. కానీ కేసీఆర్ హయాంలో వచ్చే రైతు బంధును బొందపెట్టి మానోట్లో మట్టి కొట్టారు' అని మహిళలు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇచ్చిన మాట ప్రకారం రైతు భరోసా ఎకరానికి 15,000 చెల్లించాలని డిమాండ్ చేశారు. సంపూర్ణ రుణమాఫీ, రైతు భరోసా ఇచ్చేవరకు పోరాటం చేస్తామని స్పష్టం చేశారు. అనంతరం పెద్దగూడెం చౌరస్తాలో రైతులు వరంగల్ డిక్లరేషన్ సాక్షిగా ఇచ్చిన హామీలను ప్రస్తావిస్తూ ఆ హామీల పత్రాలను భోగిమంటల్లో వేసి కాల్చి తమ నిరసన వ్యక్తం చేశారు.

**IN THE COURT OF THE HON'BLE VII SENIOR CIVIL JUDGE: CITY CIVIL COURT : AT HYDERABAD.**
**O.S. No. 277 of 2024**
Between:
Sri. Ezapa Praveen Kumar. ...Plaintiff.
And
Smt. Gorati Renuka & others. ...Defendants.
To
Smt. Gorati Renuka
W/o Late. Gorati Naveen,
R/o H. No 18-1-297/132,
Shivaji Nagar, Uppuguda,
Hyderabad, T.S.
....Defendant No 1.
**NOTICE**
Please take notice that the plaintiff has filed the above suit vide O.S.No.277 of 2024 for Declaration, Recovery of Possession and future mesne profits, against the Defendants, on the file of Hon'ble VII Senior Civil Judge, City Civil Court, Hyderabad, The case stands posted to 27.1.2025 for your notice and appearance. On 27.1.2025 you have to appear in person or with your counsel at 10.30 A.M. before the above said Hon'ble Court. If you fail to appear on the above said date, the matter will be decided ex-parte in your absence.
**(BY ORDER OF THE COURT).**
M/s. Vinod Singh,
Advocates.
3-4-841, Flat No.001, Castle Homes, Barkatpura, Hyd-27

**కెనరా బ్యాంక్**
భారత ప్రభుత్వ రంగ సంస్థ
సిండికేట్ Syndicate
**ముక్రంజహి రోడ్ బ్రాంచ్**
రీజినల్ ఆఫీస్ సౌత్,
రికవరీ సెక్షన్, హైదరాబాద్
ఫోన్: 040-23208655/ 8332940061, ఇ-మెయిల్: rohyd3rec@canarabank.com

**SARFAESI యాక్ట్, 2002లోని సెక్షన్ 13(8) క్రింద విడిపించుకొను హక్కు**

మెస్సర్స్ రావ్ స్మిట్టెన్స్ ఓపిసి ప్రైవేట్ లిమిటెడ్, ఫ్లాట్ నెం. 33, జనక్‌పురి కాలనీ, కార్ఖానా, సికింద్రాబాద్, హైదరాబాద్, తెలంగాణ- 500009, శ్రీమతి సత్య వాణి యజ్ఞమూర్తి భర్త ఎల్ వి రవీందర్ రావు, జి1, ప్లాట్ నెం.33, జనక్‌పురి, తిరుమలగిరి, కెవిఫ్‌సి దగ్గర, ఖార్ఖానా, సికింద్రాబాద్, తెలంగాణ- 500009, శ్రీ లకినెపల్లి అభిజిత్ భరద్వాజ్ తండ్రి ఎల్.వెంకట్ రవీందర్ రావు, ఫ్లాట్ నెం. 33, జనక్‌పురి, గన్‌రాక్ ఎన్‌క్లేవ్ సమీపాన, సికింద్రాబాద్, తెలంగాణ- 500009, శ్రీ లకినెపల్లి వెంకట రవీందర్ రావు తండ్రి ఎల్ రంగారావు, ఫ్లాట్ జి2, ప్లాట్ 33, జనక్‌పురి తిరుమలగిరి, ఖార్ఖానా సికింద్రాబాద్ దగ్గర, తెలంగాణ- 500009. శ్రీ కె. లక్ష్మీకాంత్ తండ్రి శ్రీ గోపాల్ రావు, ఫ్లాట్ నెం. 53, శ్రామిక్‌నగర్, మౌలాలి, సికింద్రాబాద్-500040.
డియర్ సర్/మేడమ్
విషయం: SARFAESI యాక్ట్, 2002లోని సెక్షన్ 13(8) క్రింద విడిపించుకొను హక్కు వినియోగించుకొనుట కొరకు ప్రకటన.
తెలంగాణ రాష్ట్ర మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గౌరవనీయ హై కోర్టు, జ్యుడికేచర్, హైదరాబాద్ వద్ద పెండింగ్‌లో గల ప్రతిపాదనను సమ్మతించి సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు తనఖాదారుకు అమ్మకము నోటీసు ప్రచురణకు ముందుగా 30 రోజుల గడువిస్తూ విడిగా ఈ నోటీసు జారీ చేయడమైనది.
తేది: 18.10.2024తో కెనరా బ్యాంక్, ఎంజె రోడ్ బ్రాంచ్, హైదరాబాద్ యొక్క అధీకృత అధికారి జారీ చేసిన డిమాండ్ నోటీస్ ప్రకారం SOD మొత్తం రూ. 58,24,691.61 (రూపాయలు యాభై ఎనిమిది లక్షల ఇరవై నాలుగు వేల ఆరు వందల తొంభై ఒకటి మరియు పైసలు అరవై ఒకటి మాత్రమే), TL -రూ. 1,25,50,500.20 (రూపాయలు ఒక కోటి ఇరవై ఐదు లక్షల యాభై వేల ఐదు వందలు మరియు పైసలు ఇరవై మాత్రమే), GECL- రూ. 43,05,840/- (రూపాయలు నలభై మూడు లక్షల ఐదు వేల ఎనిమిది వందల నలభై మాత్రమే) మరియు క్రెడిట్ రూ. 5,16,864.84 (రూపాయలు ఐదు లక్షల పదహారు వేల ఎనిమిది వందల అరవై నాలుగు మరియు పైసలు ఎనభై నాలుగు మాత్రమే) కలిపి + దానిపై 18.10.2024 నుండి పూర్తిగా వసూలయ్యే తేది వరకు వడ్డీ మరియు వ్యయాలు వగైరాతో చెల్లించమని మిమ్మల్ని కోరుతూ జారీ చేసిన విషయము మీకు విదితమే.
కానీ సదరు డిమాండ్ నోటీసులో పైన తెలిపిన బకాయి మొత్తము చెల్లించుటలో మీరు విఫలమైనందున, కెనరా బ్యాంక్ యొక్క అధీకృత అధికారి తేది: 27.12.2024 నాటి స్వాధీనతా ప్రకటనలో తెలిపిన సెక్యూర్డ్ ఆస్తులను లాంఛనముగా/భౌతికముగా స్వాధీనము చేసుకొని మరియు విజయక్రాంతి (తెలుగు) & ఇండియన్ మెయిల్ (ఇంగ్లీష్) దిన పత్రికలలో యాక్ట్ లోని నిబంధనల క్రింద తేది: 28.12.2024న ప్రచురించినారు.
కావున ఈ నోటీసు తేది నుండి 30 రోజులలోగా బకాయి మొత్తం SOD మొత్తం రూ. 61,19,018.24 (రూపాయలు అరవై ఒక్క లక్షల పంతొమ్మిది వేల పద్దెనిమిది మరియు పైసలు ఇరవై నాలుగు మాత్రమే), TL -రూ. 1,29,76,988.23 (రూపాయలు ఒక కోటి ఇరవై తొమ్మిది లక్షల డెబ్బై ఆరు వేల తొమ్మిది వందల ఎనభై ఎనిమిది మరియు పైసలు ఇరవై మూడు మాత్రమే), GECL- రూ. 44,27,996.07 (రూపాయలు నలభై నాలుగు లక్షల ఇరవై ఏడు వేల తొమ్మిది వందల తొంభై ఆరు మరియు పైసలు ఏడు మాత్రమే) మరియు క్రెడిట్ రూ. 5,32,245.94 (రూపాయలు ఐదు లక్షల ముప్పై రెండు వేల రెండు వందల నలభై ఐదు మరియు పైసలు తొంభై నాలుగు మాత్రమే) కలిపి + తేది: 03.01.2025 నుండి పూర్తిగా వసూలయ్యే తేది వరకు వడ్డీ, వ్యయాలు మరియు ఖర్చులు వగైరాతో పూర్తిగా చెల్లించవలసినదిగా కోరుతూ, ఇదియే ఆఖరి మరియు తుది అవకాశముగా భావించమని మరియు బ్యాంక్ ద్వారా స్వాధీనము చేసుకున్న ఆస్తులను విడిపించుకోవల్సిందిగా మిమ్ములను కోరడమైనది, విఫలమైనచో క్రింద తెలిపిన ఏదైన ఒక విధానములో దినపత్రికలలో అమ్మకపు నోటీసును ప్రచురించబడును.
(ఎ) సంబంధిత సెక్యూర్డ్ ఆస్తులతో వ్యవహరించు వ్యక్తుల నుండి కొటేషన్లు కోరుట ద్వారా లేదా ఆసక్తిగల వారి నుండి ఆస్తులను కొనుగోలు చేయుట ద్వారా లేదా (బి) ప్రజానీకము నుండి టెండర్లు కోరుట ద్వారా లేదా (సి) ఇ-వేలము విధానముతో సహా బహిరంగ వేలము నిర్వహించుట ద్వారా లేదా (డి) ప్రైవేట్ ఒప్పందం ద్వారా SARFAESI యాక్ట్‌లోని 13(8) ప్రకారం దినపత్రికలలో అమ్మకపు నోటీసు ప్రచురణకు పూర్వమే ఏ సమయములోనైనా మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనగలరు. విఫలమైనచో సెక్షన్ 13(8) ప్రకారం మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొను హక్కులను నిలిపివేయబడును.
సదరు చట్టము క్రింద/ లేదా ఏదైనా ఇతర అమలులో గల చట్టం క్రింద బ్యాంక్‌కు లభించు ఇతర హక్కులతో జారీ చేయుటయే తప్ప మరే దురుద్దేశ్యము లేదని పరిగణించగలరు.
తేది: 03.01.2025, ప్రదేశం: హైదరాబాద్ — సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

## త్వరలో బుల్లెట్ ట్రైన్ కల సాకారం : ప్రధాని మోదీ



**హైదరాబాద్, (నినాదం):** భారత్‌లో త్వరలోనే బుల్లెట్ ట్రైన్ కల సాకారం కానుంది అని ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. రైల్వేలో మౌలిక సదుపాయాల కల్పన అత్యాధునికంగా, శరవేగంగా జరుగుతోందని తెలిపారు. ఆధునిక హంగులతో నిర్మితమైన చర్లపల్లి రైల్వే టెర్మినల్‌ను వర్చువల్‌గా ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కేంద్ర మంత్రులు అశ్విని వైష్ణవ్, సోమన్న, కిషన్ రెడ్డి, బండి సంజయ్, గవర్నర్ జిష్ణుదేవ్ వర్మతో పాటు పలువురు పాల్గొన్నారు. ఈ ప్రాజెక్టును రూ. 428 కోట్లతో చేపట్టారు. 19 ట్రాక్‌లు, ఐదు లిఫ్ట్‌లు, ఐదు ఎస్కలేటర్లు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ మాట్లాడుతూ.. చర్లపల్లి రైల్వే టెర్మినల్‌తో సౌకర్యవంతమైన ప్రయాణం సాధ్యమవుతుంది. కనెక్టివిటీకి అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నాం. వికసిత్ భారత్ సంకల్పంతో ముందుకు వెళ్తున్నాం. మెట్రో నెట్ వర్క్ 1000 కి.మీ. పైగా పరిధి విస్తరించింది. రైల్వే ఆధునీకరణకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నాం. జమ్మూకశ్మీర్, ఒడిశా, తెలంగాణలో కొత్తగా కనెక్టివిటీకి ఏర్పాట్లు జరిగాయి. దేశ వ్యాప్తంగా అన్ని ప్రాంతాలకు కనెక్టివిటీ పెంచేలా కృషి చేస్తున్నాం. ఒక్కో అడుగు వేసుకుంటూ దేశంలో కొత్త పుంతలు తొక్కిస్తున్నాం. నాలుగు విభాగాల్లో రైల్వేలను అభివృద్ధి చేస్తున్నాం. మారుమూల ప్రాంతాల అభివృద్ధే మా లక్ష్యం. రైల్వేలో మౌలిక సదుపాయాల కల్పన అత్యాధునికంగా, శరవేగంగా జరుగుతోంది. వందే భారత్, అమృత్ భారత్, నమో భారత్ రైళ్లను ప్రవేశపెట్టాం. వందే భారత్ ఎక్స్‌ప్రెస్‌లో స్లీపర్ వంటి సౌకర్యాలు కల్పించాం. హైస్పీడ్ రైళ్ల కోసం డిమాండ్ పెరుగుతోంది. త్వరలోనే భారత్‌లో బుల్లెట్ ట్రైన్ కల సాకారం అవుతుంది. కోట్లాది మంది ప్రజలను వందే భారత్ రైళ్లు గమ్య స్థానాలకు చేర్చుతున్నాయి. గడిచిన పదేండ్లలో 30 వేల కిలోమీటర్ల రైల్వే లైన్లను నిర్మించాం. భారత రైల్వేలకు బెంచ్ మార్క్ క్రియేట్ చేస్తున్నాం. దశాబ్ద కాలంలో రైల్వే కొత్తరూపం సంతరించుకుంది. రైల్వే ఆధునికీకరణ దేశం ముఖచిత్రాన్నే మారుస్తోంది అని ప్రధాని నరేంద్ర మోదీ వ్యాఖ్యానించారు.

# పద్మమ్మ నమ్మిన బంటు శీనన్న...

- కాంగ్రెస్ బలోపేతంలో ఆయన కీలకపాత్ర
- పార్టీ కష్ట కాలంలో వెన్నంటే నిలిచి
- పార్టీని సమన్వయం పరుస్తూ కొనసాగుతున్న వైనం
- సమస్యలను పరిష్కరిస్తూ నేనున్నాననే భరోసా
- కరుడుగట్టిన కాంగ్రెస్ వాదిగా గుర్తింపు




**కోదాడ/అనంతగిరి, జనవరి 6 (నినాదం):**

**తండ్రి వారసత్వ రాజకీయాలను పునికి పుచ్చుకొని , నమ్మిన సిద్ధాంతాలు, నమ్మిన వ్యక్తి కోసం పార్టీని అంటిపెట్టుకొని, ప్రతిపక్షంలో లేకున్నా పార్టీ బలోపేతానికే కృషిచేసి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి ప్రియ శిష్యుడుగా, కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డికి నమ్మిన బంటుగా నిరంతరం వారి క్షేమం కోరే వ్యక్తిగా అనంతగిరి మండలంలో కాంగ్రెస్ ను కంచుకోటగా మార్చి గత ఎన్నికలలో గెలుపు తీరాలకు చేర్చిన నాయకుడు కష్టకాలంలో కాంగ్రెస్ కు అండగా ఉండి ఎదిగే కొద్ది ఒదుగుతూ రాజకీయాల వైపు అడుగు వేసే మండల యువతకు స్ఫూర్తి గా నిలుస్తూ ముందుకు సాగుతున్న నేత... ఆయనే కాంగ్రెస్ పార్టీ అనంతగిరి మండల అధ్యక్షులు ముసుకు శ్రీనివాస్ రెడ్డి...**

మండల నాయకులకు సవాలు విసిరిన నేపథ్యం ఆయనది. పని విషయమై వెళితే మాత్రం తానే సొంత ఖర్చులతోటి ఆ పని చేసి పెట్టే నైజం. ప్రభుత్వం నుండి ఏదైనా సంక్షేమ ఫలాలు అందే విధంగా చేయడంలో స్వయంగా ఆయన చొరవ తీసుకొని వాటిని లబ్ధిదారులకు అందేంతవరకు కృషి చేస్తారు..

**కరుడుగట్టిన కాంగ్రెస్ వాది...**

అనంతగిరి మండలం చనుపల్లి గ్రామానికి చెందిన శ్రీనివాస్ రెడ్డి తండ్రి నాగిరెడ్డి వారసత్వ రాజకీయాలను కొనసాగిస్తున్నారు. నడిగూడెం మండలంలో ఉన్న సమయంలో యూత్ కార్యదర్శిగా పార్టీ కోసం పనిచేసి మండలంతో పాటు, తన సొంత గ్రామంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేశాడు. తన సొంత గ్రామం తన చనుపల్లిలో అనేక అభివృద్ధి పనులు చేయించి గ్రామ అభివృద్ధికి తోడ్పడ్డారు. దళితులకు పేద ఇండ్ల పంపిణీ, నూతన పాఠశాల భవన నిర్మాణం, రాజీవ్ గాంధీ ఎత్తిపోతల పథకం, విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణం, త్రిపురవరం నుండి వల్లపురం వరకు లింకు రోడ్డు నిర్మాణం, అంతర్గత సీసీ రోడ్డు నిర్మాణం, తో పాటు అనేక అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయించారు. గతంలో శ్రీనివాసరెడ్డి అమ్మ గ్రామ సర్పంచ్ గా కొనసాగారు. ఇప్పటికీ ఆ గ్రామంలో కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థి మాత్రమే సర్పంచిగా కొనసాగుతున్నారు. ఇతర పార్టీ మద్దతుదారులు గెలవలేదు అంటే అక్కడ కాంగ్రెస్ ఏ మేర కంచుకోటగా ఉందో అర్థమవుతుంది. అనంతరం జిల్లా యూత్ సెక్రెటరీగా కూడా బాధ్యతలను నెరవేర్చారు. నూతనంగా అనంతగిరి మండలం ఏర్పడిన తర్వాత కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ గా బాధ్యతలు చేపట్టారు. పనితీరును చూసి పార్టీ కోసం చేస్తున్న కృషిని గమనించి పద్మావతి రెడ్డి మండల అధ్యక్షుడి గా బాధ్యతలు అప్పగించారు. అధికారం లేకపోవడంతో అనేకమంది పార్టీని వీడారు. పార్టీ మద్దతుతో గెలిచిన సర్పంచులు సైతం అప్పటి అధికార పార్టీలో చేరారు. ఒకవైపు టిఆర్ఎస్ పార్టీ బలంగా ఉండడంతో పాటు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులను ఇబ్బందులకు గురి చేయడంతో అనేకమంది పార్టీ మారారు. ఆ సమయంలో శ్రీనివాస్ రెడ కూడా పార్టీ మారతారని భావించినప్పటికీ ఎక్కడ బెదరకుండా మండలంలో పార్టీ బలోపేతానికి కృషి చేశాడు. ఒకానొక సమయంలో ఆయనపై కేసులు పెట్టేందుకు కూడా అప్పటి అధికార పార్టీ సిద్ధమైంది. ఎక్కడ సమస్యలపై వెనకాడకుండా డీ అంటే డి అనే ముందుకు కొనసాగారు. ఉత్తంకుమార్ రెడ్డిపై, ఉత్తమ్ పద్మావతి రెడ్డి పై అప్పటి నాయకులు ఇష్టానుసారంగా మారిన సమయంలో, అనంతగిరి మండల కేంద్ర చౌరస్తాలో దమ్ముంటే చర్చకు రావాలని అప్పటి టిఆర్ఎస్

**మండలంలో పార్టీని సమన్వయపరచుతూ...**

పార్టీని సమన్వయ పరచడంలో ఆయన దిట్ట... ఎక్కడ తుళ్ళిపడకుండా అందరికీ ఓర్పుగా సమాధానం చెబుతూ పార్టీని నాయకులను కార్యకర్తలను ఒకే తాటిపై ముందుకు తీసుకు వెళుతూ గత అసెంబ్లీ ఎన్నికలలో అనంతగిరి మండలం హస్తగతం అయ్యేలా ఆయన చేసిన కృషి ఇప్పటికీ కండ్ల ముందే కనిపిస్తుంది. అనంతగిరి మండలం కాంగ్రెస్ కంచుకోటగా మారింది. గత అసెంబ్లీ ఎన్నికలలో ఆ పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి చేసిన పక్క ప్రణాళికతో 4697 ఓట్ల మెజార్టీ సాధించింది. అనంతగిరి మండల వ్యాప్తంగా ఉన్న 19 గ్రామాలలో కూడా ప్రత్యర్థ పార్టీ టిఆర్ఎస్ కు ఎక్కడ లీడ్ రాలేదంటే కాంగ్రెస్ పార్టీ ఏ మేరకు తన ప్రభావాన్ని చూపిందో అర్థమవుతుంది. ఇంత ప్రభావం చూపడానికి కారణం మండల పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి కార్యకర్తలను నాయకులను సమన్వయ పరిచిన తీరే అని పార్టీలో చర్చ. గడిచిన ఏడాదిలో అగ్రగామిగా అనంతగిరి... గడిచిన ఏడాది కాంగ్రెస్ పాలనలో అనంతగిరి సుమారుగా 15 కోట్ల రూపాయల నిధులతో అగ్రగామిగా నిలిచింది.

ప్రతి గ్రామంలో సిసి రోడ్లు నూతన డ్రైనేజీ నిర్మాణా లు, గ్రామపంచాయతీ భవన నిర్మాణాలకు 1కోటి 40 లక్షలు, అంగనవాడి భవన నిర్మాణాలకు 1 కోటి08, లక్షల, . ఎన్ఇఆర్జిఎస్ నిధుల నుండి 80 లక్షలు, ఎస్ డి ఎఫ్ నిధుల నుండి 1కోటి 30 లక్షలు, సి ఆర్ఆర్ నిధుల నుండి 2 కోట్ల20 లక్షలు, ఎంఆర్ఓ నుండి 4 కోట్ల 59 లక్ష రూపాయల నిధులు, అనంతగిరి మండల కేంద్రంలో నూత నంగా ప్రభుత్వ భవనాల (పోలీస్ స్టేషన్, రెవెన్యూ, మండల ప్రజాపరిషత్ కార్యాలయం) ఏర్పాటుకు మూడు కోట్లు, మండల ప్రజలు త్రాగునీటికి ఇబ్బందులు పడకూడదని మండల వ్యాప్తంగా 18 నూతనంగా బోర్లు 80 లక్షల రూపాయలతో ఏర్పాటు చేశారు. కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి సహకారంతో, మండల అభివృద్ధికి నిధులు మంజూరు చేయించేందుకు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి కృషి అభినందనయమని మండల ప్రజలు అభినందిస్తున్నారు. అందుకే పార్టీ విధేయుడుగా ఉంటు... పద్మమ్మ నమ్మిన బంటు శీనన్న అంటూ పార్టీ నాయకులు కార్యకర్తలు అభినందిస్తున్నారు.

## కోటగుళ్లు, గణపసముద్రం అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేయాలి

### రాష్ట్ర పర్యాటక, సర్వీసుల శాఖ కార్యదర్శి డైరెక్టర్ స్మితా సబర్వాల్



**భూపాలపల్లి, జనవరి 6 (నినాదం):** కోటగుళ్ళు, గణప సముద్రం అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేయాలని రాష్ట్ర పర్యాటక, యువజన సర్వీసుల శాఖ, కార్యదర్శి డైరెక్టర్ స్మితా సబర్వాల్ తెలిపారు. సోమవారం జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, పర్యాటక శాఖ ఎండి ప్రకాష్ రెడ్డి, పురావస్తు శాఖల అధికారులతో కలిసి గణపురం. మండలం లోని కోట గుళ్లు, గణపురం రిజర్వాయర్ లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నెలాఖరులోగా టెండర్ల ప్రక్రియ పూర్తి చేయాలని ఆదేశించారు. పర్యాటకులను ఆకర్షించే విధంగా ఈ ప్రాంతాలని తీర్చి దిద్దాలని సూచించారు. పర్యాటక ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించాలని పేర్కొన్నారు. సాస్కి పథకంలో చేపట్టే పనులు త్వరితగతిన పూర్తి చేయాలని పేర్కొన్నారు. అభివృద్ధి ప్రణాళికల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్న ఆమె జిల్లాలో ముఖ్య పర్యాటక ప్రాంతాలైన కోటగుళ్ళు, గణప సముద్రం సరస్సు అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేయాలని అన్నారు. కోటగుళ్ళకు విచ్చేసిన స్మితా సబర్వాల్ కు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ స్వాగతం పలికి మొక్కను అందజేశారు. పురావస్తు శాఖ అధికారులతో కలిసి ఆలయ పరిసరాలను పరిశీలించారు. ఆలయ విశిష్టత ఆలయానికి సంబంధించిన భూముల వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ సాస్కి పథకంలో కోట గుళ్లు, గణప సముద్రం సరస్సు చేర్చడం జరిగిందని అందుకు కేటాయించిన నిధులతో త్వరితగతిన పనులు చేపట్టి పర్యాటకులకు అందుబాటులోకి తేవాలన్నారు. మంజూరైన నిధులతో చేపట్టే పనులకు ప్రణాళికలు సిద్ధం చేసి తమకు తెలపాలన్నారు. కోటగుళ్ళు, గణపసముద్రం అభివృద్ధి కోసం తయారు చేసిన నమూనాలను ఆమె పరిశీలించారు. కోటగుళ్లు ఆలయం పక్షాన ఆలయ పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు ఆమెను ఘనంగా సన్మానించి ఆలయ చిత్రపటాన్ని కలెక్టర్ చేతుల మీదుగా బహుకరించారు. అనంతరం అధికారులతో కలిసి గణప సముద్రం సరస్సు కట్టను పరిశీలించారు. ఈ సందర్భంగా కట్టపై నిర్మించే రోడ్డు, కాటేజీలు బోటింగ్ తో పాటు సాస్కీ పథకంలో చేపట్టే పనుల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. చేపట్టనున్న పనులను 2026 మార్చి మాసాంతం వరకు పూర్తి చేయాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర హెరిటేజ్ డిపార్ట్మెంట్ డైరెక్టర్ లక్ష్మీ, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, పర్యాటక అభివృద్ధి సంస్థ జనరల్ మేనేజర్, ప్రాజెక్టు కన్సల్టెంట్స్ సత్యనారాయణమూర్తి, క్షేత్ర కన్సల్టెన్సీ, కేంద్ర పురావస్తు శాఖ అధికారులు పాల్గొన్నారు.

## కేసుల పేరిట కాంగ్రెస్ సర్కారు డైవర్షన్ డ్రామా కెటిఆర్‌పై కేసులు అందులో భాగమే: శ్రీనివాస గౌడ్

**హైదరాబాద్, (నినాదం):** కేసుల పేరిట కాంగ్రెస్ సర్కారు డైవర్షన్ డ్రామాకు తెరలేపిందని మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ మండిపడ్డారు. తెలంగాణ ఖ్యాతిని అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లిన ఫార్ములా-ఈ కార్ రేస్‌ను రద్దు చేసి రాష్ట్రానికి తీరని నష్టం మిగిల్చిందని ఆరోపించారు. సోమవారం తెలంగాణ భవన్‌లో మీడియాతో శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ.. ప్రజా సమస్యలపై నిలదీస్తున్న మాజీ మంత్రి కేటీఆర్‌ను అణచివేసేందుకే తప్పుడు కేసులు పెడుతున్నదని మండిపడ్డారు. ఏసీబీ కేసులో విచారణకు హాజరయ్యేందుకు వచ్చిన కేటీఆర్‌ను ఉద్దేశపూర్వకంగానే అడ్డుకొని అనవసర రాద్ధాంతం చేస్తున్నదని దుయ్య బట్టారు. లాయర్ల సహాయం తీసుకోవద్దంటూ రాజ్యాంగ హక్కులను కాలరాస్తున్నదని విమర్శించారు. కాంగ్రెస్ సర్కారు ఏడాది పాలనలో అన్ని వర్గాలకు తీరని అన్యాయం చేసిందని శ్రీనివాస్ గౌడ్ అన్నా రు. రైతు భరోసాను కుదించి అన్నదాతను మోసగించిందని దుయ్యబట్టారు. వచ్చే స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42? కోటాను ఎగ్గొట్టేందుకు యత్నిస్తున్నదని విమర్శించారు. ఈ విషయంలో ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు.

## భువనేశ్వర్‌లో పెద్ద ఎత్తున ఆందోళన

### బీజేపీ సర్కారుపై బీజేడీ ఆగ్రహం

**భువనేశ్వర్:**
ఒడిశా ప్రభుత్వ తీరుపై ప్రతిపక్ష బీజేడీ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ఎన్నికల సందర్భంగా అధికారమే లక్ష్యంగా ప్రజలకు తప్పుడు హామీలు ఇచ్చిన బీజేపీ.. ఇప్పుడు అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ హామీలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలమైందని మండిపడిరది. ద్రవ్యోల్బణం పెరుగుతున్నా ప్రభుత్వానికి పట్టడంలేదని, నిత్యావసర వస్తువుల ధరలకు కళ్లెం వేయడం ప్రభుత్వానికి చేతగావడం లేదని ఆరోపించింది. ప్రభుత్వ తీరుకు వ్యతిరేకంగా బీజేడీ పెద్ద ఎత్తున ఆందోళనకు తెరతీసింది. ఒడిశా రాజధాని భువనేశ్వర్‌లో సోమవారం ప్రతిపక్ష బీజేడీ శ్రేణులు భారీగా గుమిగూడాయి. ప్రభుత్వ తీరును ఎండగట్టేందుకు భారీ బహిరంగసభను ఏర్పాటు చేశాయి. ఒడిశాలో బీజేడీ ఆందోళనకు సంబంధించిన దృశ్యాలను కింది వీడియోలో చూడవచ్చు..



# లౌకికరాజ్యంలో పండుగలు ఎంతో ముఖ్యం!

సంపాదకీయం

లౌకికరాజ్యంలో పండుగలు ఎంతో కీలకంగా మారాయి. సుమారు 141 కోట్ల జనాభా గల భారతదేశం వంటి అతిపెద్ద దేశంలో లౌకికరాజ్యం సక్రమంగా నిలపడాలంటే పండుగలకు అధిక ప్రాధాన్యం ఇవ్వటం తప్పదు. స్వాతంత్ర్యం రాకమునపు కూడా భారతదేశాన్ని పాలించిన అనేక రాజులు, ఏకచక్రాధిపతులు కూడా పండుగలకు కొన్ని ఆంక్షలతో కూడిన అనుమతులు ఇచ్చేవారు. అప్పుడు లౌకికరాజ్యం లేదుకనుక నడిపోయింది. కానీ నేటి స్వాతంత్ర్య అనంతరం భారత్ అతిపెద్ద లౌకికరాజ్యంగా అవతరించింది. ఇందులో అనేక మతాలు, అనేక సంస్కృతులు మిళితమై ఉన్నాయి. అందుకనే ఏ పార్టీ పాలనలో ఉన్నా వారివారి మతాలకు సంబంధించిన పండగులకు ప్రాధాన్యం ఇస్తూ వస్తున్నారు. ఎందుకంటే ఎక్కడైనా వారివారి మతాలకు సంబంధించిన పండుగలకు వారు స్వేచ్ఛగా నిర్వహించుకో లేరో అక్కడ లౌకిక రాజ్యం నిలపటానికే ఆస్కారమే లేదు. దీనిని గుర్తెరిన పాలకులు స్వాతంత్ర్యం అనంతరం ఎంతో జాగ్రత్తగా పండుగలకు ప్రాధాన్యం ఇస్తూ వస్తున్నారు. ముఖ్యంగా భారత్ వంటి అతిపెద్ద దేశంంలో ప్రజలు కూడా కలిసిమెలిసి ఉంటున్నారంటే దానికి కూడా పండుగలే మరోకారణంగా చెప్పవచ్చు. హిందువులు, ముస్లిం, క్రైస్తవులు, బౌద్ధులు నిర్వహించుకునే వారివారి పండుగలే ఇతర మతస్తులు శుభాకాంక్షలు తెలపడటం, కలిసిమెలసి జరుపుకోవటం వల్ల ఇంత కాలంగా లౌకికరాజ్యంగా భారత్ నిలబడుతూ వస్తుంది. ఇందులో ఒక్క మతానికి సంబంధించిన పండుగలకు ప్రాధాన్యం ఇవ్వకున్నా, నిర్లక్ష్యం చేసినా అది లౌకికరాజ్యానికి బీటలు వారే పరిస్థితులు తీసుకొస్తుంది. ప్రపంచంలోని కొన్ని కొన్ని మతాలకు సంబంధించిన పండుగలకు కొన్ని ఆంక్షలు విధించారు. అప్పుడు ఆ దేశంలో ప్రజాస్వామ్యం నడుస్తున్నందన భావన మెల్లిగా సన్నగిల్లుతుంది. లౌకిక రాజ్యంగా చెప్పబడదు. ముఖ్యంగా ముస్లిం పాలిత దేశాల్లో ఈవిధమైన ఆంక్షలు విధించడం వల్ల అక్కడ ప్రజాస్వామ్యానికి తీవ్ర భంగం వాటిల్లుతోంది. ఇక యూరపన లాంటి దేశంలోనూ అన్ని మతాలకు సంబంధించిన పండుగలకు ప్రాధాన్యత ఇస్తూ ప్రజాస్వామ్యాన్ని పరిరక్షిస్తూ వస్తున్నారు. అందుకనే రాజకీయ పార్టీలు కూడా ఇంతటి ప్రాధాన్యతమున్న పండగలను అవకాశంగా చేసుకొని వారి ఓట్లు రాబట్టేందుకు ప్రయత్నిస్తుంటారు. ముఖ్యంగా మనదేశంలో కొన్ని పండుగలకు విగ్రహాలు కొనుగోలు చేసి ఇవ్వటం, ఇతర మతస్తులు నిర్వహించే పండుగలు దుస్తులు, ఇతర నిత్యావసర వస్తువులు పంపిణీ చేయడం వంటివి కూడా చేస్తూ వస్తున్నారు. అయితే వారి ఉద్దేశం ఏదైనా పండుగలకు ప్రాధాన్యత ఇవ్వటం వల్ల ఇంత పెద్ద భారతదేశంలో ఐక్యతకు దారితీస్తుందనేది ఘంటాపథం చెప్పవచ్చు.

పండుగలు మన పూర్వీకుల నుంచి ఆనవాయితీ వస్తున్నాయి, మన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తున్నాయని చెబుతున్నామనే తప్ప మన లాంటి అతి పెద్ద దేశంలో లౌకికరాజ్యం నిలపడటానికి అనేక కీలకం. అందుకే ఇంత పెద్దదేశంలో అన్ని మతాలవారు స్వేచ్ఛగా, హాయిగా జీవించగలుగుతున్నారు. ఎప్పుడైతే వారి స్వేచ్ఛకు భంగం కలుగుతుందని అక్కడ పాలకులపై వ్యతిరేకత ఏర్పడి అవాంఛనీయ సంఘటనలు, ఘర్షణలతో అట్టుడికి ప్రజాస్వామ్యానికి పెద్ద ఆటంకంగా మారుతుంది. ఇది పాలకులు గుర్తుపెట్టుకున్నంత వరకు లౌకికరాజ్యం సాఫీగా సాగుతుంది. ఇకవేళ ఎక్కడైనా ఆంక్షలు వంటివి విధించడం, ఏ ఇతర పండగలకు ప్రాధాన్యత ఇవ్వకపోవడం వంటికి జరిగితే మాత్రం మెల్లి మెల్లిగా లౌకికరాజ్యానికి బీటలు పడి దారి కూలిపోయేంత వరకు దారితీస్తుంది.

# హెచ్‌ఎంపీవీ వైరస్ కలకలం

- గుజరాత్‌లో ఒకటి, బెంగళూరులో రెండు కేసులు నమోదు
- ధృవీకరించిన అధికారులు
- భయాందోళనలో ప్రజలు

**కరోనా వైరస్‌కు పుట్టినిల్లు అయిన చైనాలో పుట్టిన మరో వైరస్ హ్యూమన్ మెటాన్యూమోవైరస్ భారత్‌లో ప్రవేశించిన సంగతి తెలిసిందే. కర్ణాటక రాజధాని బెంగళూరులోని బాప్టిస్ట్ ఆసుపత్రిలో 3, 8 నెలల చిన్నారులకు ఈ వైరస్ పాజిటివ్‌గా తేలింది. ఈ విషయాన్ని భారత వైద్య పరిశోధన మండలి సోమవారం ఉదయం వెల్లడించింది. ఈ నేపథ్యంలో కర్ణాటక ప్రభుత్వం అప్రమత్తమైంది.**

కర్ణాటక వైద్యారోగ్య శాఖ మంత్రి దినేష్ గుండూరావు ఆరోగ్యశాఖకు చెందిన ఉన్నతాధికారులతో అత్యవసర సమావేశం ఏర్పాటు చేశారు. వైరస్ మరింత వ్యాప్తి చెందకుండా తీసుకోవాల్సిన చర్యలపై ఈ సమావేశంలో చర్చించారు. కాగా, హ్యూమన్ మెటా న్యూమో వైరస్‌ను మొదట 2001లో గుర్తించారు. 2011-12లో అమెరికా, కెనడా, ఐరోపా దేశాల్లో ఈ కేసులు నమోదయ్యాయి. హెచ్‌ఎంపీవీ వైరస్ సోకితే దగ్గు, జ్వరం, ముక్కు దిబ్బడ, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది వంటి లక్షణాలు కనిపిస్తాయి. వైరస్ తీవ్రత ఎక్కువగా ఉన్నవారిలో బ్రాంకైటిస్, నిమోనియా వంటి సమస్యలకు సైతం దారి తీయొచ్చు. సాధారణంగా వైరస్ సోకిన మూడు నుంచి ఆరు రోజుల్లో వ్యాధి లక్షణాలు కనిపిస్తాయి. దగ్గు, తుమ్ముల నుంచి వచ్చే తుంపరల ద్వారా వైరస్ వ్యాపిస్తుంది. వైరస్ సోకిన వారినిగానీ, వైరస్‌తో కలుషితమైన వస్తువులనుగానీ తాకి.. ఆ చేతులతో ముక్కు, మూతి, కళ్లను తాకితే వైరస్ సోకుతుంది. పిల్లలు, వృద్ధులు, రోగ నిరోధక వ్యవస్థ బలహీనంగా ఉన్న వారికి హెచ్‌ఎంపీవీ ముప్పు అధికంగా ఉంటుంది. తరచూ సబ్బుతో కనీసం 20 సెకన్‌లపాటు చేతులను శుభ్రం చేసుకోవాలి. దగ్గేటప్పుడు, తుమ్మేటప్పుడు ముక్కు, నోరుకు టిష్యూ లేదా కర్చీఫ్‌ను అడ్డుపెట్టుకోవాలి. అనారోగ్యంగా ఉంటే ఇంటికే పరిమితం కావడం మంచిది.

### పెరుగుతున్న హెచ్‌ఎంపీవీ కేసులు

గుజరాత్ రాష్ట్రంలో మరో కేసు బయటపడిరది. రెండు నెలల చిన్నారికి వైరస్ పాజిటివ్‌గా తేలింది. ప్రస్తుతం ఆ శిశువు అహ్మదాబాద్‌లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నట్లు తెలిసింది. శిశువు ఆరోగ్య పరిస్థితి ప్రస్తుతం స్థిరంగా ఉన్నట్లు అధికారులు తెలిపారు. బాధిత కుటుంబానికి రాజస్థాన్‌లోని దుంగార్‌పూర్‌గా తెలిసింది. తాజా కేసుతో భారత్‌లో మొత్తం హెచ్‌ఎమ్‌పీవీ కేసుల సంఖ్య మూడుకు చేరింది.

### లక్షణాలు ఏంటి?

హెచ్‌ఎంపీవీ వైరస్ సోకితే సాధారణంగా దగ్గు, జ్వరం, ముక్కు దిబ్బడ, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది వంటి లక్షణాలు కనిపిస్తాయి. వైరస్ తీవ్రత ఎక్కువగా ఉన్నవారిలో బ్రాంకైటిస్, నిమోనియా వంటి సమస్యలకు సైతం దారి తీయొచ్చు. సాధారణంగా వైరస్ సోకిన మూడు నుంచి ఆరు రోజుల్లో వ్యాధి లక్షణాలు కనిపిస్తాయి.



### ఎలా సోకుతుంది?

దగ్గు, తుమ్ముల నుంచి వచ్చే తుప్పిర్లు ద్వారా వైరస్ వ్యాపిస్తుంది. వైరస్ సోకిన వారికి షేక్‌హ్యాండ్ ఇచ్చినా, తాకినా వైరస్ సోకవచ్చు. వైరస్‌తో కలుషితమైన వస్తువులను తాకి, అవే చేతులతో ముక్కు, మూతి, కళ్లను తాకినా వైరస్ సోకుతుంది. ఎక్కువ ముప్పు ఎవరికి? పిల్లలు, వయోధికులు, రోగ నిరోధక వ్యవస్థ బలహీనంగా ఉన్న వారికి హెచ్‌ఎంపీవీ ముప్పు అధికం.

### హెచ్‌ఎంపీవీ ఎలా నివారించాలి?

తరచూ సబ్బుతో కనీసం 20 సెకన్ల పాటు చేతులను శుభ్రం చేసుకోవాలి. శుభ్రం చేసుకోని చేతులతో ముఖాన్ని ముట్టుకోవద్దు. అనారోగ్య లక్షణాలతో ఉన్న వారికి కొంచెం దూరంగా మసులుకోవాలి. తరచూ ముట్టుకునే వస్తువులను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలి.

### లక్షణాలు ఉన్నవారు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి?

దగ్గేటప్పుడు, తుమ్మేటప్పుడు ముక్కు, నోరుకు టిష్యూ లేదా కర్చీఫ్‌ను అడ్డుపెట్టుకోవాలి. తరచూ కనీసం 20 సెకన్ల పాటు సబ్బు, నీటితో శుభ్రం చేసుకోవాలి. వ్యక్తిగత వస్తువులు ఇతరులు వినియోగించడానికి ఇవ్వొద్దు. అనారోగ్యంగా ఉంటే ఇంటికే పరిమితం అవడం మంచిది.

### హెచ్‌ఎంపీవీకి వ్యాక్సిన్ ఉందా?

హెచ్‌ఎంపీవీ నివారణకు వ్యాక్సిన్ లేదు. వ్యాధి లక్షణాలను తగ్గించేందుకు, మరిన్ని సమస్యలు తలెత్తకుండా నివారణగా మాత్రమే వైద్య చికిత్సను అందిస్తున్నారు.

## తమిళనాడు అసెంబ్లీ నుంచి గవర్నర్ వాకౌట్

చెన్నై:
తమిళనాడు గవర్నర్ ఆర్‌ఎన్ రవి అసెంబ్లీ నుంచి వాకౌట్ చేశారు. జాతీయ గీతాన్ని అవమానించినట్లు ఆరోపించారు. అసెంబ్లీ సమావేశాల తొలి రోజు సంప్రదాయంగా సభనుద్దేశించి ప్రసంగించేందుకు ఆయన నిరాకరించి వెళ్లిపోయారు. ఆ రాష్ట్రంలో శీతాకాల అసెంబ్లీ సమావేశాలు సోమవారం ప్రారంభమయ్యాయి. సంప్రదాయం ప్రకారం సభ సమావేశమైనప్పుడు రాష్ట్ర గీతం తమిళ్ థాయ్ వాల్తు, సభ ముగిసిన తర్వాత చివరలో జాతీయ గీతం ఆలపిస్తారు. అయితే ఈ నిబంధన మార్చాలని గవర్నర్ రవి డిమాండ్ చేశారు. సభ ప్రారంభంలో కూడా జాతీయ గీతం ఆలపించాలని సభా నాయకుడైన సీఎం స్టాలిన్, స్పీకర్ ఎం అప్పావును కోరారు. వారు నిరాకరించడంతో గవర్నర్ రవి సభ నుంచి వాకౌట్ చేశారు. ఈ నేపథ్యంలో గవర్నర్ చదవాల్సిన సంప్రదాయ ప్రసంగాన్ని స్పీకర్ ఎం అప్పావు చదివి వినిపించారు. కాగా, అసెంబ్లీ నుంచి గవర్నర్ రవి వాకౌట్‌పై రాజ్‌భవన్ ఒక ప్రకటన విడుదల చేసింది. తమిళనాడు అసెంబ్లీలో భారత రాజ్యాంగం, జాతీయ గీతాన్ని మరోసారి అవమానించినట్లు ఆరోపించింది. 'జాతీయ గీతాన్ని గౌరవించడం మన రాజ్యాంగంలో పొందుపరిచిన మొదటి ప్రాథమిక విధి. అన్ని రాష్ట్రాల శాసనసభల ప్రారంభం, చివరిలో జాతీయ గీతాన్ని పాడతారు. ఇవాళ తమిళనాడు అసెంబ్లీ ప్రారంభంలో తమిళ గీతం మాత్రమే పాడారు. జాతీయ గీతం కూడా పాడాలన్న గవర్నర్ విన్నపాన్ని నిరాకరించారు. ఈ నేపథ్యంలో రాజ్యాంగాన్ని, జాతీయతను అగౌరవపరిచే విషయంలో గవర్నర్ తీవ్ర ఆందోళన చెంది సభ నుంచి వెళ్లిపోయారు' అని పేర్కొంది. మరోవైపు గత ఏడాది ఫిబ్రవరిలో కూడా గవర్నర్ రవి అసెంబ్లీ నుంచి వాకౌట్ చేశారు. ప్రసంగం ప్రతి పెద్దగా ఉందని ఆరోపించారు. అలాగే బీఆర్ అంబేద్కర్, పెరియార్, సీఎన్ అన్నాదురై పేర్లతో పాటు 'ద్రావిడియన్ మోడల్' అనే పదం, శాంతిభద్రతలకు సంబంధించిన ప్రసంగంలోని భాగాలను చదవడానికి ఆయన నిరాకరించి సభ నుంచి వెళ్లిపోయారు.



## బీజేపీ, కాంగ్రెస్‌కు కూడా గ్రీన్‌కో ఎన్నికల బాండ్లు ఇచ్చింది

**హైదరాబాద్, నినాదం:**
గ్రీన్‌కో 2022లో ఎన్నికల బాండ్లు ఇచ్చింది. 2023లో ఫార్ములా ఈ రేసు జరిగింది. కాంగ్రెస్, బీజేపీకి కూడా గ్రీన్‌కో బాండ్లు ఇచ్చింది. ఫార్ములా ఈ రేసు కారణంగా గ్రీన్ కో నష్టపోయింది. అందుకే మరుసటి ఏడాది స్పాన్సర్‌షిఫ్ నుంచి తప్పుకుంది. అది క్విడ్ ప్రోకో ఎలా అవుతుంది..? ఇది రేవంత్ రెడ్డి టీం చేస్తున్న దుష్ప్రచారమని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. పార్లమెంట్ ఆమోదించిన ఎన్నికల బాండ్లు అవినీతి ఎలా అవుతుంది. దేశ వ్యాప్తంగా అన్ని పార్టీకు వచ్చిన బాండ్లపై చర్చకు సిద్ధం అని కేటీఆర్ స్పష్టం చేశారు. ఫార్ములా ఈ కార్ రేసింగ్ నిర్వహించిన గ్రీన్‌కో సంస్థ ద్వారా బీఆర్‌ఎస్‌కు రూ. కోట్ల లబ్ధి చేకూరినట్లు ప్రభుత్వం పేర్కొంది. బీఆర్‌ఎస్ పార్టీకి ఎన్నికల బాండ్ల ద్వారా రూ. 41 కోట్లు చెల్లించినట్లు వెల్లడిరచింది. గ్రీన్‌కో, అనుబంధ సంస్థలు 26 సార్లు బాండ్లు కొన్నట్లు తెలిపింది. 2022లో ఏప్రిల్ 8 నుంచి అక్టోబర్ 10 మధ్య బాండ్లు కొన్నట్లు ప్రభుత్వం తెలిపింది. ఏప్రిల్ 8న 20 బాండ్లు, అక్టోబర్ 10న 6 బాండ్లు కొన్నట్టు ప్రభుత్వం వెల్లడిరచింది. ఫార్ములా-ఈ కారు రేసు కేసులో విచారణ నిమిత్తం కేటీఆర్ ఏసీబీ ఆఫీస్‌కు చేరుకున్నారు. అయితే న్యాయవాదులతో కలిసి విచారణకు రావడంపై పోలీసులు అభ్యంతరం వ్యక్తం చేశారు. ఏసీబీ ఆఫీస్ ప్రధాన గేటు వద్దే కేటీఆర్ కారును అడ్డుకున్నారు. దీంతో సుమారు 45 నిమిషాలపాటు అక్కడే వేచి ఉన్నారు. తనను అడ్వకేట్ల సమక్షంలోనే విచారించాలని పట్టుబట్టారు. పోలీసులు అనుమతించకపోవడంతో విచారణకు హాజరు కాకుండా అక్కడి నుంచి వెనుతిరిగారు. అయితే ఈ క్రమంలో తన లిఖితపూర్వక స్టేట్‌మెంట్‌ను ఏసీబీ డీఎస్పీకి అందించారు. ఏసీబీ తనపై నమోదు చేసిన కేసులో తాను తెలంగాణ హైకోర్టును ఆశ్రయించిన విషయాన్ని అందులో ప్రస్తావించారు. అలాగే 'తనకు పంపిన నోటీసులు కేసుకు సంబంధించి తన నుంచి సమాచారంతోపాటు సంబంధిత పత్రాలను ఏసీబీ కోరింది. అయితే అవి ఎలాంటి పత్రాలో స్పష్టత ఇవ్వలేదు. అవి ఎలాంటి పత్రాలో స్పష్టత ఇచ్చి.. తనకు కొంత సమయం ఇవ్వాలని అందులో కోరారు. అదేవిధంగా రాజ్యాంగం, చట్టం తనకు కల్పించిన హక్కులను వినియోగించుకుంటూనే.. కేసు దర్యాప్తునకు హాజరై సహరిస్తానని తెలిపారు. అయితే హైకోర్టులో తాను వేసిన క్వాష్ పిటిషన్ తీర్పు రిజర్వులో ఉందని, తీర్పు వచ్చేదాకా తనకు గడువు ఇచ్చే అవకాశం పరిశీలించాలని' ఏసీబీ డీఎస్పీ మజిద్ ఖాన్‌ని కోరారు.

# వణికిస్తున్న చలి..

- రాష్ట్రంలో కనిష్ట స్థాయికి ఉష్ణోగ్రతలు
- రోజురోజుకు పెరుగుతున్న చలి తీవ్రత
- గ్రామాలను కమ్మేస్తున్న పొగ మంచు



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):**
తెలంగాణలో చలి తీవ్రత రోజురోజుకు పెరుగుతోంది. హైదరాబాద్ సహా నిజామాబాద్, కరీంనగర్, ఆదిలాబాద్ జిల్లాల్లో కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. రానున్న రోజుల్లో ఇంకా తగ్గే అవకాశం ఉన్నట్టు వాతావరణ శాఖ తెలిపింది. వాతావరణంలో మార్పుల కారణంగా చలి తీవ్రత రోజు రోజుకు పెరిగిపోతుండటంతో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారు. చలికి తోడు పొద్దున్నే పొగ మంచు కమ్ముకుంటుంది. దీంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. గత వారం రోజుల నుంచి చలి తీవ్రత పెరుగుతుండగా మరో వారం రోజుల వరకు కనిష్ట స్థాయికి ఉష్ణోగ్రతలు చేరే అవకాశాలు ఉన్నాయంటూ వాతావరణ శాఖ స్పష్టం చేసింది.

### పడిపోతున్న ఉష్ణోగ్రతలు

రాష్ట్రంలో కనిష్ఠ ఉష్ణోగ్రతలు సాధారణం కంటే రెండు నుంచి నాలుగు డిగ్రీలు తక్కువగా నమోదవుతున్నట్లు వాతావరణ శాఖ వెల్లడించింది. రాష్ట్ర వ్యాప్తంగా ఈశాన్య గాలులు చురుకుగా వీస్తుండటంతో చలి తీవ్రత మరింత పెరిగిందని తెలిపింది. అదిలాబాద్ జిల్లాలో కనిష్ఠ ఉష్ణోగ్రత 12.8 డిగ్రీల నుంచి 7.2 డిగ్రీలకు పడి పోయిందని పేర్కొంది. ఉత్తర తెలంగాణ జిల్లాల్లో చలి తీవ్రత ఎక్కువగా ఉందని.. ఈ నేపథ్యంలోనే అదిలాబాద్, కుమురం భీం, నిర్మల్ జిల్లాలకు రెండు రోజుల పాటు ఎల్లో అలర్ట్ జారీ చేసినట్లు వాతావరణ శాఖ వెల్లడించింది. రాష్ట్ర రాజధాని హైదరాబాద్ లో కనిష్ఠ ఉష్ణోగ్రతలు సాధారణం కన్నా రెండు డిగ్రీలు తక్కువగా నమోదవుతున్నట్లు వాతావరణ శాఖ తెలిపింది.

### సరిహద్దు రాష్ట్రాల్లో పెరుగుతున్న చలి

తెలంగాణ సరిహద్దు గోదావరినది పరివాహక ప్రాంతాలు, దండకారణ్య ప్రాంతాల్లో సాధారణ కన్నా తక్కువ ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. అత్యల్పంగా కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లాలోని సిర్పూర్‌లో కనిష్ట ఉష్ణోగ్రతలు నమోదు అవుతుండగా సంగారెడ్డి, ఆదిలాబాద్, మెదక్, నిజామాబాద్, కామారెడ్డి: వికారాబాద్ జిల్లాలతో పాటు ఉమ్మడి కరీంనగర్, వరంగల్ జిల్లాలో కనిష్ట ఉష్ణోగ్రతలు రికార్డు అవుతున్నాయి. ఈ మేరకు ఆయా జిల్లాల్లోని ప్రజలను అధికారులు అప్రమత్తం చేస్తున్నారు.

### మరో ఐదు రోజులపాటు

మరో ఐదు రోజులపాటు తెలుగు రాష్ట్రాల్లో తీవ్రమైన చలి ఉండే అవకాశం ఉంటుందని వాతావరణ శాఖ హెచ్చరిస్తోంది. రెండు రోజులుగా కనిష్ఠ స్థాయికి ఉష్ణోగ్రతలు పడిపోగా మరింత తగ్గే అవకాశాలు ఉన్నాయని స్పష్టం చేస్తోంది. ఉదయం 10గంటల వరకు పొగమంచుతో పాటు ఈదురు గాలులు వీచే అవకాశాలు ఉన్నట్లు చెబుతోంది. ఐదు రోజుల పాటు ప్రజలు చలి నుంచి రక్షించుకునే విధంగా జాగ్రత్తలు తీసుకోవాలని చెబుతున్నారు.

### ఉపశమనం వైపు

చలి తీవ్రత రోజురోజుకు పెరుగుతుండటంతో ప్రజలు ఆ తీవ్రత నుంచి ఉపశమనం పొందేలా ఏర్పాట్లు చేసుకుంటున్నారు. ఉదయం పది గంటల వరకు మంచు కురుస్తూనే ఉండటం, సాయంత్రం ఐదు గంటల నుంచే చలి మొదలు కావడంతో చలి మంటలతో జనం ఉపశమనం పొందుతున్నారు. మరో 5 రోజుల పాటు తీవ్రమైన చలి ఉంటుందని వాతావరణశాఖ అధికారులు చెబుతుండటంతో ప్రజలు ఆందోళనలు వ్యక్తం చేస్తున్నారు.

### అస్తమా ఉంటే అవస్థే

చలి తీవ్రత పెరుగుతుండటంతో అస్తమా, న్యుమోనియా, సిఒపిడి, గుండె వ్యాధులతో బాధపడే వారు తగిన జాగ్రత్తలు తీసుకోవాలంటూ వైద్యులు చెబుతున్నారు. చల్లటి ప్రదేశంలో తిరిగినా, చల్లటి ఆహారం తీసుకున్నా, ఎసి గదుల్లో ఉన్నా అస్తమా సమస్య మరింత పెరుగుతుంది. చలికాలంలో దగ్గు, జలుబు వంటి సమస్యలు వస్తే అస్తమా, న్యుమోనియా రోగులకు మరింత అసౌకర్యంగా ఉంటుందని హెచ్చరిస్తున్నారు. అస్తమా, న్యుమోనియాతో బాధపడేవారు ప్రస్తుత పరిస్థితుల్లో ఇంటి నుంచి బయటకు రాకుండా వెచ్చగా ఉండేలా చూసుకోవాలని చెబుతున్నారు.

# కుప్పంలో సూర్య ఘర్' సోలార్ పైలట్ ప్రాజెక్టు

- ప్రతి ఇంటిలో నెలకు 200 యూనిట్లు విద్యుత్ ఉత్పత్తి
- ఏడాదికి రూ.4వేల విలువైన కరెంట్ ఉచితంగా వినియోగం
- 'స్వర్ణ కుప్పం విజన్-2029' డాక్యుమెంటరీని ఆవిష్కరించిన సీఎం చంద్రబాబు






**చిత్తూరు, జనవరి6 (నినాదం న్యూస్):** మన ఇళ్లపై మనమే కరెంట్ ఉత్పత్తి చేసుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు పిలుపునిచ్చారు. సౌర, పవన విద్యుత్‌కు ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చామని.. వీటి కారణంగా ప్రజలపై బిల్లుల భారం తగ్గుతుందన్నారు. కుప్పం నియోజకవర్గంలోని నడిమూరు గ్రామంలో 'సూర్య ఘర్' సోలార్ పైలట్ ప్రాజెక్టును చంద్రబాబు ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ.. ఈ ప్రాజెక్టు ద్వారా ప్రతి ఇంటిలో నెలకు 200 యూనిట్లు విద్యుత్ ఉత్పత్తి చేసుకొనేందుకు అవకాశం ఉందన్నారు. 60 యూనిట్లు వాడుకోవచ్చు.. మిగతా 120 యూనిట్లను గ్రిడ్‌కు అనుసంధానం చేయొచ్చన్నారు. ఏడాదికి రూ.4వేల విలువైన కరెంట్ ఉచితంగా వినియోగించుకోవచ్చని, అదనంగా మరో రూ.5వేలు వరకు ఆదాయం వస్తుందని సీఎం వెల్లడించారు. ప్రజలు భవిష్యత్తులో కరెంట్ బిల్లు కట్టే భారం ఉండదన్నారు. ఈ సందర్భంగా 'స్వర్ణ కుప్పం విజన్-2029' డాక్యుమెంటరీని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఘనంగా ఆవిష్కరించారు. కుప్పంలోని ద్రవిడ యూనివర్సిటీ ఆడిటోరియంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో డాక్యుమెంటరీని సీఎం చంద్రబాబు విడుదల చేశారు. అంతకుముందు నడిమూరు గ్రామంలో సోలా సోలరైజేషన్ పథకాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో టీడీపీ కార్యకర్తలు, నాయకులు, మంత్రులు పెద్దఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. 'అసాధ్యం అన్న వాటిని సుసాధ్యం చేసి నిరూపించిన పార్టీ తెలుగుదేశం. విజన్-2020 తయారు చేసినప్పుడు చాలా మంది విమర్శించారు. ఒక డైరెక్షన్ లేకుండా జీవితాల్లో ఎవ్వరూ పైకి రాలేరు. ఏ వ్యక్తి అయినా సరే పద్ధతి ప్రకారం పని చేయగలిగితే జీవితంలో ఏదైనా సాధించే స్థితికి చేరుతారు. తప్పుడు నిర్ణయాలు తీసుకుంటే ప్రజలకు శాపాలుగా మారుతాయి. సరైన నిర్ణయాలు తీసుకుంటే చరిత్ర మారిపోయే పరిస్థితి ఉంటుంది. మన తెలుగు బిడ్డ పీవీ నరసింహారావు దేశ ప్రధాని అయిన తర్వాత అనేక ఆర్థిక సంస్కరణలు ప్రవేశపెట్టారు. ఈ సంస్కరణల వల్ల ఆయన దేశం దశదిశ మార్చారన్న విషయం మనందరం గుర్తు పెట్టుకోవాల్సిన అవసరం ఉంది. మన్మోహన్ సింగ్ కూడా మంచి ఆర్థిక సంస్కరణలు ప్రవేశపెట్టి మరవలేని వ్యక్తిగా నిలిచారు. ద్రవిడ యూనివర్సిటీ రావడానికి కారణం నందమూరి తారక రామారావు. బాగా కష్టపడితే 2030 నాటికి ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో ప్రపంచంలోనే భారత్ నెంబర్ వన్‌గా నిలుస్తుంది. అమెరికాలో అమెరికన్ల తలసరి ఆదాయం కంటే భారతీయులు, తెలుగు వారిదే ఎక్కువని చెప్పారు.

## ఏ శాఖ మీద అవగాహన లేని సకల శాఖల మంత్రి..

- మంత్రి నారా లోకేశ్‌పై గుడివాడ అమర్‌నాథ్ సెటైర్లు

**అమరావతి, జనవరి6( నినాదం న్యూస్):** ఏపీ మంత్రి నారా లోకేశ్‌పై మాజీ మంత్రి, వైసీపీ నేత గుడివాడ అమర్‌నాథ్ తీవ్ర విమర్శలు గుప్పించారు. రాష్ట్రంలోని ఏ శాఖ మీద అవగాహన లేకుండానే నారా లోకేశ్ సకల శాఖల మంత్రిగా తయారయ్యారని ఎద్దేవా చేశారు. వైజాగ్‌లో గుడివాడ అమర్‌నాథ్ మీడియాతో మాట్లాడుతూ..



మాజీ సీఎం వైఎస్ జగన్ మీద మాట్లాడి లోకేశ్ అభాసుపాలయ్యారని విమర్శించారు. ప్రధాని మోదీ శంకుస్థాపన చేసిన ప్రాజెక్టులన్నీ వైసీపీ ప్రభుత్వ హయాంలో వచ్చినవేనని గుడివాడ అమర్‌నాథ్ తెలిపారు. కానీ జగన్ పాలనలో వచ్చిన ప్రాజెక్టులను తమ పాలనలో వచ్చినట్లు టీడీపీ నేతలు చెప్పుకుంటున్నారని విమర్శించారు. 15 ఏళ్లు ముఖ్యమంత్రిగా ఉండి ఉత్తరాంధ్రకు చంద్రబాబు ఏం చేశారో చెబితే బాగుంటుందని అన్నారు. ఉత్తరాంధ్ర అభివృద్ధిపై బహిరంగ చర్చకు సిద్ధమని ప్రకటించారు. శ్రీకాకుళం జిల్లాలో కిడ్నీ రీసెర్చ్ సెంటర్, మూలపేట పోర్టు నిర్మాణం నారా లోకేశ్‌కు కనిపించడం లేదా అని గుడివాడ అమర్‌నాథ్ నిలదీశారు. మెడికల్ కాలేజీలు, భోగాపురం ఎయిర్‌పోర్టు ఎవరి హయాంలో నిర్మాణ పనులు జరిగాయని ప్రశ్నించారు. ఇన్ఫోసిస్ ఐటీ పరిశ్రమ ఎవరి హయాంలో వచ్చిందని ప్రశ్నించారు. మేం తీసుకొచ్చిన టీసీఎస్‌ను కూడా మీరే తీసుకొచ్చినట్లు చెప్పుకుంటున్నారని టీడీపీ నేతలపై మండిపడ్డారు. వైజాగ్‌లో ఐటీ రావడానికి వైఎస్ కుటుంబమే కారణమని స్పష్టం చేశారు. వైజాగ్ స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ జరగదని ప్రధాని మోదీతో నారా లోకేశ్ చెప్పించగలరా అని గుడివాడ అమర్‌నాథ్ ప్రశ్నించారు. పుట్టని బిడ్డకు పేరు ఎలా పెడతారని నారా లోకేశ్ అంటున్నారని గుర్తుచేశారు. మరి వైసీపీ హయాంలో వచ్చిన ప్రాజెక్టులు తమవని ఎలా చెప్పుకుంటారని మండిపడ్డారు.

## పుష్పకేమో నీతులు చెప్తారా.? గేమ్‌ఛేంజర్‌కి పాటించరా.?

- పవన్‌కల్యాణ్‌పై అంబటి రాంబాబు సెటైర్లు



**అమరావతి, జనవరి6( నినాదం న్యూస్):** ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌పై మాజీ మంత్రి అంబటి రాంబాబు మరోసారి విమర్శలు గుప్పించారు. గేమ్‌ఛేంజర్ ప్రీ రిలీజ్ ఈవెంట్‌కు వెళ్లొస్తూ ఇద్దరు అభిమానులు మరణించిన ఘటనపై పవన్ కల్యాణ్ వ్యవహరించిన తీరుపై మండిపడ్డారు. పుష్పకేమో నీతులు చెప్తారా? గేమ్‌ఛేంజర్‌కి పాటించరా అంటూ ట్విట్టర్ (ఎక్స్) వేదికగా ప్రశ్నించారు. అంతకుముందు గేమ్‌ఛేంజర్ ఈవెంట్ సమయంలో పవన్ కల్యాణ్ చేసిన వ్యాఖ్యలపైనా అంబటి రాంబాబు విమర్శలు చేశారు. హీరోలు వచ్చి మాకు నమస్కారం పెట్టాలనే మనస్తత్వం మాది కాదంటూ గేమ్‌ఛేంజర్ ఈవెంట్‌లో పవన్ కల్యాణ్ వ్యాఖ్యానించారు. ' సినిమా టికెట్ల ధరలు పెంచేందుకు హీరోలతో పనేంటి? హీరోలు ఎందుకు రావాలి? అలా హీరోలని రప్పించుకోవడం మాకు ఇష్టం లేదు. నిర్మాతలు, ట్రేడ్ బాడీ యూనియన్ వచ్చినా టిక్కెట్ల ధరలు పెంపు ఇస్తాం. గత ప్రభుత్వంలో మాదిరి హీరోలు వచ్చి మాకు నమస్కారాలు పెట్టాలని ఆలోచించే లో లెవల్ వ్యక్తులం కాదు. మేము స్వర్గీయ ఎన్టీఆర్ నుంచి చాలా నేర్చుకున్నాం. ఆయన్ని ఎంతమంది విమర్శించినా కలసి నటించేప్పుడు బాగున్నారా అని గుండె నిండుగా పలుకరించేవారు. ఎన్టీఆర్ ప్రభుత్వంలో కృష్ణ లాంటి వారు కాంగ్రెస్ పార్టీలో ఉన్నా ఎప్పుడూ ఇతర హీరోల మీద వివక్ష చూపలేదు. చిత్ర పరిశ్రమ తాలూకు ఔన్నత్యం అది. దాన్ని మేము కొనసాగిస్తాం. చంద్రబాబు నాయుడు గారు చిత్ర పరిశ్రమను ఎప్పుడూ ఇబ్బంది పెట్టలేదు. గత ప్రభుత్వంలో మాదిరి మీరంతా అభిమానించే మెగాస్టార్ చిరంజీవి లాంటి వారిని గాని, బాహుబలి ప్రభాస్ లాంటి వారిని గాని, ప్రిన్స్ మహేశ్ బాబు లాంటి వారినిగానీ మేము పిలవం. మాకు చిత్ర పరిశ్రమ మీద గౌరవం ఉంది. ' అంటూ పవన్ కల్యాణ్ చెప్పుకొచ్చారు. అయితే పవన్ కల్యాణ్ చేసిన ఈ వ్యాఖ్యలపై అంబటి రాంబాబు ట్విట్టర్ వేదికగా సెటైర్లు వేశారు. తోటి హీరోను అన్యాయంగా అరెస్టు చేస్తే 27 రోజులు నోరు విప్పకపోవడం మీ స్వభావం అంటూ మండిపడ్డారు. రాజమహేంద్రవరంలో శనివారం జరిగిన గేమ్‌ఛేంజర్ ప్రీరిలీజ్ వేడుకలకు హాజరై తిరిగి వెళ్తున్న సమయంలో కాకినాడ జిల్లా గైగోలుపాడుకు చెందిన ఆరవ మణికంఠ(23), తోకాడ చరణ్(22) అనే ఇద్దరు అభిమానులు రోడ్డు ప్రమాదంతో మరణించారు. దీంతో చిత్ర బృందం తరపున చెరో 5 లక్షల పరిహారం ప్రకటించింది. తాజాగా ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కూడా ఈ ఘటనపై దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు జనసేన పార్టీ తరఫున చెరో 5లక్షల చొప్పున ఆర్థిక సాయం ప్రకటించారు.

## శ్రీశైలం పూజారి ఇంట్లో చిరుత..



**శ్రీశైలం, జనవరి6( నినాదం న్యూస్):** శ్రీశైలంలో తరచూ చిరుత కదలికలు కలకలం సృష్టిస్తున్నాయి. ఇప్పటికే శ్రీశైల డ్యామ్, ఆలయ పరిసరాల్లో కనిపించిన చిరుత.. తాజాగా ఆలయ పూజారి ఇంటి వద్ద సంచరించింది. పాతాళగంగ మెట్ల మార్గంలో ఉన్న పూజారి సత్యనారాయణ నివాస ప్రాంగణంలో అర్ధరాత్రి వేళ చిరుత ప్రవేశించింది. దీనికి సంబంధించిన పుటేజీ ఆలయ పూజారి నివాసంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల్లో రికార్డయ్యింది. చిరుత వచ్చిన సమయంలో పూజారి నివాసంలో ఎవరూ లేకపోవడంతో ప్రమాదం తప్పింది. కాగా, ఆలయ పూజారి ఇంట్లోకి చిరుత వచ్చిందని తెలియడంతో స్థానికులు భయాందోళనలకు గురవుతున్నారు. చిరుత సంచారం ఎక్కువ కావడంతో స్థానికులు, భక్తులకు అటవీశాఖ అధికారులకు కీలక సూచనలు చేశారు. చిరుత కదలికల నేపథ్యంలో స్థానికులు, భక్తులు అప్రమత్తంగా ఉండాలని అటవీశాఖ అధికారులు హెచ్చరిస్తున్నారు. అలాగే రాత్రి వేళల్లో ఒంటరిగా బయటకు వెళ్లవద్దని సూచిస్తున్నారు.

# రెరా వ్యవహారాలన్నీ ఇక ఆన్‌లైన్‌లోనే..

- రెరా పెండింగ్ దరఖాస్తులపై స్పెషల్ డ్రైవ్
- అధికారుల తీరుపై మంత్రి నారాయణ ఆగ్రహం





**విజయవాడ, జనవరి6(నినాదం న్యూస్):** ఆఫ్‌లైన్ కాకుండా ఇక ఆన్‌లైన్‌లోనే రెరా కార్యకలాపాలు వచ్చే నెల నుంచి అమలు చేసేలా చూస్తామని పురపాలకశాఖ మంత్రి నారాయణ ప్రకటించారు. రెరాలో ఆలస్యాలపై వచ్చిన ఫిర్యాదులపై స్పందిస్తూ..రెరా అధికారుల తీరుపై మంత్రి నారాయణ ఆగ్రహం వ్యక్తం చేశారు. దరఖాస్తులు పెండింగ్‌లో పెట్టడంపై మంత్రి ఫైర్ అయ్యారు. ఏపీ రెరాలో పెండింగ్ దరఖాస్తులపై మంత్రి ఈరోజు స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. రేరా అధికారులపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రెరాలో అనుమతుల కోసం నెలల తరబడి దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయి. ఈ విషయాన్ని మంత్రి దృష్టికి పలువురు బిల్డర్లు, డెవలపర్లు తీసుకొచ్చారు. ఎనిమిది నెలలుగా ఎందుకు దరఖాస్తులు పెండింగ్‌లో పెట్టారని మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. కావాలనే దరఖాస్తుదారులను వేధింపులకు గురి చేస్తునట్లు మంత్రికి ఫిర్యాదు చేశారు. ప్రభుత్వానికి చెడ్డ పేరు తెచ్చేలా వ్యవహరిస్తున్నారని కొంతమంది అధికారుల తీరుపై మండిపడ్డారు. అంశాల వారీగా పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులపై మంత్రి నారాయణ ఆరా తీశారు. రెరా అధికారులతో నారాయణ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మంత్రి ఏపీ రెరాకు సంబంధించి అనేక వినతులు వచ్చాయని.. 167 దరఖాస్తులు షార్ట్ ఫాల్స్ పంపారని తెలిపారు. పరిష్కారం కావడంలేదని కొన్ని ఫిర్యాదులు వచ్చాయన్నారు. మా సమాచారం అందుకుని 30 మంది క్లయింట్లు, ప్రతినిధులు వచ్చారు. అనేక అంశాల పై ఈరోజు వారితో చర్చించాం. ఇబ్బందులు పరిష్కారం కోసం కొన్ని సూచనలు చేశాం. ఇతర రాష్ట్రాల్లో అమలు చేసిన విధానాలను కూడా కొన్ని పరిశీలించాం. కమిటీ వేసి మరింత సరళతరంగా ఉండేలా చూస్తాం. అపార్ట్‌మెంట్, విల్లాలుకొనే వారు నష్టపోకుండా చూస్తాం. ప్రకటనలు చూసి కొనేవారు మోసపోకూడదనే రెరా తీసుకు వచ్చాం. అక్కడ ఉన్న సదుపాయాలు అగ్రిమెంట్ ప్రకారం ఉన్నాయా లేదా అనేది రెరా అధారిటీ పరిశీలిస్తుంది. నాలుగైదు అంశాలు మినహా అన్ని సమస్యలు పరిష్కరించాం' అని మంత్రి వెల్లడించారు. 2016 లో రెరా చట్టం అమల్లోకి వస్తే 2017 నుంచి నిబంధనలు అమలు చేస్తున్నామన్నారు. 167 దరఖాస్తులు పెండింగ్‌లో ఉండగా ఈనెలాఖరుకు పరిష్కరించాలని ఆదేశించామన్నారు. గత ప్రభుత్వంలో ఎన్నో ఇబ్బందులు పడ్డారని.. ఇప్పుడు వీటిని సాధ్యమైనంత త్వరగా పరిష్కరిస్తామని తెలిపారు. ఆఫ్ లైన్‌లో జరిగే విధానాన్ని ఆన్ లైన్‌లోకి తెస్తామన్నారు. టీడీఆర్ బాండ్‌లను తాత్కాలికంగా అన్ని చోట్లా ఆపామన్నారు. తణకు అంశంపై విచారణ పూర్తి అయ్యాక సీఎం చంద్రబాబుతో చర్చిస్తామని తెలిపారు. శుక్రవారం , శనివారం మధ్యాహ్నం మున్సిపల్ కమిషనర్‌లతో మాట్లాడానని.. ఈరోజు సాయంత్రం కూడా కాన్ఫరెన్స్ పెట్టినట్లు చెప్పారు. 822 టీడీఆర్‌లు రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్నాయన్నారు. ఈనెలాఖరులోపు వీటిని కూడా పూర్తి చేస్తామని స్పష్టం చేశఆరు. విశాఖలో అత్యధికంగా 184 టీడీఆర్‌లు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. రాష్ట్రంలో రియల్ ఎస్టేట్ బాగా అభివృద్ధి చెందాలని.. అనుమతుల విషయంలో ఎక్కడా ఇబ్బందులు లేకుండా చూస్తున్నామని చెప్పారు. అన్ని రకాల నిబంధనలు పరిశీలించి సరళ తరం చేస్తామన్నారు. సెంట్రల్ యాక్ట్ ప్రకారం లిబరైజ్ చేస్తున్నామని వెల్లడించారు. బిల్డర్లు కూడా నిబంధనలు పాటించి నిర్మాణాలు చేయాలని కోరుతున్నామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సహకారం అందిస్తుందని.. సద్వినియోగం చేసుకోవాలన్నారు. చాలా మంది బిల్డింగ్‌లు నిర్మించారని.. సెంట్రల్ యాక్ట్ ప్రకారం మార్పులను రెరా సూచనలు చేస్తుందన్నారు. బిల్డర్లకు పూర్తిగా చెల్లిస్తే రిజిస్ట్రేషన్ చేయాల్సిందే అని స్పష్టం చేశారు. డబ్బు పెండింగ్‌లో ఉన్నప్పటికీ కొంతమంది ఫిర్యాదు చేస్తున్నారన్నారు. కోర్టులో ఉన్న అంశాలు అక్కడ పరిష్కారం అయ్యాకే అనుమతి ఇస్తామని తెలిపారు. నూతననంగా విధి విధానాలను త్వరలోనే ప్రకటిస్తామన్నారు. ' రెరాపై ఫిర్యాదులు వచ్చాయనే నేను ఈరోజు పరిశీలించా. యాక్ట్‌లో లేని అంశాలు కొన్ని పెట్టినందున కొన్ని ఇబ్బందులు వచ్చాయి.

## సీఎం పదవి కావాలని ఎవరికీ కప్పు టీ కూడా ఇవ్వలేదు..

- కిరణ్‌కుమార్ రెడ్డి కీలకవ్యాఖ్యలు



**అమరావతి, జనవరి6(నినాదం న్యూస్):** మాజీ ముఖ్యమంత్రి నల్లారి కిరణ్‌కుమార్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. సీఎం పదవి కోసం తాను ఎలాంటి లాబీయింగ్ చేయలేదని వివరించారు. సోమవారం నాడు నెల్లూరులో పర్యటించిన కిరణ్‌కుమార్ రెడ్డి.. తనకు ముఖ్యమంత్రి పదవి కావాలని ఎవరినీ అడగలేదని తెలిపారు. సీఎం పదవి కోసం ఎవరికీ కనీసం కప్పు టీ కూడా ఇవ్వలేదని స్పష్టం చేశారు. కానీ ముఖ్యమంత్రి పదవి వచ్చినప్పుడు ప్రజలకు ఎలా మేలు చేయాలనేది ఆలోచించానని కిరణ్‌కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. ప్రజలకు మేలు చేయాలనే ఉద్దేశంతోనే అప్పుడు ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేశానని వివరించారు. ఏపీ అప్పులమయంగా మారిందని అన్నారు. అభివృద్ధిలో బాగా వెనుకబడ్డామని ఆవేదన వ్యక్తం చేశారు. అభివృద్ధిని వేగవంతం చేయాల్సిన అవసరం ఉందని చెప్పారు. ఏపీకి పోలవరం ఒక వరమని ఆయన పేర్కొన్నారు. పోలవరం పనులను త్వరగా పూర్తి చేసుకోవాలని సూచించారు. అలాగే అమరావతిని కూడా త్వరగా పూర్తి చేసుకోవాలని.. ఎంత వేగంగా అభివృద్ధి చేస్తే అంతకంటే వేగంగా నిధులు ఇచ్చేందుకు కేంద్రం సిద్ధంగా ఉందని తెలిపారు. వైఎస్ జగన్‌కు బీజేపీ సపోర్టు చేస్తుందని అనడం సరికాదని హితవుపలికారు. అది కోర్టుల్లో ఉన్న వ్యవహారమని.. సీబీడీ, ఈడీ కోర్టులకు సంబంధించినదని తెలిపారు ఏడాదిలోపే విచారణ పూర్తి కావాల్సి ఉన్నా ప్రజాస్వామ్యంలో ఉన్న లొసుగుల వల్ల జాప్యం జరుగుతుండొచ్చని అభిప్రాయపడ్డారు.

## ఏపీలో తుది ఓటర్ల జాబితాను ప్రకటించిన ఈసీ..



**అమరావతి, జనవరి6(నినాదం న్యూస్):** ఏపీలో సవరించిన తుది ఓటర్ల జాబితాను ఆ రాష్ట్ర ఎన్నికల సంఘం సోమవారం ప్రకటించింది. ఆ జాబితా ప్రకారం 2025 జనవరి 1వ తేదీ నాటికి ఏపీలో మొత్తం 4,14,40,447 మంది ఓటర్లు ఉన్నారు. వారిలో 2,10,81,814 మంది పురుష ఓటర్లు, 2,02,88,549 మంది మహిళా ఓటర్లు ఉన్నారని ఎన్నికల సంఘం వెల్లడించింది. అలాగే 66,690 మంది సర్వీస్ ఓటర్లు, 3400 మంది థర్డ్ జెండర్ ఓటర్లు ఉన్నారని ఏపీ ఎన్నికల సంఘం తెలిపింది. ఈ మొత్తం ఓటర్లలో 18 నుంచి 19 సంవత్సరాల మధ్య వయసు ఉన్న ఓటర్లు 5,14,646 మంది ఉన్నారు. ఇక రాష్ట్రంలో 46,397 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని ఎన్నికల సంఘం తెలిపింది. గత ఏడాదితో పోలిస్తే 232 పోలింగ్ కేంద్రాలు పెరిగాయని పేర్కొంది. ముసాయిదా ఓటర్ల జాబితాను గత ఏడాది అక్టోబర్ 29వ తేదీన ఏపీ ఎన్నికల సంఘం ప్రకటించింది. ముసాయిదా జాబితాపై అదే ఏడాది నవంబర్ 28 వరకు అభ్యంతరాలను స్వీకరించింది. వచ్చిన అభ్యంతరాలకు పరిష్కారం చూపి సవరించిన తుది ఓటర్ల జాబితాను ఇవాళ ప్రకటించింది.

## కాలినడకన తిరుమలకు వెళ్తున్న భక్తులపైకి దూసుకెళ్లిన అంబులెన్స్..

- ఇద్దరు మహిళలు మృతి




**తిరుపతి, జనవరి6(నినాదం న్యూస్):** ఆంధ్రప్రదేశ్‌లోని తిరుపతి జిల్లాలో విషాదం చోటుచేసుకున్నది. చంద్రగిరి మండలం నరిశింగాపురం సమీపంలో కాలినడకన తిరుమలకు వెళ్తున్న భక్తులపైకి 108 అంబులెన్స్ దూసుకెళ్లింది. దీంతో ఇద్దరు మహిళలు మృతిచెందగా, మరో ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని క్షతగాత్రులను దవాఖానకు తరలించారు. బాధితులంతా పుంగనూరు నుంచి తిరుమలకు పాదయాత్రగా వెళ్తున్నారని పోలీసులు తెలిపారు. మృతులను అన్నమయ్య జిల్లా రామసముద్రం మండలం చెంపాలపల్లికి చెందిన పెద్దరెడ్డమ (40), శేగంవారిపల్లికి చెందిన లక్ష్మమ్మ (45)గా గుర్తించారు. అంబులెన్స్ మదనపల్లి నుంచి తిరుపతి రుయా దవాఖానకు రోగిని తీసుకెళ్తున్న సమయంలో ఈ ప్రమాదం జరిగిందని చెప్పారు. ఈ ఘటనపై కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

## ఆ ఇద్దరు ఫ్యాన్స్ మరణానికి కారణం మీరు కాదా..

- పవన్‌కల్యాణ్‌ను నిలదీసిన మాజీ మంత్రి రోజా



**అమరావతి, జనవరి6 (నినాదం న్యూస్):** గేమ్‌ఛేంజర్ సినిమా ప్రిరిలీజ్ ఈవెంట్‌కు వెళ్లొస్తుండగా ఇద్దరు అభిమానులు మరణించిన ఘటన ఇప్పుడు రాజకీయ రంగు పులుముకుంటున్నది. ఇద్దరు అభిమానుల మృతిపై స్పందించిన డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్.. గత వైసీపీ ప్రభుత్వం రోడ్లను పాటించకపోవడం వల్లే ఈ దుర్ఘటన జరిగిందని వ్యాఖ్యానించారు. పవన్ కల్యాణ్ చేసిన ఈ కామెంట్లపై వైసీపీ నేత, మాజీ మంత్రి రోజా సెల్వమణి మండిపడ్డారు. మానవత్వం మరిచి నిందలు వేస్తారా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఫ్యాన్స్ చనిపోయి మూడు రోజులైనా వారి కుటుంబాలను పరామర్శించకపోగా చౌకబారు రాజకీయం చేయడం తగునా అని ప్రశ్నించారు. గేమ్ ఛేంజర్ సినిమా ప్రీరిలీజ్ ఈవెంట్‌కు వెళ్లి ఇద్దరు అభిమానులు మణికంఠ, చరణ్ లు మరణించడం బాధాకరమని రోజా సెల్వమణి అన్నారు. తన కోసం వచ్చిన ఇద్దరు అభిమానులు చనిపోయి మూడు రోజులైనా డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కనీసం పరామర్శించకపోవడం అమానవీయమని అన్నారు. తెలంగాణలో అల్లు అర్జున్, పుష్ప టీమ్ మానవత్వంతో వ్యవహరించలేదన్న పవన్ కల్యాణ్ ఇప్పుడు తన అభిమానులు మరణించి మూడు రోజులైనా వారి ఇళ్లకు వెళ్లి ధైర్యం చెప్పకపోవడం దారుణమని మండిపడ్డారు. ఆ యువకుల తల్లులు, కుటుంబాల కన్నీటి రోదన కనిపించడం లేదా అని ప్రశ్నించారు. బాధితుల కుటుంబాలను పరామర్శించకపోగా వీరి మరణానికి గత వైసీపీ ప్రభుత్వం రోడ్డు వేయకపోవడమే కారణమని చౌకబారు రాజకీయం చేయడం తగునా అని పవన్ కల్యాణ్‌ను రోజా నిలదీశారు. ఏడు నెలలుగా రాష్ట్రాన్ని పాలిస్తున్నది మీ ప్రభుత్వ మే కదా అని ప్రశ్నించారు. 7 నెలలుగా ఆ జిల్లాకు మంత్రిగా ఉన్నది మీరే కాదా పవన్ కల్యాణ్ అని అడిగారు. అంటే వీరిద్దరి మరణానికి మీకు ఓట్లేసి గెలిపించినందుకు మీరు కారణం కాదా అని ప్రశ్నించారు. మీ గుండె మీద చెయ్యి వేసుకొని ఆత్మ విమర్శ చేసుకోవాలని హితవు పలికారు. ఇదిలా ఉంటే ఈ ఘటనపై మాజీ మంత్రి అంబటి రాంబాబు కూడా పవన్ కల్యాణ్‌పై విమర్శలు గుప్పించారు. పుష్పకేమో నీతులు చెప్తారా? గేమ్‌ఛేంజర్‌కి పాటించరా అంటూ ట్విట్టర్ (ఎక్స్) వేదికగా ప్రశ్నించారు.

**అసలేం జరిగిందంటే..**

రాజమహేంద్రవరంలో శనివారం జరిగిన గేమ్‌ఛేంజర్ ప్రీరిలీజ్ వేడుకలకు హాజరై తిరిగి వెళ్తున్న సమయంలో కాకినాడ జిల్లా గైగోలుపాడుకు చెందిన ఆరవ మణికంఠ(23), తోకాడ చరణ్(22) అనే ఇద్దరు అభిమానులు రోడ్డు ప్రమాదంతో మరణించారు. దీంతో చిత్ర బృందం తరపున చెరో 5 లక్షల పరిహారం ప్రకటించింది. తాజాగా ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కూడా ఈ ఘటనపై దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు జనసేన పార్టీ తరఫున చెరో 5లక్షల చొప్పున ఆర్థిక సాయం ప్రకటించారు.

# విద్యార్థులు ఆంగ్లంలో సంభాషించేలా తయారు చేయాలి

- ప్రతి విద్యార్థిపై శ్రద్ధ వహిస్తూ స్పోకెన్ ఇంగ్లీష్ శిక్షణ అందించాలి
- జిల్లా కలెక్టర్ ముజుముల్లా ఖాన్



**ఖమ్మం, జనవరి 6(నినాదం న్యూస్):** ప్రభుత్వ పాఠశాలల్లో చదివే ప్రతి విద్యార్థి అనర్గళంగా ఆంగ్లంలో సంభాషించేలా తయారుచేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ, ట్రైనీ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ లతో కలిసి కొణిజెర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న వి కెన్ లెర్న్ వర్క్ షాప్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ మాట్లాడుతూ,లి వి కెన్ లెర్న్ కార్యక్రమాన్ని జిల్లాలో ముందస్తుగా 16 పాఠశాలల్లో ప్రారంభించి, తరువాత మరో 18 పాఠశాలలకు విస్తరించడం జరిగిందని, మొత్తం 61 మంది హైస్కూల్ టీచర్స్ కు ఒక రోజు వర్క్ షాప్ లో అవగాహన కల్పించడం జరిగిందని అన్నారు. రోజువారి జీవితంలో మాట్లాడే విధంగా పిల్లలకు స్పోకెన్ ఇంగ్లీష్ నేర్పించడమే లక్ష్యంగా ఉపాధ్యాయులు పని చేయాలని కలెక్టర్ తెలిపారు. విద్యార్థులలో ఆత్మవిశ్వాసం పెంచేందుకు స్పోకెన్ ఇంగ్లీష్ ఉపయోగపడుతుందని అన్నారు. పాఠశాలలను సందర్శించే సమయంలో ఇంగ్లీషులో పరిజ్ఞానం ఉన్నప్పటికీ కొంతమంది విద్యార్థులు మాట్లాడేందుకు భయపడటం, సిగ్గు పడటం గమనించానని, దీనిని తొలగించేలా మనం పని చేయాలని అన్నారు. తరగతి గదిలో బ్యాక్ బెంచ్‌లో కూర్చున్న విద్యార్థులను సైతం భాగస్వామ్యం చేయాలని, దానికి తగిన విధంగా లివి కెన్ లెర్న్‌లి కార్యక్రమాన్ని రూపొందించడం జరిగిందని అన్నారు. స్పోకెన్ ఇంగ్లీష్ తరగతి గదులలో పిల్లలను అధికంగా భాగస్వామ్యం చేయాలని, వివిధ రకాల సందర్భాలను వారికి తెలియజేస్తూ పిల్లలతో అధికంగా మాట్లాడించాలని కలెక్టర్ తెలిపారు. రోజువారి జీవితంలో జరిగే అంశాలను ఆంగ్లంలో తెలిపే విధంగా విద్యార్థులను తయారు చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. పిల్లలకు ఆంగ్లం తెలిస్తే పోటీ ప్రపంచంలో ఇతరులతో కమ్యూనికేట్ చేయడం చాలా సులభం అవుతుందని అన్నారు. మనం చేపట్టే కార్యక్రమం వల్ల విద్యార్థులకు భవిష్యత్తులో ఇంటర్వ్యూలలో చాలా ఉపయోగపడుతుందని, తక్కువ సమయంలో మన గురించి ఇతరులకు తెలిపేందుకు ఈ కార్యక్రమాలు ఉపయోగపడతాయని, ప్రతి విద్యార్థిపై శ్రద్ధ పెట్టాలని కలెక్టర్ తెలిపారు.కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ మాట్లాడుతూ,లి పిల్లలకు స్పోకెన్ ఇంగ్లీష్ నేర్పించేందుకు వీలుగా ఉపాధ్యాయులకు ఒక రోజు వర్క్ షాప్ ద్వారా శిక్షణ అందించడం జరిగిందని, ఇందులో ఉత్సాహంగా ఉపాధ్యాయులు పాల్గొనడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. వర్క్ షాప్ లో తెలుసుకున్న అంశాల గురించి ఫీడ్ బ్యాక్ అందించాలని అదనపు కలెక్టర్ తెలిపారు. పిల్లలకు స్పోకెన్ ఇంగ్లీష్ నేర్పించేందుకు వర్క్ షాప్ లో తెలిపిన పద్ధతులను ఉపయోగించాలని, విద్యార్థుల్లో విశ్వాసం పెంచి ధైర్యంగా ఆంగ్లంలో మాట్లాడేలా ప్రోత్సహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి సోమశేఖర్ శర్మ, ఏ.ఏం.ఓ. రవికుమార్, మండల విద్యాశాఖ అధికారి అబ్రహం, పాఠశాల ప్రధానోపాధ్యాయులు శాంత కుమారి, వి.కే.ఎన్ లెర్న్ వర్క్ షాప్ చీఫ్ మెంటర్స్ ఆస్ర , పవిత్ర దీక్షిత్ , ప్రోగ్రాం జిల్లా కోఆర్డినేటర్ జే. జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక సేవ ఓ వరం

- పిఎస్ఆర్ ట్రస్టు క్యాలెండర్‌ను ఆవిష్కరించిన కలెక్టర్



**ఖమ్మం, జనవరి06(నినాదం న్యూస్):** సామాజిక సేవ ఓ వరం లాంటిదని సామాజిక చైతన్యానికి, అభివృద్ధికి కృషి చేయడం ముఖ్యంగా విద్యాభివృద్ధికి చేయూతనివ్వడం అభినందనీయమని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. పరిశ సీతారత్నం చారిటబుల్ ట్రస్టు రూపొందించిన 2025 సంవత్సర క్యాలెండర్ను స్థానిక కలెక్టరేట్లో కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిశ సీతారత్నం చారిటబుల్ ట్రస్టు పేద, -మధ్యతరగతి విద్యార్థులకు ఆర్థిక సాయం అందిస్తూ చేయూతనివ్వడం అభినందనీయమన్నారు. ట్రస్టు సేవలు మరింత విస్తృత పర్చాలని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శ్రీజ, ట్రైనీ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ, ట్రస్టు వ్యవస్థాపక అధ్యక్షులు పరిశ పుల్లయ్య, కనపర్తి వెంకటేశ్వర్లు, నంబూరి శంకర్రావు, మీడియా ప్రతినిధులు ఏనుగు వెంకటేశ్వరరావు, నలజాల వెంకట్రావు, రాఘవ తదితరులు పాల్గొన్నారు.

### జిల్లా కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో బిజెపి మాజీ ఎంపీ దిష్టిబొమ్మ దగ్ధం



**ఖమ్మం, జనవరి06( నినాదం న్యూస్):** ఢిల్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా బీజేపీ మాజీ ఎంపీ, ఢిల్లీ అసెంబ్లీ కల్కాజీ బీజేపీ అభ్యర్థి రమేష్ బిధూరి ప్రియాంక గాంధీ వాద్రా గారి పై చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ మరియు కాంగ్రెస్ మహిళల ఆధ్వర్యంలో కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ నుండి పాత బస్టాండ్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించి బీజేపీ ఎంపీ, ఢిల్లీ అసెంబ్లీ కల్కాజీ బీజేపీ అభ్యర్థి రమేష్ బిధూరి దిష్టి బొమ్మ దహనం చేశారు..ఈ సందర్భంగా జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, నగర మేయర్ పునుకొల్లు నీరజ మరియు డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహార్ ముక్తార్ లు మాట్లాడుతూ..బీజేపీ నాయకులకు మహిళలంటే చిన్న చూపు చూస్తుందని, ఇప్పటికైనా అనుచిత వాఖ్యలు చేసిన అభ్యర్థి టికెట్‌ను రద్దు చేయాలని రానున్న రోజుల్లో ఇలాంటివి పునరావృతం కాకుండా చూడాలని బీజేపి ప్రభుత్వం మహిళలకు క్షమాపణ చెప్పాలని లేని పక్షంలో ఢిల్లీలో నిరసన కార్యక్రమాలు చేపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో వీరితో పాటు జిల్లా O B C, కిసాన్ కాంగ్రెస్, S C సెల్, సేవాదళ్ అధ్యక్షులు పుచ్చకాయల వీరభద్రం, మొక్కా శేఖర్ గౌడ్, బొడ్డు బొందయ్య, సయ్యద్ గౌస్, కార్పొరేటర్లు మలీదు వేంకటేశ్వర్లు, పల్లెబోయిన భారతి చంద్రం, కన్నం వైష్ణవిప్రసన్న, ఓబీసీ సెల్ ఉపాధ్యక్షులు గజ్జెల్లి వెంకన్న, గజ్జి సూర్యనారాయణ, భవాని, ప్రతిభారెడ్డి, రమాదేవి, జ్యోతి, లక్ష్మి, నాగమణి, నీలవేణి, సుగుణ, ఉమాదేవి, జ్యోష్ణ, సమీరా, రహేమా, వాసిం, గద్దం వెంకటయ్య, మహమూద్, సంపటం నరసింహారావు, నూకారపు వేంకటేశ్వరరావు, బండి నాగేశ్వరరావు, జహీర్ భాయ్, రజి భాయ్, యశ్వంత్, సాయి, సురేష్ నాయక్, జాని, పాషా, మందపల్లి నాగమణి, తూములూరి లక్ష్మి నరసింహరావు, ఏలూరి రవి కుమార్, కిలారి అనిల్ , దొడ్డా ప్రవీణ్, జెర్రిపోతుల అంజనీ కుమార్, బచ్చలికూర నాగరాజు, బోడేపూడి రాజా,పర్వత శ్రీనివాస్ తదితర నాయకులు పాల్గొన్నారు

## మణుగూరులో పోలీస్‌స్టేషన్ ముట్టడించిన బీఆర్ఎస్ కార్యకర్తలు

- రైతు భరోసాను నిరసిస్తూ రోడ్డుపై బైఠాయింపు
- పలువురు కార్యకర్తలు అరెస్టు, విడుదల



**మణుగూరు, జనవరి 6(నినాదం న్యూస్) :** రైతు భరోసా పై ఇచ్చిన మాటను తప్పి రైతులను నిండా ముంచిందని, బి.ఆర్.ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే రేగ కాంతారావు ఆధ్వర్యంలో సోమవారం మణుగూరులో ప్రధాన రహదారిపై నిరసన వ్యక్తం చేస్తూ రోడ్డుపై బైఠాయించారు. కాంగ్రెస్ పార్టీ ఫిర్యాదు మేరకు పోలీసులు కార్యకర్తలను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్కు తరలించారు. ఇది అక్రమ అరెస్టు అంటూ 200 మంది బి ఆర్ ఎస్ పార్టీ కార్యకర్తలు మణుగూరు పోలీస్ స్టేషన్ ను ముట్టడించారు. పోలీస్ స్టేషన్లో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ రైతుల కోసం పోరాడుతుంటే కాంగ్రెస్ పార్టీ రైతుల రక్తం తాగుతుందని వారు ఆరోపించారు. రైతు బాగుండాలని రైతు లకు మెరుగైన రాయితీలు ఇచ్చి ఆదుకోవాలని డిమాండ్ చేస్తున్నామని వారు అన్నారు. ఎన్నికల హామీలు భాగంగా సీఎం రేవంత్ రెడ్డి 7000 ఉన్న రైతుబంధుని 15 వేల రూపాయలు ఇస్తామని నమ్మం పలికి రైతులను మోసం చేసి గద్దెనెక్కటం జరిగిందని వారు ఆరోపించారు. అధికారం చేపట్టిన కాంగ్రెస్ పార్టీ ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ ప్రతిపక్షాలపై కక్ష తీర్చుకుంటూ పోలీస్ కేసులు పెట్టి వేధిస్తుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. రైతు భరోసాను 15 వేల రూపాయలు ఇవ్వాలని ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని వారు డిమాండ్ చేశారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం పోలీసులతో అణగదొక్కే ప్రయత్నాలు చేస్తుందని అక్రమ అరెస్టులు అక్రమ కేసులు బనాయిస్తూ బి ఆర్ ఎస్ పార్టీ కార్యకర్తలను భయాందోళనకు గురిచేస్తుందని వారు ఆరోపించారు. రైతు ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం అని గొప్పలు చెప్పుకునే కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట నిలబెట్టుకోలేదని రైతులను నిండా ముంచిందని వారు ఆరోపించారు. సీఎం రేవంత్ రెడ్డి చేసిన తప్పుకి చెంపలు వేసుకుని రైతులకు క్షమాపణ చెప్పాలని వారు డిమాండ్ చేశారు. ఎన్నికల ముందు మోసపూరితంగా ఇచ్చిన హామీలను కాంగ్రెస్ పార్టీ నిలబెట్టుకోలేకపోతుందని దీనిని నిలదీసినందుకే ప్రతిపక్ష పార్టీలను పోలీసులను ఉపయోగించి అణిచివేసే కార్యక్రమం చేపట్టిందని వారు ఆరోపించారు. ప్రజాస్వామ్య బద్ధంగా పాలక పక్షంలో ఉన్న నాయకులు విధానాలను నిరసిస్తూ ప్రతిపక్ష పార్టీలు ఆందోళన చేయడం రాజ్యాంగబద్ధ మైందని అన్నారు. రాజ్యాంగబద్ధంగా నిరసన వ్యక్తం చేస్తున్న బి ఆర్ ఎస్ పార్టీ కార్యకర్తల చేస్తున్న నిరసన కాంగ్రెస్ పార్టీకి రుచించడం లేదని అందుకే దుర్మార్గ చర్యలకు చేపడుతుందని వారు ఆరోపించారు. ఎన్ని అరెస్టులు చేసినా ఎన్ని కేసులు పెట్టిన రైతుల కోసం వెనక్కి తగ్గేది లేదని వారు రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మోసపూరిత హామీలను ప్రజలు ఇప్పుడిప్పుడే మేల్కొంటున్నారని రాబోయే ఎన్నికల్లో బుద్ధి చెప్పే అవకాశం ఉందని వారు ఆరోపించారు. పరిపాలన చేతగాని రేవంత్ రెడ్డి ప్రతిపక్ష పార్టీలను వేధించడమే పనిగా పెట్టుకున్నారని వారు ఆరోపించారు. ఇంతవరకు ఎన్నికల్లో ఇచ్చిన హామీ లు వృద్ధాప్య పెన్షన్లు ఇంతవరకు పెంచలేదని అలాగే రైతు రుణమాఫీ పేరుతో రైతులను నిలువునా ముంచిందని వారు ఆరోపించారు. ఇప్పుడు రైతుబంధు ఇస్తామని మాట తప్పి నిధులు లేవని తప్పించుకునే ప్రయత్నం చేస్తుందని ప్రభుత్వం రాబోయే ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెప్పే అవకాశం ఉందని వారు ఆరోపించారు.

## పారదర్శకంగా ఓటరు జాబితా..

- ఎలక్టోరల్ రోల్ అబ్జర్వర్ బాల మాయ దేవి
- జిల్లాలో 98.15 శాతం మేర ఓటర్ కార్డులు పంపిణీ పూర్తి



**ఖమ్మం, జనవరి06( నినాదం న్యూస్):** అర్హులైన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పిస్తూ పారదర్శకంగా ఓటరు జాబితా ఉండాలని ఎలెక్టోరల్ రోల్ అబ్జర్వర్ బి. బాల మాయ దేవి అన్నారు. సోమవారం ఖమ్మం కలెక్టరేట్ లో ఓటర్ సవరణ జాబితా 2025 పై ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం, మహబూబాబాద్ జిల్లా అధికారులతో ఎలెక్టోరల్ రోల్ అబ్జర్వర్ బి. బాల మాయ దేవి సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో ఖమ్మం జిల్లా అదనపు కలెక్టర్ లు డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి లు పాల్గొని ఖమ్మం జిల్లాలో ఓటర్ సవరణ జాబితా 2025 పై జిల్లాలో చేపట్టిన చర్యలను వివరించారు. ఓటర్ల తుది జాబితా వివరాలు, జనాభా ఓటర్ల నిష్పత్తి, మహిళలు, పురుషుల ఓటర్ల నిష్పత్తి, డ్రాఫ్ట్ ఓటర్ జాబితా ప్రచురణ తర్వాత వచ్చిన దరఖాస్తులు, వాటి స్థితిగతులు, ఓటర్ కార్డుల డెలివరీ వంటి పలు అంశాలను అసెంబ్లీ సెగ్మెంట్ వారీగా ఎలెక్టోరల్ రోల్ అబ్జర్వర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా లిఎలెక్టోరల్ రోల్ అబ్జర్వర్ మాట్లాడుతూ ఓటర్ల తుది జాబితాను విజయవంతంగా ప్రచురించినందుకు అధికారులు అందరికీ ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. నూతన ఓటర్ల నమోదు కొంత తక్కువగా ఉన్న నేపథ్యంలో ఓటర్ల జాబితా సవరణ సమయంలో మాత్రమే కాకుండా ఇతర సమయాల్లో కూడా స్వీప్ కార్యక్రమాలను నిర్వహించాలని అన్నారు. ప్రతి అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో వచ్చిన దరఖాస్తులను క్రోడీకరించుకోవాలని అన్నారు. గతంలో చనిపోయిన పేర్లు తొలగించకుండా ఉన్నాయని, వాటిని ఈ ఓటర్ జాబితా సవరణ ద్వారా తొలగించారా లేదా వివరాలు ఆరా తీశారు. ప్రభుత్వం నిర్దేశించిన కామన్ డైట్ ప్రకారం పిల్లలకు కూరగాయలు, నాన్ వెజ్ భోజనం అందేలా చూడాలని, బీసీ సంక్షేమ హాస్టల్స్ ను ర్యాండంగా చెక్ చేయాలని అన్నారు. అదనపు కలెక్టర్లు మాట్లాడుతూ జిల్లాలో జనాభా ఓటర్ల నిష్పత్తి 695 ఉందని అన్నారు. నూతన ఓటర్ లకు ఓటరు కార్డులు ముద్రణకు పంపామని, జిల్లాలో 98.15 శాతం మేర ఓటర్ కార్డులు పంపిణీ పూర్తి చేశామని అన్నారు. పంచాయతీరాజ్, మున్సిపల్ శాఖ ద్వారా డెత్ సర్టిఫికెట్ సమాచారం తీసుకుని సంబంధిత కుటుంబ సభ్యులకు సమాచారం అందించి నిబంధనలను పాటిస్తూ చనిపోయిన వారి వివరాలను జాబితా నుంచి తొలగించడం జరిగిందని అదనపు కలెక్టర్ తెలిపారు. ఖమ్మం జిల్లాలో 5 అసెంబ్లీ నియోజకవర్గాలు ఉన్నాయని, వీటికి సంబంధించి మొత్తం 12 లక్షల 30 వేల 572 ఓటర్లతో తుది ఓటర్ జాబితా తయారు చేశామని అదనపు కలెక్టర్ తెలిపారు. డ్రాఫ్ట్ ఓటర్ జాబితా ప్రచురించిన తర్వాత ఖమ్మం జిల్లాలో మొత్తం 8582 నూతన ఓటర్లను జాబితాలో నమోదు చేశామని, అదే సమయంలో చనిపోయిన 1641, ఇతర ప్రాంతాలకు తరలి వెళ్లిన 3472, రిపీటెడ్ వచ్చిన 127 పేర్లను తొలగించడం జరిగిందని అదనపు కలెక్టర్ తెలిపారు. ఖమ్మం జిల్లాలో మొత్తం 27 వేల 225 దివ్యాంగ ఓటర్లు ఉన్నారని, డ్రాఫ్ట్ ఓటర్ జాబితాపై వచ్చిన 21 వేల 549 దరఖాస్తులలో ఇప్పటివరకు 18 వేల 411 దరఖాస్తులను ఆమోదించామని, 3112 దరఖాస్తులు తిరస్కరించడం జరిగిందని అదనపు కలెక్టర్ తెలిపారు. ఖమ్మం జిల్లాలో తుది ఓటర్ జాబితా ప్రచురించిన తర్వాత రాజకీయ పార్టీల ప్రతినిధులకు సాఫ్ట్ కాపీ, హార్డ్ కాపీ అందించామని అదనపు కలెక్టర్ తెలిపారు. అనంతరం మహబూబాబాద్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలకు సంబంధించి అసెంబ్లీ సెగ్మెంట్ వారీగా ఎలెక్టోరల్ రోల్ అబ్జర్వర్ సమీక్షించారు. ఈ సమావేశంలో పి.ఓ. ఐ.టి.డి.ఏ. భద్రాచలం బి. రాహుల్, మూడు జిల్లాల ఈ.ఆర్.ఓలు, ఏ.ఆర్.ఓ లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ యూనియన్ రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్‌గా ప్రసాద్




**ఖమ్మం, జనవరి06(నినాదం న్యూస్):** తెలంగాణ రాష్ట్ర యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ కమిటీ ఎన్నికలు సిద్దిపేటలో 4,5 తేదీలలో జరిగాయి. ఈ మహాసభలలో ఖమ్మంకు చెందిన ఎం. ప్రసాద్‌ను రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ ఎన్నుకోవడం జరిగింది. గతంలో ఖమ్మం డివిజన్ కార్యదర్శిగా , జిల్లా ఉపాధ్యక్షుడిగా, కంపెనీ కార్యదర్శిగా మూడు దఫాలుగా పనిచేసి ప్రస్తుతం రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్‌గా ఎంపికయ్యారు. ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ తన సేవలకు గుర్తింపుగా రాష్ట్ర స్థాయి ఉపాధ్యక్ష పదవికి ఎంపికచేశారన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఉద్యోగులకు హక్కులు కల్పించడంలో విఫలమైన సందర్భాలలో ఆర్టీసీ , ఎల్ఐసి , బిఎస్ఎన్ఎల్ , ఉద్యోగుల పోరాటాలలోను తమ సహకారాన్ని అందజేసినారు. అంతేగాక విద్యుత్ ప్రైవేటీకరణ వ్యతిరేక ఉద్యమంలో, కార్మిక సంక్షేమ కార్యక్రమాలలోనూ, వివిధ స్థాయిలలో అధికారులతో చర్చలు జరపటం లోను సమస్యలు పరిష్కరించడంలోనూ ఇతర యూనియన్ లతో కలిసి ఐక్య పోరాటాలలో ను కీలక పాత్ర పోషిస్తూ , ఎంపీడీసీఎల్ లో ప్రమోషన్లు సాధించటం లోను , ట్రాన్సఫర్స్ ఒక క్రమబద్ధంగా జరపడానికి యాజమాన్యాన్ని ఒప్పించి విజయం సాధించారు . కార్మిక సంక్షేమ పథకాలైన కోటి రూపాయల బీమా , ట్రస్ట్ ఏర్పాటు విషయంలోనూ, ఇన్సూరెన్స్ సంబంధించి అనేక విషయాలలో యాజమాన్యంతో చర్చలు జరిపింది వాటికి అమలకు విశేష కృషి చేసినారు . బాధ్యత పెరిగినది ఎం ప్రసాద్ ప్రస్తుత రాష్ట్రస్థాయి ఉపాధ్యక్ష పదవిలో ఉండటం వల్ల ఇటు ఖమ్మం , వరంగల్ తెలంగాణ వ్యాప్తంగా అనేక ఉద్యమాలు నిర్మించి ఆర్టిజన్ కన్వర్షన్ లోను , పీసు రేటు కార్మికులకు కనీస వేతనాలు ఇప్పించడానికి , విద్యుత్ శాఖలో అందరికీ పెన్షన్ డిమాండ్ తో పాటు రాబోయే రోజులలో కార్మికులను ఉద్యోగులను చైతన్య పరుస్తూ యాజమాన్యాన్ని ప్రభుత్వాన్ని ఒప్పించడానికి కావలసిన కార్యాచరణ ప్రణాళికలు చేయవలసిన బాధ్యత ఉందని , ఈ సమస్యలు పరిష్కారం వరకు తను అవిశ్రాంతంగా పనిచేయవలసి ఉందని తెలియజేశారు . ఈ కమిటీకి ఎంపిక చేసిన రాష్ట్ర కమిటీకి , ఎల్లవేళలా అండదండలుగా ఉంటున్న కార్మిక , ఉద్యోగ , ఉన్నతాధికారులకు నన్ను అభిమానించే ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు.

## మణుగూరు సబ్ డివిజన్లో చలి పులి

- ఏజెన్సీ ప్రాంతాలను కప్పు వేస్తున్న మంచు
- బయటకు వచ్చేందుకు జంకుతున్న జనం



**మణుగూరు, జనవరి 6 (నినాదం న్యూస్) :** గత వారం రోజులుగా మణుగూరు సబ్ డివిజన్ ఏజెన్సీ ప్రాంతాల్లో వాతావరణం లో మార్పు వచ్చింది. డిసెంబర్ 31 వరకు వాతావరణం లో చలి నిలకడగా ఉంది. జనవరి నెల ఆరంభం నుంచి ఒక్కసారిగా వాతావరణం లో తేమ శాతం పెరిగి చలి తీవ్రత పెరిగింది. చలి పులి పంజా విసరడంతో ఏజెన్సీ ప్రాంతాలన్నీ గజగజ వణికి పోతున్నాయి. గత 10 సంవత్సరాల్లో ఇటువంటి చలి తీవ్రతను ఈ ప్రాంతాల్లో చూసి ఉండలేదని స్థానికులు పేర్కొంటున్నారు. ఒక్కసారిగా పెరిగిన చలి పులి పంజా తో ఏజెన్సీ ప్రాంతాలన్నీ మంచుతో కప్పి వేస్తున్నాయి. అటవీ ప్రాంతాల్లో మధ్యాహ్నం 12 గంటల వరకు కూడా ప్రజలు బయటకు వచ్చేందుకు జంకుతున్నారు. మధ్యాహ్నం వేళల్లో కూడా చల్లటి ఈదురు గాలులు రావడంతో ప్రజలు ఉక్కిరిబిక్కిరి అయిపోతున్నారు. ఉష్ణోగ్రతలు 10 నుంచి 9 డిగ్రీలు నమోదు అవుతున్నట్లుసింగరేణి భారామీటర్ ద్వారా సమాచారం రూఢీ అయింది. ఇటువంటి చలి తీవ్రత 15 సంవత్సరాల క్రితమే ఇంతటి చలిగాలులు వీచటం ఏజెన్సీ ప్రాంతాలను గజగజలాడిపోయిన సంఘటనలు మరల ఈ సంవత్సరంలో గుర్తుకు తెస్తున్నాయి. ఇప్పటికే పక్క దేశంలో మరో వైరస్ వ్యాప్తి చెందడంతో దీనికి తోడు చలి తీవ్రత ఎక్కువగా ఉండటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. తీవ్ర చలిగాలులతో ఏజెన్సీ ప్రాంతాల్లో ఇప్పటికే కొన్ని వందల మంది జలుబు దగ్గులతో బాధపడుతుండగా మరో కొత్త వైరస్ ప్రచారంతో ప్రజలు బెంబేలెత్తిపోతున్నారు. గ్రామాల్లో కంటే ఏజెన్సీ ప్రాంతాల్లో చలి తీవ్రత అధికంగా ఉండటంతో వృద్ధులు పిల్లలు పలు రకాల అనారోగ్యానికి గురవుతున్నట్లు సమాచారం. ఏజెన్సీ ప్రాంతాల్లో చలి అధికంగా ఉండటంతో ప్రజలు చలిమంటలు వేసుకొని పనులు మానుకొని మధ్యాహ్నం వరకు వేడి కాసుకుంటున్నారు. ఒకవైపు వైరస్ ప్రభావము మరోవైపు చలి తీవ్రత ఈ రెండిటి వల్ల ఏ ప్రమాదం ముంచుకొస్తుందని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికే చలి తీవ్రత ఎక్కువగా ఉండటంతో స్వెటర్లు తలపాగాలు ధరించి ముఖానికి కూడా మాస్కులు ధరించి ఉపశమనం కలిగించుకుంటున్నారు. ఏజెన్సీ ప్రాంతాల్లో అనేక గ్రామాల్లో బావుల్లో నీళ్లు కూడా గడ్డకట్టుకుపోతున్నట్లు ప్రజలు పేర్కొంటున్నారు.

## ప్రజావాణి దరఖాస్తులను పరిష్కరించాలి

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్



**ఖమ్మం, జనవరి 06 (నినాదం న్యూస్):** ప్రజావాణి దరఖాస్తులను త్వరగా పరిష్కరించి, పెండింగ్ లేకుండా చూడాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ లు డా. పి. శ్రీజ, పి. శ్రీనివాస్ రెడ్డి లతో కలిసి దరఖాస్తులు స్వీకరించారు. సత్తుపల్లి మండలం గంగారం పి.హెచ్.సి. కు చెందిన ఎన్. మారేశ్వరి తాను కాంటిన్జెంట్ వర్కర్ గా పని చేస్తున్నానని, తనకు నెలకు 5 వేల రూపాయల జీతం ఉందని, గత 30 నెలలుగా హెచ్.డి.ఎస్. బడ్జెట్ లేదని వేతనం ఇవ్వడం లేదని, పెండింగ్ వేతనాలు ఇప్పిస్తూ ఫుల్ టైం లేదా పార్ట్ టైం కాంటిన్జెంట్ వర్కర్ గా నియమించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారికి రాస్తూ పరిశీలించి వెంటనే అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. తల్లాడ మండలం కలకొడిమ గ్రామానికి చెందిన ఆదూరి శిరీషా తాను నిరుపేద ఎస్సి కుటుంబానికి చెందిన మహిళ అని, గతంలో ప్రజా పాలనలో ఇందిరమ్మ ఇల్లు కొరకు దరఖాస్తు చేసుకున్నానని, ప్రస్తుతం జరుగుతున్న సర్వేలో తన పేరు రాలేదని, తనకు ఇల్లు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఈఈ హౌసింగ్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. కారేపల్లి మండలానికి చెందిన బాదావత్ రాము ఏన్కూరు మండలం గార్లోడ్డు గ్రామంలోని లక్ష్మీ నరసింహస్వామి టెంపుల్ లో జూనియర్ అసిస్టెంట్ గా పని చేస్తున్న నారాయణరావును పర్వా అనంత రామయ్య ట్రస్ట్ కు చేసిన అక్రమ డిప్యూటేషన్ ను రద్దు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, అదనపు కలెక్టర్ కు రాస్తూ దేవాదాయ శాఖ దగ్గర నుంచి నివేదిక తెప్పించుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో డి.ఆర్.డి.ఓ. సన్యాసయ్య, డి.ఆర్.ఓ. రాజేశ్వరి, కలెక్టరేట్ ఏ.ఓ. అరుణ, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

### మన ఊరు మన బడి అభివృద్ధి పనులపై కలెక్టర్ దృష్టి సారించాలి



**ఆళ్లపల్లి, జనవరి 06 (నినాదం న్యూస్):** మండల పరిధిలోని మర్కోడు ఎంపీపీఎస్ మన ఊరు మనబడి నిలిచిపోయిన అభివృద్ధి పనులు ప్రారంభించాలని హెచ్ఎం రామకృష్ణ సోమవారం ప్రజావాణిలో జిల్లా అధికారులకు దరఖాస్తు అందజేశారు. 2023 ఏప్రిల్ నెలలో తెలంగాణ ప్రభుత్వం మన ఊరు మనబడి ప్రణాళికలో ఈ పాఠశాల ఎంపిక అవ్వడం జరిగిందని, పాఠశాల పనులు ప్రారంభించే క్రమంలో శిథిలావస్థలో ఉన్న పాఠశాలను కూల్చివేశారు. మన ఊరు మనబడి కింద పనులు ప్రారంభించి పిల్లర్ల దశ చేరుకోగానే తెలంగాణ రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలు రావడంతో ఆ పనులు నిలిచిపోయాయని దీంతో గత సంవత్సర కాలంగా పక్కనే ఉన్న మరో శిథిలావస్థలో ఉన్న రెండు పాఠశాల గదిలలో ఒకటి నుండి 5వ తరగతి వరకు సుమారు 90 మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తూ చాలా ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు అలాగే ఈ పాఠశాలకు టాయిలెట్స్, కిచెన్ షెడ్ కూడా లేదని దరఖాస్తు ద్వారా వివరించినట్లు తెలిపారు.

## మృతుల కుటుంబాలకు పరామర్శ..



**మంథని, జనవరి 5 (నినాదం న్యూస్):** ముత్తారం మండలంలో పలు మృతుల కుటుంబాలను రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పరామర్శించారు. ఆదివారం మచ్చుపేట గ్రామంలో సీనియర్ నాయకుడు దుండే రాజేశం ఇటీవల మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను, మైదబండ గ్రామంలో యూత్ కాంగ్రెస్ నాయకుడు బియ్యాని రాజబాబు తండ్రి ఎల్లం అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి చిత్రపటాలకు పూలమాలవేసి నివాళులర్పించారు. మృతికి గల కారణాలను కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. మంత్రి వెంట డీసీసీ ఉపాధ్యక్షుడు చొప్పరి సదానందం, మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ, కిసాన్ సెల్ అధ్యక్షుడు గాదం శ్రీనివాస్, మైనారిటీ సెల్ అధ్యక్షుడు వాజిద్ పాషా, మాజీ సర్పంచులు తుటి రజిత రఫీ, వేల్పురి సంపత్ రావు, సిరికొండ బక్కారావు, తాటిపాముల వకలారాణి శంకర్, యూత్ నాయకుడు బియ్యాని శివకుమార్, తదితరులు పాల్గొన్నారు.

## వయోవృద్ధుల సంరక్షణ చట్టాన్ని
# కఠినంగా అమలు చేయాలి

**-బీసీ విద్యార్థి సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి పచ్చిపాల రామకృష్ణ యాదవ్**



**కోదాడ/మునగాల, జనవరి 5(నినాదం న్యూస్):** వయోవృద్ధుల సంరక్షణ చట్టాన్ని కఠినంగా అమలు చేయాలని బీసీ విద్యార్థి సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి పచ్చిపాల రామకృష్ణ యాదవ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం మునగాలలో ఆయన మాట్లాడు తూ తల్లిదండ్రులను వయోవృద్ధులను తమ కుమారులు కోడళ్ళు సాధకపోవడం వలన బస్టాండ్లో రోడ్ల వెంబడి ఆశ్రమాలలో ఉంటే అనారోగ్యాన్నికి బలై అనాధలుగా చనిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా తల్లి నవ మాసాలు పొత్తికడుపులో మోసి రక్తం చిందించకుంటు బయటపడ్డామని కానీ ఇప్పుడు మనము ఆ అమ్మని వీధిపాలు చేస్తున్నామని అలాగే తండ్రి గుండెల మీద ఆడుకున్న వనం ఈరోజు తండ్రిని ఆశ్రమాలపాలు బస్టాండ్లో పాలు చేస్తున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సమాజంలో మార్పు వచ్చి చట్టబద్ధంగా వచ్చిన వయోవృద్ధుల సంరక్షణ చట్టం ద్వారా ఆర్డీవో ఫిర్యాదు చేస్తే ఆస్తులు తిరిగి ఇవ్వడం భరణం లభిస్తాయని ఇప్పటికైనా తల్లిదండ్రులను వృద్ధులను గౌరవంగా చూడాలని ఆయన అన్నారు .

## కానిస్టేబుల్ శీనును పరామర్శించిన టిపిసిసి డెలిగేట్



**కోదాడ/అనంతగిరి, జనవరి 6(నినాదం న్యూస్):** అనంతగిరి పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న హెడ్ కానిస్టేబుల్ కందికొండ శ్రీను ఇటీవల అనంతగిరి- కోదాడ రహదారి మార్గమధ్యంలో రోడ్డు ప్రమాదానికి గురై తీవ్రంగా గాయపడ్డారు. హైద రాబాద్ పట్టణంలో మెరుగైన చికిత్స పొందుతున్న కందిబండ శీనుని టిపిసిసి డెలిగేట్ లక్ష్మీనారాయణ రెడ్డి ఆసుపత్రిలో సోమవారం పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిని, ప్రమాదం జరిగిన తీరును అడిగి తెలుసుకున్నారు. అనంతగిరి కోదాడ రహదారి మార్గమధ్యంలో యువత ద్విచక్ర వాహనాలను మితిమీరిన వేగంతో డ్రైవ్ చేస్తున్నారని ఇదే విషయమై పోలీసులు సైతం అవగాహన సదస్సులను ఏర్పాటు చేస్తారని తెలిపారు. మైనర్లకు ఎట్టి పరిస్థితుల్లో తల్లిదండ్రులు ద్విచక్ర వాహనాలు ఇవ్వవద్దని ఒకవేళ ఆలా ఇస్తే కేసులు నమోదు చేసేందుకు పోలీసుల సైతం కఠిన చట్టాలను తీసుకువచ్చారని పేర్కొన్నారు. ఆయన వెంట ఎలకా నరేందర్ రెడ్డి ఈనాడు పుల్లయ్య ఉన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులు సత్వరమే పరిష్కరించాలి

**- జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.**

**ములుగు ప్రతినిధి,(నినాదం న్యూస్):** ప్రజావాణి దరఖాస్తులను ఆలస్యం చేయకుండా సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ సి .హెచ్. మహేందర్ జి తో కలిసి ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. కొన్ని దరఖాస్తులను అక్కడికక్కడే పరిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దరఖాస్తులను పెండింగ్ లో ఉంచొద్దని, ప్రజా సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించాలని ఆయా శాఖల అధికారులకు సూచించారు. జిల్లా అధికారులు తప్పనిసరిగా ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణికి హాజరుకావాలని కలెక్టర్ ఆదేశించారు. ఆయా శాఖలకు సంబంధించిన పూర్తి నివేదికలతో రావాలని పేర్కొన్నారు. కాగా ప్రజావాణిలో మొత్తం 49 వినతులు వచ్చాయని అధికారులు తెలిపారు. ఈ సమావేశంలో ఎస్సీ కార్పొరేషన్ ఈడీ తుల రవి, సిపిఓ ప్రకాష్, డిసిఎస్ఓ షా ఫైజల్ హుసేని, డి ఎం డి సి ఎస్ ఓ రాంపతి, డి సి ఓ సర్దార్ సింగ్, ఎల్డి ఎం జయ ప్రకాష్, డి డబ్ల్యూ ఓ శిరీష, ఎలక్ట్రిసిటీ డి ఈ నాగేశ్వరరావు, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చూడాలి

**-మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, సీనియర్ సివిల్ జడ్జి సురేష్**



**కోదాడ, జనవరి 6 (నినాదం న్యూస్):** మెప్మా విభాగంలో పనిచేస్తున్న మహిళలు పట్టణంలో అట్టడుగునా ఉండే పేద ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేయాలని మండలా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ సీనియర్ సివిల్ జడ్జి సురేష్ అన్నారు. సోమవారం కోదాడ పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో మెప్మా సిబ్బందితో ఏర్పాటుచేసిన న్యాయ విజ్ఞాన సదస్సులో వారు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. పేదరికం, నిరక్షరాస్యత నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి అన్నారు. ముఖ్యంగా మహిళలు చట్టాలపై అవగాహన పెంచుకోవాలని సూచించారు. బాల్యవివాహాలు, పిల్లల్ని పనిలో పెట్టుకోవడం, వరకట్న వేధింపులు, గృహహింస వంటి వాటికి దూరంగా ఉండాలన్నారు. పేదలకు న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో ఉచిత న్యాయ సేవలు అందించనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో కోదాడ మున్సిపల్ చైర్మన్ సామినేని ప్రమీల, వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు, బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎస్ ఆర్ కె మూర్తి, కమిషనర్ రమాదేవి న్యాయవాదులు గట్ల నరసింహారావు, అక్కిరాజు యశ్వంత్,అబ్దుల్ రహీం, ఉయ్యాల నరసయ్య, చలం, బండారు రమేష్ బాబు, మంద వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.....

## మున్సిపల్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

- కనీస వేతనం 26 వేల రూపాయలు అందించాలి
- కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలి
- మున్సిపల్ కమిషనర్ కు వినతిపత్రం అందజేత



**కోదాడ, జనవరి 6 (నినాదం న్యూస్):** మున్సిపల్ అవుట్ సోర్సింగ్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ పలువురు కార్మికులు సోమవారం మున్సిపల్ కమిషనర్ రమాదేవిను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కార్మికులు ప్రధాన సమస్యలను వారి దృష్టికి తీసుకువెళ్లారు. పురపాలక సంఘం లో గత చాలా సంవత్సరాలుగా చాలీ, చాలని వేతనాలతో పనిచేస్తున్నామని పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలకు అనుగుణంగా కార్మికుల వేతనాలు పెరగక దుర్భరమైన జీవితం గడుపుతున్నామని తెలిపారు. ప్రభుత్వం కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలన్నారు. కాంట్రాక్టు మరియు ఔట్ సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలని కోరారు. అదేవిధంగా పెండింగ్లో ఉన్న పీఎఫ్ బకాయిలను జమ చేయాలని కోరారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ కార్మికుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమం లో అధ్యక్షులు కొమ్ము. నాగేశ్వరరావు,కార్యదర్శి కుడుముల. గోపి, నాగరాజు ,సురేష్, ధనమ్మ, లింగమ్మ, నాగమణి, కమలమ్మ,సుంకర నాగరాజు, దాసు, వీరేశం తదితరులు పాల్గొన్నారు.

## నెల్వల్ పల్లి పాఠశాలలో అల్పాహారం పంపిణీ



**చింతపల్లి, జనవరి 6 (నినాదం న్యూస్) :** మండలంలోని నెల్వల్పల్లి గ్రామంలో ఉన్న ప్రాథమిక ఉన్నత పాఠశాలలో అల్పాహారం కార్యక్రమాన్ని అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మెన్ అంగిరేకుల శోభ నాగభూషణం సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అల్పాహార పంపిణీ కోసం ఉపాధ్యాయులు ఆర్థిక సహాయం చేయడం పట్ల అభినందించారు. ప్రతిరోజు అల్పాహారం అందించడం జరుగుతుందని ఆమె తెలిపారు.

# ఆపరేషన్ స్మైల్ -XIను విజయవంతం చేయాలి

- చిన్న పిల్లలతో వెట్టిచాకిరి చెపిస్తే క్రిమినల్ కేసులు తప్పవు
- బాలకార్మికులు కనిపిస్తే పోలీస్ వారికి సమాచారం ఇవ్వండి
- జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే



**భూపాలపల్లి, జనవరి 6 (నినాదం న్యూస్):** బాలకార్మిక వ్యవస్థను రూపుమాపడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని జయశంకర్ భూపాలపల్లి ఎస్పి కిరణ్ ఖరే అన్నారు. ఈ నెల 31వ తేదీ వరకు నిర్వహిస్తున్న ఆపరేషన్ స్మైల్ - %శ×% ను ప్రతి ఒక్కరూ అంకిత భావంతో పని చేసి విజయవంతం చేయాలని జిల్లా ఎస్పీ వివిధ డిపార్ట్మెంట్ లకు చెందిన అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో బాల కార్మికుల విముక్తి కోసం ఎస్పీ సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ కిరణ్ ఖరే మాట్లాడుతూ....ఆపరేషన్ స్మైల్ - %శ×% లో పాలుపంచుకొంటున్న ప్రతి ఒక్క అధికారి సమన్వయంతో పక్కా ప్రణాళిక రుపొందించుకోని బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించేలా విధులు నిర్వహించాలన్నారు. ప్రతీ ఒక్కరి జీవితంలో బాల్యం అమూల్యమైనదని దానిని అనుభవించటం ప్రతీ పౌరుని హక్కు అన్నారు. క్షణికావేశంలో కొందరు పిల్లలు తొందరపాటులో చిన్న చిన్న విషయాలకే తల్లి దండ్రులను విడిచి ఇంటికి దూరంగా ఉంటున్నారని,ఇట్టి అవకాశాన్ని ఆసరాగా తీసుకొని కొందరు వారిని ప్రమాదకర పనుల్లో వారితో పనులు చేయిస్తూ వారి జీవితాలతో ఆడుకుంటున్నారని, అలాంటి వారిని గుర్తించి వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ఆదేశించారు. తప్పిపోయిన పిల్లలను వెతికి 'దర్పణ్ ' అప్లికేషన్ ద్వారా వారిని గుర్తించి,చైల్డ్ వెల్ఫేర్ కమిటీ ముందు హాజరు పరచి తిరిగి తల్లి దండ్రుల వద్దకు చేర్చి వారి శోకాన్ని తీర్చాలన్నారు. బిక్షాటన చేస్తున్న వారి గురించి, బాలకార్మికుల గురించి ఎప్పటి కప్పుడు సమాచారం ఇవ్వడానికి చైల్డ్ హెల్ప్ లైన్ కు చెందిన 1098,112 నెంబర్ల గురించి ప్రజల్లో విస్తృత ప్రచారం చేయాలని చెప్పారు. భూపాలపల్లి, కాటారం సబ్ డివిజన్ స్థాయిలో ఒక సబ్-ఇన్స్పెక్టర్ తో పాటుగా, సిబ్బంది, వివిధ డిపార్ట్మెంట్ అధికారులతో నెల రోజుల పాటు ఇదే పనిపై వివిధ ప్రాంతాల్లో పరిశీలించి కుటుంబాలకు దూరంగా ఉంటున్న పిల్లలను గుర్తించాలని అన్నారు. స్కూల్స్ కు వెళ్లకుండా వివిధ కారణాల వల్ల డ్రాపౌట్ అయిన పిల్లల తల్లి దండ్రులకు నచ్చ చెప్పి తిరిగి వారిని పాఠశాలకు పంపే ఏర్పాటు చేసి వారికి కొత్త జీవితాన్ని ఇవ్వాలన్నారు.ఎక్కడైనా బాల కార్మికుల కనిపిస్తే డయల్ 100కు ఫోన్ చేసి లేదా పోలీస్ లకు సమాచారం తెలపాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో భూపాలపల్లి అదనపు ఎస్పీ బోనాల కిషన్, ఇన్చార్జి డిఇఓ లక్ష్మణ్, డిసిపిఓ వెంకట స్వామి, యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు, ఇనస్పెక్టర్ రమేష్, అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ వినోద, వివిధ డిపార్ట్మెంట్ ల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

**ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యం ఇవ్వాలి జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పి కిరణ్ ఖరే**

ప్రజల సమస్యలను పోలీసు అధికారులు చిత్తశుద్ధితో పరిష్కరించాలని, బాధితులకు అండగా ఉంటూ, సమగ్ర విచారణ జరిపి ఫిర్యాదులపై వెంటనే చర్యలు తీసుకోవాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పి కిరణ్ ఖరే అన్నారు. సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో ప్రజాదివాస్ కార్యక్రమం సందర్భంగా వివిధ సమస్యలపై వచ్చిన 16 మంది ఫిర్యాదులను ఎస్పి స్వీకరించారు. బాధితుల నుంచి వచ్చిన ఫిర్యాదులపై సంబంధిత పోలీస్ స్టేషన్ల అధికారులతో ఎస్పి మాట్లాడారు. పోలీసు పరిధిలోని ప్రతి అంశాన్ని పరిష్కరించడంతో పాటు బాధితులకు న్యాయం చేయడంలో సత్వర చర్యలు చేపట్టాలని ఎస్పీ కిరణ్ ఖరే ఆదేశించారు. సివిల్ పంచాయతీలు సాధ్యమైనంత వరకు కోర్టులో పరిష్కరించుకోవాలని ఎస్పి సూచించారు.

# ఆర్థిక అక్షరాస్యతతో పేదరిక నిర్మూలన

**-జిల్లా సీనియర్ సివిల్ జడ్జి, న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి జయరాం రెడ్డి**



**భూపాలపల్లి, జనవరి 6 (నినాదం న్యూస్):** ఆర్థిక అక్షరాస్యతతో పేదరికాన్ని సమూలంగా నిర్మూలించవచ్చునని జిల్లా సీనియర్ సివిల్ జడ్జి, న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె. జయరాంరెడ్డి అన్నారు. న్యాయ సేవాధికార సంస్థ, జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో సోమవారం స్థానిక మండల సమైక్య సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సీనియర్ జడ్జి జయరాం రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్షేమ పథకాల పట్ల అవగాహన కలిగి వున్నప్పుడే పేదరిక నిర్మలన సాధ్యం అవుతుందని అలాగే ఆర్థిక అక్షరాస్యత, ఆర్థిక క్రమశిక్షణ కూడా పేదరికాన్ని పోగొడుతుందని అన్నారు.జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ (డి ఆర్ డి ఏ) ఆధ్వర్యంలో వివిధ రకాల అభివృద్ధి పథకాలు అమలు చేయబడుతున్నాయని, మహిళల ఆర్థిక స్వేచ్ఛ కోసం కూడా పథకాలు ఉన్నాయని, వాటిని సద్వినియోగం చేసుకొని ఎదిగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ జి. ప్రియాంక, డి ఆర్ డి ఏ అడిషనల్ ప్రాజెక్ట్ డైరెక్టర్ గోవిందరావు, డిస్ట్రిక్ట్ ప్రాజెక్ట్ మేనేజర్లు నారాయణ, సోమయ్య , ఎపిఎం రతన్ సింగ్, సి సి లు విజయలక్ష్మి, సంతోష్, అమరేందర్, మండల్ సమాఖ్య, గ్రామ సమాఖ్య సభ్యులు పాల్గొన్నారు.

# రక్త బంధం వద్దన్నా...! రుణ బంధం పొమ్మందా..!!



**భూపాలపల్లి, జనవరి 6 (నినాదం న్యూస్):** రక్త సంబంధం వద్దన్నా... రుణ బంధం పొమ్మందా.. ఆరుగాలం కష్టపడి అవనిని జయిద్దాం అనుకున్న ఆ యువ రైతుకు ఎవుసం కోసం చేసిన అప్పుల బాణాలు జీవితంలో ఓడేలా చేశాయి.. వ్యవసాయం కోసం చేసిన అప్పులకు వడ్డీలు కట్టలేక, రుణాలు ఇచ్చిన వారితో మాటలు పడలేక మనస్థాపం చెందిన ఓ యువ రైతు ఆత్మహత్య చేసుకున్న సంఘటన జయశంకర్ భూపాలపల్లి జిల్లా గ్రామంలో చోటుచేసుకుంది. గ్రామస్తులు పోలీసులు తెలిపిన కథనం ప్రకారం వివరాలు ప్రకారం ఇలా ఉన్నాయి. జిల్లాలోని భూపాలపల్లి మండలం నందిగామ గ్రామానికి చెందిన నీలాల శేఖర్ (29) తన తండ్రి రాజయ్య చిన్న వయసులోనే చనిపోయాడు. ఇక అప్పటినుండి శేఖర్ తన తల్లి, తమ్ముడు రాజుతో కలిసి నందిగామ గ్రామంలోనే ఉంటూ వ్యవసాయాన్ని వృత్తిగా కొనసాగిస్తూ జీవిస్తున్నాడు. ఎప్పటిలాగే ఈ ఏడాది కూడా తనకున్న వ్యవసాయ భూమిలో పత్తి,వరి సాగు చేశాడు. ఈ క్రమంలో పంటకు కావలసిన పెట్టుబడిని గ్రామంలో కొంతమంది వద్ద నుండి అప్పుగా తీసుకువచ్చి సాగు చేశాడు. కానీ శేఖరు అనుకున్న స్థాయిలో దిగుబడి రాకపోవడం, అప్పులు ఇచ్చినవారు పైసలు అడుగుతూ వేధించడంతో శేఖర్ తీవ్ర మనస్థాపానికి గురయ్యాడు. ఈ క్రమంలో ఆదివారం రాత్రి సూసైడ్ నేను రాసి పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. శేఖర్ తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని శేఖర్ మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించి బంధువులకు అప్పగించారు.

**కంటతడి పెట్టిస్తున్న సూసైడ్ నోట్...**

కాగా ఆత్మహత్య చేసుకున్న నీలాల శేఖర్ తాను రాసిన సూసైడ్ నోట్ లో పేర్కొన్న విషయాలు పలువురిని కంటతడి పెట్టిస్తున్నాయి. చేసిన అప్పులు తీర్చలేక, పంటలు సరిగా పండక, పండించిన పంటకు గిట్టుబాటు ధర రాక జీవితంపై విరక్తి పుట్టిందని, అందుకే ఆత్మహత్య చేసుకుంటున్నానని రాయడం గ్రామస్తులను కంటతడి పెట్టించింది.

# తొర్రూర్ సర్కిల్ పోలీస్ స్టేషన్ పై ఏసీబీ దాడులు

- ఐదు లక్షలు డిమాండ్ చేసిన సీఐ జగదీష్
- రెండు లక్షలు తీసుకొని ఇంకో రెండు లక్షలు కోసం బాధితున్ని ఇబ్బందికి గురి చేస్తున్న సీఐ జగదీష్



**వరంగల్ బ్యూరో,(నినాదం న్యూస్):** రేషన్ బియ్యం పాత కేసులో తొర్రూరు సిఐ డబ్బులు తీసుకుంటూ ఏసీబీకి చిక్కిన సంఘటన మహబూబాబాద్ జిల్లా తొర్రూరు లో సోమవారం చేసుకుంది. తొర్రూరు పోలీస్ స్టేషన్లో సర్కిల్ ఇన్స్పెక్టర్ (సీఐ)గా విధులు నిర్వహిస్తున్న కర్రీ జగదీష్ అవినీతి ఆరోపణలతో ఏసీబీకి చిక్కారు. దంతాలపల్లి మండలంలో అక్టోబర్ 2న రేషన్ బియ్యం అక్రమంగా తరలిస్తున్న లారీని పోలీసులు పట్టుకొని ఎఫ్ఐఆర్ బుక్ చేసి సీజ్ చేశారు.అయితే, సీజ్ చేసిన లారీని విడిచిపెట్టేందుకు సీఐ జగదీష్,బియ్యం వ్యాపారితో మొత్తం 5 లక్షలు డిమాండ్ చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి.అయిన వ్యాపారి రెండు లక్షలు అందజేయగా, మిగతా రెండు లక్షల కోసం సీఐ కర్రీ జగదీష్ మరోసారి డిమాండ్ చేశారు. దీంతో విసుగు చెందిన బియ్యం వ్యాపారి తన వద్ద ఉన్న ఫోన్ రికార్డింగ్ ఆధారంగా ఏసీబీ అధికారులను ఆశ్రయించారు. ఫిర్యాదు నేపథ్యంలో ఏసీబీ అధికారులు సోమవారం తొర్రూరు పోలీస్ స్టేషన్లో సీఐ కార్యాలయంలో సోదాలు నిర్వహించారు. సీఐ జగదీష్ అవినీతి ఆరోపణలు నిర్ధారించుకున్న ఏసీబీ అధికారులు సిఐ కర్రీ జగదీష్ పై కేసు నమోదు చేసి, వరంగల్ ఏసీబీ కార్యాలయానికి తరలించారు. కాగా సిఐ జగదీష్ ను అదుపులోకి తీసుకున్నామని ఏసీబీ డిఎస్పి సాంబయ్య తెలిపారు.

# ఘనంగా మదీనా తుల్ ఉలూమ్ మదర్స స్వర్ణోత్సవాలు

- భారీ బహిరంగ సభకు కదం తొక్కిన ఆధ్యాత్మికవేత్తలు
- సమాజంలో నైతిక విలువలు పెంపొందించేందుకు కృషి చేయాలి కోదాడ డీఎస్పీ శ్రీధర్ రెడ్డి



**కోదాడ, జనవరి 6 (నినాదం న్యూస్):** విద్యా సంస్థలు సమాజంలో నైతిక విలువలు పెంపొందించేందుకు కృషి చేయాలని కోదాడ డిఎస్పి శ్రీధర్ రెడ్డి అన్నారు. ఆదివారం రాత్రి కోదాడ పట్టణ పరిధిలోని దుర్గాపురంలో మదీనా తుల్ ఉలూం మదర్స స్వర్ణోత్సవాల సందర్భంగా నిర్వహించిన భారీ బహిరంగ సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. విద్యార్థుల్లో బాల్యం నుండే విజ్ఞానంతో పాటు సమాజం పై అవగాహన కల్పించాలన్నారు. మదీనా తుల్.. ఉలూమ్ మదర్స చక్కని నడవడికతో కూడిన ఆధ్యాత్మిక సామాజిక విద్యను అందించి ఉభయ రాష్ట్రాల్లో పేరు ప్రఖ్యాతలు పొందడం కోదాడకే గర్వకారణం అన్నారు. గత 50 ఏళ్లుగా మదర్ స ను స్థాపించి ఉచిత వసతితో విద్యను అందిస్తున్న పాఠశాల వ్యవస్థాపకులు అబ్దుల్ ఖాద్రి రాషాదీ, మౌలానా అహ్మద్ నద్వి లు అభినందనీయులన్నారు. మరో ముఖ్య అతిథి ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ లా నంబర్ మౌలానా అబూ తాలిబ్ రహమానీ మాట్లాడుతూ కోదాడలో గత 50 ఏళ్లుగా ఆధ్యాత్మిక సామాజిక విద్యను అందిస్తూ విరాజిల్లుతున్న మదర్స ఆధ్యాత్మిక సామాజిక చైతన్యానికి పునాదిగా నిలిచిందని కొనియాడారు. సమాజంలో ధర్మరక్షణ ఆధ్యాత్మిక విద్యాసంస్థలతోనే జరుగుతుందన్నారు. లోక కళ్యాణం కోసం ఆధ్యాత్మిక సంస్థలు విద్యార్థుల్లో నైతిక విలువలను పెంపొందించి పరిపూర్ణమైన వ్యక్తులుగా తయారు చేయాలన్నారు. జాతీయ సమైక్యతను కాపాడేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి అన్నారు మదర్సాలో గత 50 ఏళ్లుగా వందలాది మంది విద్యార్థులు హఫీజ్ కోర్సులు పూర్తి చేయడం అభినందనీయమన్నారుమదర్సాలో విద్య పూర్తి చేసిన విద్యార్థులు మదర్సా యొక్క ఔన్నత్యాన్ని కాపాడాలన్నారు. ఈ సందర్భంగా ఖురాన్ లోని సమాజ హిత అంశాలను ఆయన ప్రస్తావించారు గత రెండు రోజులుగా అంగరంగ వైభవంగా జరుగుతున్న స్వర్ణోత్సవాలకు ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ముస్లింలు, పూర్వ విద్యార్థులు భారీగా తరలివచ్చారు. మదర్సా మైదానం మొత్తం జనంతో కిటకిటలాడింది అర్ధరాత్రి వరకు ఆధ్యాత్మిక ప్రసంగాలు అల్లాను కీర్తిస్తూ పాడిన స్తోత్రాలు సబికుల్లో ఉత్సాహాన్ని రేకెత్తించాయి నిర్వాహకులు అహ్మద్ మౌలానా నదివి మాట్లాడుతూ మదర్సా స్వర్ణోత్సవాలు కోదాడలో చారిత్రాత్మకంగా నిలిచిపోతాయి అన్నారు. ఈ సందర్భంగా వందలాది మందికి అన్నదానం నిర్వహించారు

## గౌడ సంక్షేమానికి కృషి చేస్తా

**-గౌడ ఉద్యోగ సంక్షేమ సంఘం అధ్యక్షులు మండవ ఉపేందర్**



**కోదాడ, జనవరి 6 (నినాదం న్యూస్):** గౌడ సంక్షేమానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని నూతనంగా ఎన్నికైన గౌడ ఉద్యోగ సంక్షేమ సంఘం కోదాడ డివిజన్ అధ్యక్షులు మండవ ఉపేంద్ర అన్నారు. కోదాడలో జరిగిన జనరల్ బాడీ సమావేశంలో ఈ ఎన్నిక జరిగినట్లు ఆయన పేర్కొన్నారు. నాపై నమ్మకం ఉంచి నన్ను డివిజన్ కమిటీకి అధ్యక్షుడిగా ఎన్నుకున్నందుకు ప్రతి ఒక్కరికి ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఉద్యోగుల సంఘం పక్షాన అదే విధంగా కుల సంఘం పక్షాన నిరంతరం పోరాటం చేస్తానన్నారు. ప్రభుత్వం నుండి ఉండేటటువంటి సంక్షేమ పథకాలు గౌడ కులస్తులకు అందించాలని ఆ దిశగా ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తామన్నారు. నూతనంగా గౌడ ఉద్యోగ సంక్షేమ సంఘం డివిజన్ అధ్యక్షులుగా ఎన్నికైనందును తోటి ఉద్యోగ మిత్రులు గౌడ కుల సంఘం నాయకులు ఘనంగా ఆయన సత్కరించారు. అదేవిధంగా గౌడ సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులుగా ఎన్నికైన బెల్లంకొండ గోవర్ధన్ అభినందించారు. ప్రధాన కార్యదర్శిగా కోదాడ పట్టణం శ్రీనగర్ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు కొండ శ్రీనివాసరావు ఎంపికయ్యారని తెలియజేశారు. ఈ సందర్భంగా పలువురు గౌడ ఉద్యోగులు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు ఎన్నికైన టువంటి అభ్యర్థులను అభినందిస్తూ హర్షం వ్యక్తం చేశారు.


## ట్రాఫిక్ నిబంధనలపై
## అవగాహన కలిగి ఉండాలి



**చౌటుప్పల్, జనవరి 6(నినాదం న్యూస్) :** విద్యార్థులు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన పెంచుకోవాలని అపుడే భవిష్యత్‌లో ప్రమాదాలు తగ్గడానికి ఆస్కారం ఉంటుందని ట్రాఫిక్ ఎస్ఐ యాదయ్య అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని ట్రినిటీ హైస్కూల్లో సోమవారం పదవ తరగతి విద్యార్థి విద్యార్థులకు ట్రాఫిక్ అవగాహన సదస్సు ఏర్పాటు చేసి విద్యార్థులకు ట్రాఫిక్ నియమ నిబంధన గురించి వివరించారు. మైనర్లు బైక్ రైడ్ చేయవద్దని అన్నారు అలాగే ట్రాఫిక్ సిగ్నల్స్ ను విధిగా పాటించాలని రాంగ్ రూట్లో డ్రైవింగ్ చేయరాదు అని చెప్పారు.విద్యార్థులకు మీ తల్లిదండ్రులు మీ పుట్టినరోజు సందర్భంగా మీకు కేక్ కట్ చేయిస్తారు అలాగే నూతన వస్త్రాలు తెస్తారు మీరు మీ డాడీ కి మీ బర్త్ డే గిఫ్ట్ గా హెల్మెట్ కొని ఇవ్వాలని చెప్పారు అలాగే కార్లో డ్రైవింగ్ చేస్తున్నప్పుడు విధిగా సీట్ బెల్ట్ ధరించాలని చెప్పారు ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఏఎస్ఐ వై రామ్ రెడ్డి హెడ్ కానిస్టేబుల్ డి జైపాల్ రెడ్డి కానిస్టేబుల్ వెంకటేష్ ట్రినిటీ స్కూల్ చైర్మన్ కే వి బి కృష్ణారావు డైరెక్టర్ కం ప్రిన్సిపాల్ మంజుల మరియు ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## చెరువులు ఆక్రమణకు గురికాకుండా చూడాలి

**-ఆదివాసి ప్రజాసంఘాల జేఏసీ డిమాండ్**



**మంగపేట, జనవరి 06 (నినాదం న్యూస్) :** మంగపేట మండలంలోని చెరువులు,కుంటలు ఆక్రమణకు గురి కాకుండా చూడాలని ఆదివాసి ప్రజా సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ మండల అధ్యక్షుడు పోలెబోయిన ఆదినారాయణ డిమాండ్ చేశారు. మంగపేట మండలంలోని 23 రెవెన్యూ గ్రామాల పరిధిలో ఉన్న 150 చెరువులు, కుంటలను కాపాడాలని ఆదివాసి ప్రజా సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం మంగపేట తహసిల్దార్ తోట రవీందర్ కు వినతిపత్రం ఇచ్చారు. మంగపేట మండలంలో ఏఏ చెరువులు, ఏఏ కుంటలు ఆక్రమణకు గురయ్యాయి అనే విషయాలను తహసిల్దార్ వివరించినట్లు పోలెబోయిన ఆదినారాయణ తెలిపారు.

## మంత్రి దృష్టికి అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలు



**అల్వాల్, జనవరి 6(నినాదం న్యూస్):** తెలంగాణ రాష్ట్రమంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని బంజారాహిల్స్ లో మినిస్టర్ కౌటర్స్‌లో కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు మంత్రి దుష్టికి అవుట్ సోర్సింగ్ ఉద్యోగ సమస్య మంత్రి దృష్టికి తీసుకెళ్లామన్నారు. ముఖ్యంగా ఏజెనిసి ఎవస్థ ఎత్తి వేసి డైరెక్ట్ జిహెచ్ఎంసి కార్పొరేషన్ ద్వారా జీతాలు చెల్లించాలని గెటర్ హైదరాబాద్ మెట్రో సిటీ కాబట్టి ఖర్చులు చాలా ఉంటాయి కాబట్టి జీతాలు పెంచాలి కోరినట్లు వార్తలు. ఈ కార్యక్రమంలో ఆల్వాల్ అవుట్ సోర్సింగ్ అధ్యక్షులు వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో కలువడం జరిగింది ఇందులో ట్రాన్స్పోర్ట్ విభాగం నుండి నగేష్, మల్లేష్, మహేష్, పాల్గొన్నారు.

## కాలనీలలో కార్పొరేటర్ పాదయాత్ర



**అల్వాల్, జనవరి 6 (నినాదం న్యూస్):** గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని అన్ని కాలనీలలో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నామని గౌతమ్ నగర్ డివిజన్ కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్ అన్నారు, సోమవారం డివిజన్ పరిధిలోని వాణీ నగర్ తదితర ప్రాంతాలలో ఆమె పాదయాత్ర నిర్వహించారు, ఈ సందర్భంగా వాణీనగర్‌లో డ్రైనేజీ, రోడ్లు, మంచినీటి సమస్య తోపాటు మౌలిక వసతుల కల్పనని కృషి చేస్తానని హామీ ఇచ్చారు, ఈ కార్యక్రమంలో నాయకులు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఆపదలో ఉన్న నిరుపేద ప్రజలకు అండగా కాంగ్రెస్ పార్టీ

- ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి



**కుత్బుల్లాపూర్, జనవరి 6 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో 128 డివిజన్ చింతల్ వాసులు కె నర్సమ్మ గత కొన్నిరోజులుగా అనారోగ్యంతో బాధపడుతు నిమ్స్ ఆస్పత్రిలో లో చికిత్స పొందుటకు ఆర్థిక స్థోమత లేదు. పార్టీ నేతల ద్వారా విషయం తెలుసుకున్న కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి వెంటనే స్పందించి రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ద్వారా బాధితుడికి శస్త్ర చికిత్స నిమిత్తం రూ. 2 లక్షల రూపాయల సీఎం సహాయనిధి – ఎల్వోసీని మంజూరు చేయించారు. బాధితురాలు కుటుంబ సభ్యులు ముఖ్యమంత్రి సహాయనిధి పథకం ఎల్ఓసి పత్రాలను కొలను హనుమంత రెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు గడ్డం రాజేందర్ రెడ్డి, కోమటిరెడ్డి లక్ష్మి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలతో విద్యార్థులలో పోటీతత్వం పెంపు

- మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్
- ఇందిరాగాంధీ మెమోరియల్ మండల్ లెవెల్ క్రీడాపోటీలు ప్రారంభం



**కుత్బుల్లాపూర్, జనవరి 6 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజవర్గం పరిధిలోని చింతల్ హెచ్ఎంటి మైదానంలో ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి గొల్ల జాన్ ఆధ్వర్యంలో నిర్వహించిన అండర్-17, అండర్-14 మండల స్థాయి కోకో- కబడ్డీ పోటీలను మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ వశిష్ట విద్యాలయం, నార్త్ సిటీ హై స్కూల్ ఇరు జట్ల మధ్య టాస్ గెలిచిన జట్టును అభినందించారు.అనంతరం కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ క్రీడా పోటీల ద్వారా విద్యార్థులలో పోటీ తత్వంతో పాటు శారీరక దృఢత్వం, మానసికోలాసం, ఉత్సాహం పెరుగుతుందన్నారు. ఈ పోటీ సమాజంలో ప్రతి సమస్యను ఎదుర్కొనే ధైర్యం కలుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ యు ఐ మాజీ ప్రధాన కార్యదర్శి గొల్ల జాన్, ఎన్ ఎస్ యు ఐ నాయకులు,యువజన నాయకులు, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

## నేరస్తునికి రెండు సంవత్సరాలు జైలు

**కొడంగల్, జనవరి 06 (నినాదం న్యూస్):** 8 సంవత్సరాల క్రితం జరిగిన దొంగతనం కేసులో నేరస్తుడికి రెండు సంవత్సరాలు జైలు శిక్ష విధిస్తూ కోడంగల్ కోర్టు న్యాయమూర్తి బి. శ్రీరామ్ తీర్పు వెలువరించారు, 8 సంవత్సరాల క్రితం జరిగిన దొంగతనం కేసులో నేరస్తునికి రెండు సంవత్సరాలు జైలు శిక్షతోపాటు , 500 రూపాయల జరిమానా విధించినట్లు కొడంగల్ కోర్టు న్యాయమూర్తి శ్రీరామ్ సోమవారం తీర్పు వెల్లడించినట్లు కొడంగల్ ఎస్సై జివి. సత్యనారాయణ తెలిపారు. మండలంలోని హస్నాబాద్ గ్రామానికి చెందిన బోయినపల్లి మొగలప్ప అనే వ్యక్తి ఇంట్లో 2016 ఆగస్టు లో కొడంగల్ కు వెళ్ళగా మొగులయ్య అత్త అయినటువంటి బోయిన కళావతి హస్నాబాద్ గ్రామంలో తలుపు దగ్గర వేసి లేచి చూసేసరికి ఇంట్లో ఎవరో గుర్తు తెలియని దొంగలు ప్రవేశించి బుట్టలో పెట్టినటువంటి రెండు కడియాలు 30 తులాలు ఎత్తుకొని వెళ్లినట్లు తెలుపగా నేను వెంటనే హస్నాబాద్ మా ఇంటికి వెళ్లి చూడగా ఇంటి తలుపులు తెరుచుకొని ఉన్నాయి అక్కడే చూసేసరికి రెండు కాళ్ళ కడియాలు కనబడలేదు అని తెలుసుకొని చుట్టుపక్కల విచారించగా గుండ్లకుంట నరసమ్మ బచ్చనుల రాములు ద్వారా తెలిసినది కుదురుమళ్ళ గ్రామానికి చెందిన పంతులు మల్లేష్ అనే వ్యక్తి మీ ఇంటి ముందు నుంచి పారిపోయినట్లు తెలిపారు. దొంగతనం గురించి ఫిర్యాదు చేయగా కడియాల విలువ 6000 రూపాయలు ఉంటుందని ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి విచారణ దర్యాప్తు చేసి నేరాభియోగపత్రము దాఖలు చేయగా కోర్టు కేసు విచారణ తర్వాత నేడు మెజిస్ట్రేట్ ముద్దాయికి రెండు సంవత్సరాల జైలు శిక్ష , 500 రూపాయలు జరిమానా విధించడం జరిగిందని కొడంగల్ ఎస్సై జివి. సత్యనారాయణ తెలిపారు.

# ప్రజా సమస్యలు ప్రణాళిక బద్ధంగా పరిష్కరించేందుకు కృషి చేస్తా..

- ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి
- ప్రజా సమస్యలు ప్రణాళిక బద్ధంగా సకాలంలో పరిష్కరించేందుకు వికాస్ నీతి యాప్ ఆవిష్కరణ



**అల్వాల్, జనవరి 6 (నినాదం న్యూస్):** ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి బోయిన్పల్లి లోనే క్యాంపు కార్యాలయంలో సోమవారం మీడియా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ మల్కాజిగిరి నియోజకవర్గంలో అంటేనే సమస్యల వలయంగా ఉన్న సమయంలో తాను ఎమ్మెల్యే గా ఎన్నికయ్యానని అన్నారు. ఒక్కొక్కటిగా ప్రతి సమస్యను ఉన్నతాదికారులు, సంబంధిత మంత్రులు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లానని శాసనసభలో గిగ్ అండ్ ప్లాట్ ఫామ్ వర్కర్స్ సమస్య.తాను ప్రస్తావించగాపరిష్కారం అయ్యిందని, నార్త్ హైదరాబాద్ ప్రజలకుకు మెట్రో రైల్ ఆవశ్యకతనుప్రస్తావిస్తే ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించి డి.పి.ఆర్. లు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారన అన్నారు. పేద బ్రాహ్మణ విద్యార్థుల ఓవర్సీస్ స్కాలర్షిప్ పంపిణీలో అధికారులు అలస్యం ప్రదర్శిస్తున్నారని ప్రస్తావించిన వెంటనే బ్రాహ్మణ పరిషత్ కు వైస్ చైర్ పర్సన్ గా శ్రీమతి శైలజ రామయ్యర్ ను నియమించారన్నారు.రేషన్ డీలర్ల సమస్యలను పరిష్కరించాలని అసెంబ్లీ సాక్షిగా గళం వినిస్తే సంబంధిత మంత్రి సానుకూలంగా స్పందించారని,త్వరలోనే సమస్యకు పరిష్కారం లభిస్తుందని, వక్ఫ్ బోర్డు తీసుకున్న నిర్ణయంతో పేద ప్రజలు కష్టపడి కొనుకున్న ఆస్తుల పై హక్కును కోల్పోతారని ప్రస్తావించగా సానుకూలంగా స్పందించిన ప్రభుత్వం త్వరలోనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారన్నారు. అదేవిధంగా తనకు ఎన్నికల ప్రచార సమయంలో ప్రజలు తన దృష్టికి తెచ్చిన ప్రధాన సమస్య అయిన ట్రాఫిక్ సమస్య పరిష్కారం కోసం రైల్వే టోల్ గేట్‌ల వద్ద ఆర్. యూ.బి.లు నిర్మించాలనే దృఢ సంకల్పంతో ఏడాదికాలంగా పక్కా ప్రణాళికతో అవసరమైన అన్ని అనుమతులు సంబంధిత శాఖల నుండి తీసుకురావడంతో సక్సెస్ అయ్యానని, అదే విధంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల అభివృద్ధి చేశానని, ప్రభుత్వ భూములు కబ్జా నుండి కాపాడేందుకు విశేషాంగ కృషి చేస్తున్నానని, మల్కాజిగిరి నియోజకవర్గంలో ఫైర్ స్టేషన్ మరియు అల్వాల్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం త్వరలోనే ఏర్పాటు చేస్తున్నందుకు గర్వంగా ఉన్నదని అన్నారు, ఇటీవల 8 కోట్ల రూపాయలను విద్యుత్ సంబంధిత సమస్యలు అనగా అదనపు సబ్ స్టేషన్ , కొత్తగా 100 ట్రాన్స్ఫార్మర్లు, 22 కిలోమీటర్ ల మేరకు త్రీ ఫేస్ వైరింగ్ మార్పిడి, గౌతమ్ నగర్ మల్కాజిగిరి ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ పరిధిలోని ప్రజల దాహార్తి తీర్చేందుకు మహీంద్రా హిల్స్ లో భారీ 5ఎంఎల్ రిజర్వాయర్ నిర్మానికి విశేష కృషి చేసి సాధించుకున్నాం. తనదృష్టికి వచ్చిన ప్రతి సమస్య పై లోతుగా అధ్యయనం చేస్తూ పరిష్కారం కోసం కృషి చేస్తున్నానని. మచ్చ బొల్లారం డివిజన్ పరిధిలోని ఏడు కాలనీల సమస్య పై పోరాటం చేస్తున్నానని, తుర్కపల్లి గ్రామాన్ని వరద ముంపు నుండి కాపాడేందుకు ఆర్మీ మరియు బల్దియా అధికారులతో సమీక్ష నిర్వహించామని త్వరలో పరిష్కారం లభిస్తుందని, ప్రభుత్వం ప్రకటించిన ఇందిరమ్మ ఇళ్ళల్లో రేషన్ కార్డుల పంపిణి లో కూడా నిజమైన లబ్ధిదారులను గుర్తించి న్యాయం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకుడు రావుల అంజయ్య, కార్పొరేటర్లు శాంతి శ్రీనివాసరెడ్డి, సబిత అనిల్ కిషోర్, రాము యాదవ్, మాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్, డోలి రమేష్, పార్టీ సీనియర్ నాయకులు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సీసీ రోడ్లు నాణ్యత పాటిస్తూ సకాలంలో పూర్తి చేయాలి

- కొలను హనుమంత రెడ్డి



**కుత్బుల్లాపూర్, జనవరి 6 (నినాదం న్యూస్):** ప్రజల సౌకర్యార్థం ప్రభుత్వం చేపట్టిన సిసి రోడ్డు పనులను నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ సకాలంలో పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని కుత్బుల్లాపూర్ నియోజక కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలను హనుమంత రెడ్డి అధికారులు, గుత్తే దారకు సూచించారు.ప్రజాపాలన ప్రభుత్వంలో భాగంగా నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ రాజీవ్ గాంధీ నగర్ లో సుమారు కోటి రూపాయల వ్యయంతో చేపట్టిన నూతన సి.సి రోడ్ పనులను కొలన్ హన్మంత్ రెడ్డి అధికారులు, పార్టీ శ్రేణులతో కలిసి పరిశీలించారు. పనులు జరుగుతున్న తీరును మున్సిపల్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిబంధనల ప్రకారం విస్తరణ పనులను వేగవంతం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. రాజీవ్ గాంధీనగర్ బస్తి వాసులు, వివిధ కాలనీ ప్రజలు ఆనందం వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి, %చీవీజ% అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ కొలన్ క్రిష్ణా రెడ్డి, సాయి రాజ్, కొలన్ జీవన్ రెడ్డి, విష్ణు, కొలన్ బాల్ రెడ్డి, శరత్, మహేందర్, శ్రీనివాస్ గౌడ్, కాలనీ వాసులు, అధికారులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలు పరిష్కరించకుండా నిర్లక్ష్యం చేస్తే అధికారులపై చర్యలు తప్పవు

- ప్రజావాణిలో నీటి సమస్యలపై అధికారులను నిలదీసిన మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్



**కుత్బుల్లాపూర్, జనవరి 6 (నినాదం న్యూస్):** కత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని వాటర్ వర్క్స్ కార్యాలయంలో జరిగిన ప్రజావాణిలో కూన శ్రీశైలం గౌడ్ పాల్గొని ఆదర్శనగర్, దేవభూమి నగర్, మెట్కాన్ గూడ, శారదా కాలనీ, కెకెఎమ్ నగర్, రాజీవ్ గాంధీనగర్, కళావతి నగర్, శ్రీవేను ఎంక్లవ్, చింతల్, సూరారం కాలనీ, జగద్గిరిగుట్టలో నీటి సరఫరా సక్రమంగా సాగడం లేదని మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ ఫిర్యాదు చేశారు. ప్రజలకు సరిపడే త్రాగు నీరు అందడం లేదని నీటి సరఫరా సమస్యలపై జనరల్ మేనేజర్ అశోక్, ఇతర అధికారుల దృష్టికి ఆయన తీసుకెళ్లారు.ఈ సందర్బంగా కూనా శ్రీశైలం గౌడ్ అధికారులను నిలదీసి ప్రజలకు మంచినీటి సమస్య రాకుండా చూడాలన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజా పాలన ప్రజల సంక్షేమం కోసమే అన్నారు.ప్రజావాణిలో వచ్చిన సమస్య పరిష్కరించే ప్రయత్నం చేసి ప్రజలకు అందుబాటులో ఉండాల్సిన విధానం అధికారులు మర్చిపోయి ఈ ప్రభుత్వాన్ని అప్రదిష్టపాలు చేయాలనీ చూస్తే సహించేది లేదని హెచ్చరించారు .మళ్లీ ఈ విధంగా చేస్తే ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి అధికారులపై తగిన చర్యలు తీసుకుంటామని మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ హెచ్ఎండబ్ల్యూఎస్ఎస్బి అధికారుల తీరుపై మండిపడ్డారు.

## లయన్స్ క్లబ్ ఉత్తమ జిల్లా అధ్యక్షుడి అవార్డు అందుకున్న మాటేటి



- తను చేసిన సేవలకు గుర్తింపుగా ఈ అవార్డు లైన్స్‌క్లబ్ అధ్యక్షుడు మాటేటి సంజీవ్ కుమార్

**సుల్తానాబాద్, జనవరి 06 (నినాదం న్యూస్):** తాను చేసిన సేవలకు గుర్తింపుగా లైన్స్ క్లబ్ జిల్లా అధ్యక్షుడి అవార్డు లభించిందని సుల్తానాబాద్ లై న్స్ క్లబ్ అధ్యక్షుడు మాటేటి సంజీవ్ కుమార్ సం తోషం వ్యక్తం చేశారు.ఈ మేరకు లయన్స్ ఇంటర్నే షనల్ రీజియన్ క్లబ్ ఆధ్వర్యంలోజరిగిన అవార్డు ప్రధానోత్సవ కార్యక్రమంలోలయన్ ప్రొఫెసర్ వేణు గోపాల్ రెడ్డి వైస్ఛాన్సలర్ కాకతీయ,పాలమూరు యూనివర్సిటీ చేతులమీదుగాసుల్తానాబాద్ మం దల కేంద్రానికి చెందిన లయన్స్ క్లబ్ అధ్యక్షులు మాటేటి సంజీవ్ కుమార్ ఉత్తమజిల్లా అధ్యక్షుడి అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లయన్స్ క్లబ్ సేవలు అందించడంలో ముందు వరుసలో ఉందన్నారు. అలాగే అవార్డు అందుకోవడం ఆనందంగా ఉందని, భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించేందుకు ఉత్సాహం ఇచ్చిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జూలూరి అశోక్, ఆడెపు సదానందం, జూ పల్లి తిరుమల్ రావు, ఎరబల్లి సుధీర్ రావు, పల్లా అనిల్, నోముల వేణు గోపాల్, నరేందర్, కోడూరి సతీష్, కోడూరి వెంకటేశం, సతీష్, దాసరి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులను పూర్తిగా పరిష్కరించాలి

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష



**పెద్దపల్లి, జనవరి 06 (నినాదం న్యూస్):** ప్రజావాణి దరఖాస్తులను పూర్తిగా పరిష్కరించి,పెండింగ్ లేకుండా చూడాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ.హర్ష సంబధిత అధికారులను ఆదేశించారు.సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా జిల్లా కలెక్టర్ అదనపు కలెక్టర్ డి.వేణుతో కలిసి దరఖాస్తులు స్వీకరించారు. స్వీకరించిన వినతులను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## కైసర్‌నగర్ మౌలిక సదుపాయాలపై ప్రతినిధుల పోరాటం


- రోడ్లు, డ్రైనేజ్, ఇతర సమస్యలు పరిష్కరించాలని ప్రజావాణిలో ఫిర్యాదు



**కుత్బుల్లాపూర్, జనవరి 6 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం డివిజన్ కైసర్‌నగర్ ప్రాంతంలో నెలకొన్న ప్రజా సమస్యలపై ఆకుల సతీష్ తో పాటు ప్రజలు మౌలిక సదుపాయాల లోపంతో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అకుల సతీష్, వారి సహచర నేతలు రోడ్లు, డ్రైనేజ్, నీటి సరఫరా, గ్రేవ్‌యార్డు, వీధి దీపాలు ఏర్పాటు, నాణ్యమైన విద్యుత్ సరఫరా వంటి సమస్యలపై ప్రజావాణి వేదికలో గళం వినిపించారు. ప్రధాన సమస్యలు రోడ్ల పరిస్థితి. కైసర్ నగర్‌లో ప్రస్తుత రోడ్లు గుంతలతో నిండిపోవడంతో, వాహనదారులు, ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కొత్త దారుల నిర్మాణం, పాత రోడ్ల మరమ్మతు కోసం తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. డ్రైనేజ్ వ్యవస్థ అపరిష్కృతంగా ఉండటంతో, వర్షాకాలంలో నీటి నిల్వలు పెరిగి కాలుష్యం ఏర్పడుతుంది. దానికి తోడు డ్రైనేజ్ పైపుల మరమ్మతులు, విస్తరణ అవసరమని సూచించారు. గ్రేవ్‌యార్డు అభివృద్ధి.. కైసర్ నగర్ లో నివసిస్తున్న ప్రజల అవసరాలకు తగ్గట్టుగా గ్రేవియార్డ స్థలాన్ని అభివృద్ధి చేసి, అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు.

## కడ్తాల్ తహసీల్దార్‌కు వినతి

- మాయమాటలు మానుకోని ఇచ్చిన మాటపై నిలబడాలని రేవంత్ సర్కార్‌కు దశరథ్‌నాయక్ సూటి ప్రశ్న



**మహేశ్వరం, జనవరి 6 (నినాదం న్యూస్):** మాయ మాటలు చెప్పి తెలంగాణలో అధికారంలోకి వచ్చిన రేవంత్ సర్కార్ రైతులను మరోసారి మోసం చేసిందని లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు, కడ్తాల్ జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్ మండిపడ్డారు. కెసిఆర్ ప్రభుత్వం ఇస్తున్న ఎకరానికి పదివేలు కాకుండా ఎకరానికి 15000 ఇస్తానని రైతులను మోసం చేసి ఈ రోజు కేసీఆర్ ఇస్తున్న 10000 రూపాయలు కూడా ఇవ్వట్లేదని ఫైర్ అయ్యారు. ఆరు గ్యారెంటీల పేరుతో 60 అబద్ధాలు చెప్పి అధికారంలోకి వచ్చి తెలంగాణలో ఏ ఒక్క వర్గానికి రేవంత్ సర్కార్ న్యాయం చేయట్లేదని మండిపడ్డారు. హామీ ఇచ్చిన విధంగా తెలంగాణ రైతాంగానికి 15000 ఇవ్వాలని కడ్తాల్ ఎంఆర్ఓకి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ గంప వెంకటేష్, మాజీ సర్పంచ్లు నరసింహ, లోకేష్, ఎంపిటిసిలు చంద్రమౌళి జోగు వీరయ్య, మాజీ వార్డుసభ్యులు చంద్రయ్య, నరసింహ, సేవ్య నాయక్, మండల నాయకులు కంబాలపల్లి అంజి , మాజీ రంగయ్య, నాయకులు రవి, కసాగల్ల రమేష్, సిద్దిగారి వెంకటేష్ ,క్యమ వెంకటయ్య, శ్రీకాంత్, శ్రీను, శ్రీకాంత్, ప్రేమ్,ఉపసర్పంచ్లు పార్టీ అధ్యక్షులు నాయకులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## మౌలిక వసతులు కల్పించాలి

- ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మహిపాల్



**చేవెళ్ల, జనవరి 06 (నినాదం న్యూస్):** అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ చేవెళ్ల నగర శాఖ ఆధ్వర్యంలో చేవెళ్లలోని గవర్నమెంట్ ఇంటర్ కళాశాలలో మౌలిక వస్తువులు కల్పించాలని చెప్పి కళాశాల ప్రిన్సిపల్ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కుర్వ మహిపాల్ మాట్లాడుతూ పేద మధ్యతరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థులు కళాశాలలో చదువు కొంటారని కనీస వసతులు లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. విద్యా వ్యవస్థ నిర్లక్ష్యం చేస్తున్నారని ప్రభుత్వ కళాశాలలో పట్టించుకునే నాధుడ లేకుండా పోయాడని కనీస వసతులు లేవని తెలియజేశారు వెంబడే పై అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్యలను పరిష్కరించాలని తెలిపారు ఈ కార్యక్రమంలో గ్రేటర్ హైదరాబాద్ కార్యవర్గ సభ్యుడు నితీష్, కిషోర్, అనిల్ ,ప్రణయ్, వైశాలి ,సింధు తదితరులు పాల్గొన్నారు.

# పత్రికలే సమాజ ప్రతీకలు

**- అడ్లూరి లక్ష్మణ్ కుమార్**



**వెల్గటూర్, జనవరి 06(నినాదం న్యూస్):** సమాజాన్ని ప్రభావితం చేయడంలో పత్రికలు చాలా కీలక పాత్ర పోషిస్తాయని ధర్మపురి శాసన సభ్యులు,ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు.సోమవారం మండలంలోని కోటిలింగాల కోటేశ్వర స్వామి ఆలయ ఆవరణలో 'నినాదం దినపత్రిక' 2025 క్యాలెండర్ ను మండల కాంగ్రెస్ నాయకులతో కలిసి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సమాజంలో నెలకొన్న సమస్యలను అధికారులకు,ప్రజాప్రతినిధులకు తెలియజేయడంలో పత్రికలు ప్రముఖ పాత్ర పోషిస్తాయన్నారు.ప్రజలను చైతన్యం చేస్తూ,సమాజంలో సమస్యలను వెలికి తీయడంలో 'నినాదం దినపత్రిక' ప్రత్యేకతను చాటుకుందని,ఇందుకు కృషి చేస్తున్న యాజమాన్యాన్ని,పాత్రికేయులను ఆయన అభినందించారు.ఈ కార్యక్రమంలో వెల్గటూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు తాటి పత్రి షైలెందర్ రెడ్డి,నాయకులు గోపాల్ రెడ్డి,మెరుగు మురళీ,గంద్ర శ్రీకాంత్ రావ్,మెరుగు నరేష్, గుండాటీ సందీప్ రెడ్డి,బందెల ఉదయ్,వెంకటేష్,అజయ్,మంజుల, తదితరులు పాల్గొన్నారు.

## మాల మహానాడు నాయకుల అరెస్టు



**జమ్మికుంట డిసెంబర్ 6(నినాదం న్యూస్):** కేంద్ర హోం మంత్రి అమీషా అంబేద్కర్ ను ఉద్దేశించి చేసిన వ్యాఖ్యలకు నిరసనగా మాల మహానాడు ఆధ్వర్యంలో బిజెపి రాష్ట్ర కార్యాలయం ముట్టడికి పిలుపునిచ్చిన నేపథ్యంలో స్థానిక మాల మహానాడు నాయకులను పోలీసులు ముందస్తు అరెస్ట్ చేశారు. సోమవారం తెల్లవారుజామున మాలమహా నాడు నాయకులను అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా మాల మహానాడు నాయకులు మాట్లాడుతూ.. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ను అవమానపరిచిన కేంద్ర హోం మంత్రి అమీత్ షా రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. నిండు పార్లమెంటులో అంబేద్కర్ ను అవహేళన చేసే విధంగా మాట్లాడడం అప్రజాస్వామిక మన్నారు.అమిత్ షా తక్షణమే బహిరంగ క్షమాపణ చెప్పాలని వారు డిమాండ్ చేశారు. కేంద్ర హోం శాఖ పదవి నుండి ఆయనను బర్త్ రఫ్ చేయాలన్నారు. పోలీసులు అరెస్ట్ చేసిన వారిలో మాల మహానాడు రాష్ట్ర ఉపాధ్యక్షులు సొల్లు బాబు, రాష్ట్ర నాయకులు పసుల స్వామి ,జిల్లా నాయకులు తొగరు స్వామి, మండల నాయకులు తొగరు సంపత్, డివిజన్ నాయకులు నీరటి రమేష్ తదితరులు ఉన్నారు.

### జాతీయస్థాయి క్రికెట్ పోటీలకు

## పారమిత స్కూల్ విద్యార్థులు ఎంపిక



**కరీంనగర్, జనవరి 6(నినాదం న్యూస్ ):** జాతీయస్థాయి టీ 10 క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జనవరి 7 నుంచి 10 వరకు లక్నో ఉత్తరప్రదేశ్ లో క్రికెట్ ఛాంపియన్షిప్ జాతీయ స్థాయి పోటీలకు అండర్ 19 బాలుర విభాగంలో స్థానిక అలుగునూర్ పారమిత వరల్డ్ పాఠశాల లో 9వ మరియు 8వ తరగతి చదువుతున్న విద్యార్థులు కే. నాని కె. అనుదీప్ టి. అభినవ్ చక్రవర్తి పి.వరుణ్ కుమార్ ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎం శ్రీకర్ తెలిపారు.ఇటీవల అండర్ 19 బాలుర విభాగంలో కరీంనగర్ లోని అకాడమిక్ హైట్స్ పాఠశాలలో %%10 క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన బాలుర క్రికెట్ పోటీలలో కే. నాని టి.అభినవ్ కే.అనుదీప్ పి.వరుణ్ కుమార్ అర్హత సాధించారని తెలిపారు.పాఠశాల యజమాన్యం చైర్మన్ డాక్టర్ ఈ.ప్రసాద్ రావు డైరెక్టర్ వి .యు.ఎం ప్రసాద్ ప్రిన్సిపల్ ఎం శ్రీకర్ మరియు వ్యాయామ ఉపాధ్యాయులు జెట్టి శ్రీనివాస్ తోట శ్రీధర్ మహ్మద్ వహీద్ పాల్గొనీ అభినందించారు.


## ఆలయ అభివృద్ధికి కృషి చేయాలి : అడ్లూరి లక్ష్మణ్ కుమార్



**వెల్గటూర్,జనవరి06(నినాదం న్యూస్):** కోటిలింగాల కోటేశ్వర స్వామి ఆలయ అభివృద్ధికి అందరూ సమన్వయంతో పనిచేయాలని అధికారులకు ప్రభుత్వ విప్,ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సూచించారు.సోమవారం కోటిలింగాల కోటేశ్వర స్వామి ఆలయంలో ప్రభుత్వ విప్ లక్ష్మణ్ కుమార్ స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆలయ అర్చకులు లక్ష్మణ్ కుమార్ కు ఘన స్వాగతం పలికి,ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు.అనంతరం దేవాదాయ,ఇరిగేషన్,రెవెన్యూ తదితర శాఖల అధికారులతో ఆలయ అభివృద్ధి కోసం ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సమావేశంలో లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ.. ఆలయానికి వచ్చే భక్తుల కోసం తగినన్ని సౌకర్యాలు ఏర్పాటు చేయాలని, మహిళా భక్తులు ఇబ్బంది పడకుండా ప్రత్యేక చొరవ చూపాలన్నారు.గత హామీ ప్రకారం మెగా కంపెనీ అధికారులు ఆలయ అభివృద్ధి కోసం చేపట్టిన పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు.ఈ ప్రాంత వ్యవసాయానికి తగినన్ని నీటి సౌకర్యం కల్పించిన తర్వాతనే ఇక్కడ నీటిని తరలించాలని అన్నారు. అనంతరం వెలగటూర్ మండల కేంద్రంలోని పెద్దవాగు సమీపంలో అయ్యప్ప ఆలయ నిర్మాణానికి ప్రతిపాదించిన స్థలాన్ని పరిశీలించి,ఆలయ నిర్మాణం ఏర్పాటు కోసం కృషి చేస్తానని,దానికి తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.కార్యక్రమంలో ఆలయ అధికారులు,తహసిల్దార్ శేఖర్,ఇంచార్జీ ఎంపీడీవో,ఎంపీవో శ్రీనివాస్,డిటి గంగాధర్,సిబ్బంది,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తాటిపత్రి శైలేందర్ రెడ్డి,గోపాల్ రెడ్డి,రామ్మోహన్ రావు,మెరుగు మురళీ, గుండాటి సందీప్ రెడ్డి,గంద్ర శ్రీకాంత్ రావ్,మెరుగు నరేష్, బందేల ఉదయ్,గోళ్ళ తిరుపతి,మంజుల,రంగు తిరుపతి,శ్రీనివాస్,వెంకటేష్,రమేష్,సత్యం,శ్రీను,అజయ్,సంతోష్,తదితరులు పాల్గొన్నారు.

## ఎట్టకేలకు కారుణ్య నియామకాలకు మోక్షం

**-టిఎన్జీవో జిల్లా అధ్యక్షులు దారం శ్రీనివాస్ రెడ్డి**



**కరీంనగర్, జనవరి 6(నినాదం న్యూస్):** గత పది సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్న పంచాయతీ రాజ్ కారుణ్య నియామకాలు ఎట్టకేలకు మోక్షం లభించింది. శనివారం రోజున జరిగిన క్యాబినెట్ సమావేశం లో పంచాయతీరాజ్ కారుణ్య నియామకాలకు ఆమోదం పొందడం జరిగిందని . దీనికి ఆమోదం పొందడానికి, కారుణ్య నియామకాల కుటుంబాల్లో వెలుగులు నింపిన ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కి కేబినెట్ ఆమోదానికి కీలకపాత్ర పోషించిన పంచాయతీరాజ్ శాఖ మంత్రివర్యులు సీతక్క, జిల్లా మంత్రులు అయిన పొన్నం ప్రభాకర్, దుద్దిల్ల శ్రీధర్ బాబు కు టీఎన్జీవో కరీంనగర్ జిల్లా ఆధ్వర్యంలో కారుణ్య నియామక అభ్యర్థులు పాలాభిషేకం చేయడం జరిగింది. దీర్ఘకాలికంగా పెండింగ్లో ఉన్న ఫైల్ ఆమోదం పొందడంతో అభ్యర్థులు హర్షం వ్యక్తం చేశారు. స్వీట్లు పంపిణీ చేస్తూ వారి ఆనందాన్ని వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో టిఎన్జీవో జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు దారం శ్రీనివాస్ రెడ్డి, సంఘం లక్ష్మణ్ రావు , నగర అధ్యక్షులు భరద్వాజ్ , అభ్యర్థులు రాహుల్ రెడ్డి, భాగ్య, రఘురాం రెడ్డి, ఆదిత్య, సతీష్, అజిత్, నచికేత రెడ్డి, శ్రీరామ్, సౌజన్య, సీమ, షాహెబ్బాజ్ తదితరులు పాల్గొన్నారు.

# రేవంత్ రెడ్డి పాలన రామరాజ్యాన్ని తలపిస్తుంది

- కేటిఆర్ చేస్తున్న అసత్య ఆరోపణలను ఇక సహించబోం
- గత ప్రభుత్వ అనాలోచిత నిర్ణయాల వల్లనే కేబుల్ బ్రిడ్జి మీద డైనమిక్ లైట్లు వెలగడం లేదు
- రూపాయి నిధులు తేని బండి సంజయ్ కుమార్ కు రైతు భరోసా పై భరోసా లేదట
- సుడా ద్వారా అభివృద్ధి పనులు విస్తృతంగా చేపడుతున్నాం
- సుడా ఛైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి



**కరీంనగర్, జనవరి 6(నినాదం న్యూస్ ):** కెటిఆర్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై రాష్ట్ర ప్రభుత్వం పై అనవసర ఆరోపణలు అసత్య ప్రచారాలు చేస్తున్నాడని ఇక కాంగ్రెస్ కార్యకర్తలు ప్రజలు ఊరుకోరని సుడా ఛైర్మన్ నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి హెచ్చరించారు. రైతులకు లక్ష రూపాయల రుణమాఫీ పది సంవత్సరాలయినా చేయనోల్లు ఒకేసారి ఇరవైఒక్క వేల కోట్లు రుణమాఫీ చేసి ఇచ్చిన మాట ప్రకారం అయిదు వందలు బోనస్ ఇచ్చి రెండు పంటలకు కలిపి ఒకేసారి రైతు భరోసా ఇస్తుంటే ఓర్వలేక మాట్లాడుతున్న కెటిఆర్ ఒళ్ళు దగ్గర పెట్టుకొని మాట్లాడాలని బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఉన్నప్పుడు వడగళ్ల వానకు నష్టపోయిన పంటలను పరిశీలించడానికి గంగాధర మండలం వచ్చి నష్ట పరిహారం ప్రకటించి ఒక్క రూపాయి కూడా ఇవ్వని ఇతనికి రైతుల గురించి మాట్లాడే అర్హత ఉందా అని నరేందర్ రెడ్డి ప్రశ్నించారు. ఫార్ములా ఈ రేసులో ఏవన్ ముద్దాయి గా ఉండి విచారణకు సహకరించకుండా పారిపోయాడని చట్టం తన పని తాను చేసుకుంటూ వెళ్తుందని అన్నారు. రూపాయి నిధులు తేని బండి సంజయ్ కుమార్ కు రైతు భరోసా పై భరోసా లేదనడం సిగ్గు చేటని ప్రజలకు బండి సంజయ్ కుమార్ పై ఎటువంటి భరోసా లేకుండా అయ్యిందని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు.రాష్ట్ర ప్రభుత్వ వాటా ఇవ్వడం వల్లే ఆగిపోయిన స్మార్ట్ సిటీ పనులు కొనసాగుతున్నాయి.మల్టీపర్పస్ పార్క్ పనులు గాని స్పోర్ట్స్ కాంప్లెక్స్ పనులు గాని ఇంటిగ్రేటెడ్ మార్కెట్ల పనులు గాని రాష్ట్ర ప్రభుత్వ వాటా కేంద్ర ప్రభుత్వ వాటా ఇవ్వడం వల్లే ఆగిపోయిన పనులు కొనసాగుతున్నాయని బిఆర్ఎస్ నాయకులు గత బిఆర్ఎస్ ప్రభుత్వం వల్లే ఇవన్నీ జరుగుతున్నట్టు భ్రమలు కల్పిస్తున్నారని నరేందర్ రెడ్డి అన్నారు.మానేర్ రివర్ ఫ్రంట్ పనులు కొనసాగుటకు రెండు వందల ముప్పై నాలుగు కోట్లు కాంట్రాక్టర్ తో ఒప్పందం కుదిరింది.గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో కొట్టుక పోయిన మానేర్ రివర్ ఫ్రంట్ చెక్ డ్యాంల నష్టపరిహారం కాంట్రాక్టర్ చెల్లించే విధంగా నివేదిక ప్రభుత్వానికి వెళ్లిందని త్వరలో కాంట్రాక్టర్ నుండి రికవరీ జరుగుతుందని నరేందర్ రెడ్డి అన్నారు.వేలం వేసి వదిలేసిన అంగారక టౌన్ షిప్ ను సుందరంగా తీర్చిదిద్దుతున్నాం,సుడా నిధులతో అభివృద్ధి చేపడుతున్నాం అని నరేందర్ రెడ్డి అన్నారు.ఈ విలేఖరుల సమావేశంలో శ్రవణ్ నాయక్ కార్పొరేటర్ భూమాగౌడ్ నాయకులు ఆర్ష మల్లేశం, కాషెట్టి శ్రీనివాస్,మెండి చంద్రశేఖర్,గంట శ్రీనివాస్,ఆకుల నర్సయ్య,గుండాటి శ్రీనివాస్ రెడ్డి,జీడి రమేష్, జక్కుల మల్లేశం,కొట్టె ప్రభాకర్,వాడే వెంకట్ రెడ్డి, మేరాజ్, ఆశ్రఫ్,శేహెన్షా,పెద్దిగారి తిరుపతి, సుదర్శన్, ఎల్లారెడ్డి,హనీఫ్, మహమ్మద్ భారీ,ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.

## వాహనదారులు రోడ్డు భద్రత నియమాలను పాటించాలి



**జమ్మికుంట, జనవరి 6 (నినాదం న్యూస్):** ప్రతి వాహనదారుడు రోడ్డు భద్రత నియమాలను పాటించాలని హుజురాబాద్ టౌన్ సీఐ తిరుమల గౌడ్ సూచించారు. జాతీయ రోడ్డు భద్రత వారోత్సవాలను పురస్కరించుకొని... పట్టణంలోని కేరళ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ పాఠశాల విద్యార్థుల సహకారము తో .. ట్రాఫిక్ రూల్స్ పై వాహనదారులకు అవగాహన కల్పించారు. జమ్మికుంట–కరీంనగర్–వరంగల్ ప్రధాన రహదారిపై హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించకుండా వస్తున్న వాహనా దారులను ఆపి గులాబీ పూలను ఇచ్చి.. హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించి వాహనాలు నడపాలంటూ వినూత్నంగా గులాబీ పూలు ఇచ్చి అవగాహన కల్పించారు.అనుకోని ప్రమాదాలు సంభవించినప్పుడు అవే మనల్ని రక్షిస్తాయని.. విద్యార్థులు వాహనదారులకు సూచనలు చేశారు. అనంతరం సిఐ మాట్లాడుతూ విద్యార్థులు ట్రాఫిక్ రూల్స్ ను వివరించడం హర్షనీయమన్నారు. ప్రతి వాహనదారుడు ట్రాఫిక్ రూల్స్ నిబంధనల ప్రకారంగా వాహనాలను నడపాలని సూచించారు. అతివేగం అజాగ్రత్తగా నడిపి కుటుంబాలను రోడ్డుపాలు చేయవద్దని సూచించారు. వాహనాల వెంట ధ్రువీకరణ పత్రాలు ఉండాలని, మద్యం సేవించడం ఫోన్ మాట్లాడుతూ వాహనం నడపడం చేయరాదని సూచించారు.

## నరేందర్ రెడ్డికి సంపూర్ణ మద్దతు ప్రకటించిన ఎల్ఐసి ఏజెంట్లు



**కరీంనగర్, జనవరి 6(నినాదం న్యూస్ ):** ఉద్యోగ, నిరుద్యోగ సమస్యల పై పూర్తి స్థాయిలో అవగాహన ఉన్న తనకు జీవిత భీమా సంస్థ ఏజెంట్లు సంపూర్ణ మద్దతు తెలపడం పట్ల కరీంనగర్ ఆదిలాబాద్, నిజామాబాదు, మెదక్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ విద్య సంస్థల చైర్మన్ డా వి.నరేందర్ రెడ్డి ఆనందం వ్యక్తం చేశారు..సోమవారం నిర్మల్ జిల్లా కేంద్రంలో ఎల్ఐసి ఏజెంట్ల ఆత్మీయ సమ్మేళనం జరిగింది..కార్యక్రమానికి విచ్చేసిన నరేందర్ రెడ్డికి ఎల్ఐసి ఉద్యోగులు బ్యాండ్ మేళం తో ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఆయనసంవత్సరాలనుండి మాట్లాడుతూ ఉద్యోగులకు అండగా ఉంటూ నిరుద్యోగ సమస్య ను నిర్మలించేందుకే తాను రాజకీయాల్లోకి వస్తున్నట్లు వెల్లడించారు.. పట్టభద్రుల సమస్యల పట్ల పూర్తి స్థాయిలో అవగాహన ఉన్న తనను భారీ మెజారిటీ తో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న లైబ్రరీలను బలోపేతం చేసేందుకు తాను కృషి చేస్తున్నట్టు వెల్లడించారు.. ఉమ్మడి నాలుగు జిల్లాల చాలా చోట్ల గ్రంథాలయాల్లో మౌళిక సదుపాయాలు కల్పించినట్లు వెల్లడించారు.ఎల్ఐసి ఉద్యోగులు సంఘం అధ్యక్షులు గాండ్ల నారాయణ మాట్లాడుతూ. గత 34 సంవత్సరాలనుండి ఎన్నో విద్యాసంస్థలు నెలకొల్పడమే కాకుండా..చాలా మంది విద్యార్థులకు నాణ్యమైన విద్య ను అందజేస్తూ ప్రత్యేక్షంగా, పరోక్షంగా 5000 మంది ఉద్యోగులకు ఉపాధి అవకాశలు కల్పిస్తున్న నరేందర్ రెడ్డి పార్టీలకతంగా స్వచ్ఛందంగా మద్దతిస్తామని వెల్లడించారు.. ఎల్ఐసి రంగంలో ఉద్యోగం చేసి ఎమ్మెల్సీగా పోటీ చేస్తున్న నరేందర్ రెడ్డి కి మద్దతు తెలపడం సంతోషంగా ఉందని అన్నారు..మొదటగా నరేందర్ రెడ్డి నిర్మల్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కుచాడి శ్రీహరిరావు ని సోమవారం ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలసి పూల బోకె ను అందజేసి శాలువతో సత్కరించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమం లో గాండ్ల నారాయణ,నాగుల శ్రీనివాస్,గంగాధర్,వినోద్ కుమార్ ,రమేష్,జీవన్,భాస్కర్ పలువురు ఉద్యోగులు పాల్గొన్నారు..

## ప్రైవేట్ పాఠశాలల సంరక్షణ చట్టం ఎంతో అవసరం

- ప్రయివేట్ టీచర్లకు హెల్త్ కార్డులు ఇన్సూరెన్స్ మంజూరు కై కృషి
- జాబ్ క్యాలెండర్ అమలుకై కృషి చేస్తా
- పట్టభద్రుల ఇండిపెండెంట్ అభ్యర్థి యాదగిరి శేఖర్ రావు



**కరీంనగర్, జనవరి 6(నినాదం న్యూస్ ):** ఎమ్మెల్సీ ప్రచార కార్యక్రమంలో భాగంగా కరీంనగర్ జిల్లాలో ఉన్న పట్ట బద్రులను కలిసిమద్దతు కోరడం జరిగింది ఈ కార్యక్రమంలో భాగంగా పట్టభద్రులతో మాట్లాడుతూ,పట్టభద్రుల శ్రేయస్సు పరమావధిగా మీ ముందుకు వస్తున్న ఆశీర్వదించండి.ప్రైవేట్ పాఠశాలలకు సంరక్షణ చట్టం అవసరం ఉందని దీనికోసం 2018 లోనే రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించి ప్రైవేట్ బిల్లు పెట్టించామని తదనంతరం వచ్చిన గవర్నమెంట్ దానిని పట్టించుకోక మరుగున పడేసిందని ప్రశ్నించే గొంతుకను మండలికి పంపిస్తే తిరిగి ప్రైవేటు బిల్లు కై కృషి చేస్తానని అన్నారు.ప్రైవేటు ఉపాధ్యాయులకు కనీస వేతనములుకై కృషి చేస్తానని పట్టభద్రుల శ్రేయస్సే లక్ష్యంగా మీ ముందుకు వస్తున్నా అన్నారు. ప్రైవేట్ విద్యా సంస్థల్లో పని చేస్తున్న ఉపాధ్యాయులకు హెల్త్ కార్డులు ఇన్సూరెన్స్ మంజూరు కై కృషి చేస్తానన్నారు.జాబ్ క్యాలెండర్ అమలుకై కృషి చేస్తానన్నారు.ఫీజ్ రియంబర్స్మెంట్ విడుదలకు కాక చాలా కాలేజీలో మూతపడే స్థితిలో ఉన్నాయని ఫిజ్ రియంబర్స్మెంట్ విడుదలకు కృషి చేస్తానన్నారు.22 సంవత్సరాలుగా ప్రజా సమస్యల కొరకు ప్రజాసేవకై పని చేస్తున్నానని అన్నారు.పట్టభద్రులు తమ మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపిస్తే నాయకుడిలా కాకుండా సేవకుడిలా పని చేస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో తదితరులు కరీంనగర్ జిల్లా ట్రస్మా ఉపాధ్యక్షులు పచ్చునూరి సురేందర్, వివిధ పాఠశాల కరస్పాండెంట్లు పండుగ రమేష్, అనంతుల శ్రీనివాస్, కరీంనగర్ జిల్లా ట్రస్మా బాధ్యులు తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు కాంగ్రెస్ తీరని ద్రోహం చేసింది

- హామీలన్నీ బూటకమే- మంత్రులు చెప్పేవన్నీ కాకి లెక్కలే
- మాట తప్పిన రాహుల్,రేవంత్ తో సహా అందరు తెలంగాణ రైతులకు క్షమాపణ చెప్పాలి
- కేసీఆర్ రైతు బంధువు-రేవంత్ రాబంధువు
- బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు జివి రామకృష్ణ రావు, నగర అధ్యక్షులు చల్ల హరిశంకర్



**కరీంనగర్, జనవరి 6(నినాదం న్యూస్):** కరీంనగర్ లో బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు కరీంనగర్ శాసనసభ్యులు గంగుల కమలాకర్ ఆదేశానుసారం. బిఆర్ఎస్ పార్టీ నగర అధ్యక్షులు చల్ల హరిశంకర్ ఆధ్వర్యంలో రైతులకు ఇస్తా అని ఎగ్గొట్టిన రైతు భరోసా వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేస్తూ, తెలంగాణ చౌక్లో నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది.రైతు భరోసాతో కాంగ్రెస్ నైజాం మరోమారు రుజువైంది–15 వేలు చెప్పి 12 వేలు ఇస్తామంటున్నారు.రైతులను దగా చేసిన రేవంత్ రెడ్డి–కాంగ్రెస్ నాయకులు ముక్కు నేలకు రాయాలి మాట తప్పిన రాహుల్,రేవంత్ తో సహా అందరు తెలంగాణ రైతులకు క్షమాపణ చెప్పాలి.హామీలన్నీ బూటకమే–బాధ్యత లేని మంత్రులు చెప్పేవన్నీ కాకి లెక్కలే మేము 10 వేలు ఇస్తే బిచ్చం అన్నారు–రాహుల్ తెలంగాణ వచ్చే దమ్ముందా రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై దుష్ప్రచారం చేస్తున్నారు–రెవెన్యూ మిగులు రాష్ట్రం తో అప్పగించాం.రైతు బంధు క్యాబినేట్ నిర్ణయం పై మండిపడ్డ బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ రైతు బంధు బకాయిలతో సహా ఎకరానికి 15 వేలు ఇచ్చే వరకు వదలము. బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు జివి రామకృష్ణ రావు మేయర్ సునీల్ రావు మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణరావు కొత్తపల్లి మున్సిపల్ చైర్మన్ రుద్రరాజు అనిల్ కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

### 'లక్ష డప్పులు, వెయ్యి గొంతులు'

## విజయవంతం చేయండి



**కరీంనగర్, జనవరి 6(నినాదం న్యూస్):** ఫిబ్రవరి 7 న జరిగే లక్ష డబ్బులు, వెయ్యి గొంతుల హైదరాబాద్ లో జరిగే మహాకళ ప్రదర్శన విజయవంతం చేయడంలో భాగంగా సోమవారం కరీంనగర్ జిల్లా, మానకొండూరు నియోజకవర్గం మానకొండూర్ మండల కేంద్రానికి విచ్చేసిన వెయ్యి గొంతులు, లక్ష డబ్బుల కళా బృందానికి ఘనంగా స్వాగతం పలికి సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సమావేశం ఎమ్మార్పీఎస్ అధికార ప్రతినిధి తుంగ ఆంజనేయులు మాదిగ మానకొండూరు మండల ఇంచార్జ్ ఎలకపల్లి పౌలు మాదిగ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది.ఈ సమావేశంలో ముఖ్యఅతిథిగా రామంచ భరత్ మాదిగ వెయ్యి గొంతులు, లక్ష డబ్బులు సమన్వయ కమిటీ రాష్ట్ర కోఆర్డినేటర్, రాష్ట్ర కోఆర్డినేటర్ ఇంజన్ వెంకట్ స్వామి మాదిగ,ఎమ్మార్పీఎస్ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు బెజ్జంకి అనిల్ మాదిగ హాజరై మాట్లాడుతూ భారతదేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా తీర్పు ఇచ్చిన తర్వాత కూడా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వర్గీకరణ చేయకుండా మాదిగలకు తీవ్ర అన్యాయం చేస్తుందని దానికి నిరసనగా మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు ఫిబ్రవరి 7న కళాకారుల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున మహోత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరుగుతుంది అని తెలియజేయడం జరిగింది. ఇప్పటికైనా రేవంత్ రెడ్డి నిండు అసెంబ్లీ సాక్షిగా ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండి 30 సంవత్సరాల మాదిగల చిరకాల ఆకాంక్షను నెరవేర్చాలని కోరారు,లేని పక్షంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు అంబాల ప్రభాకర్ (ప్రభు),ఎమ్మెస్ పి రాష్ట్ర నాయకులు ఆడెపు నరసయ్య మాదిగ,ఎమ్మెస్ పి కేశవపట్నం మండల అధ్యక్షులు కలగోట సమ్మయ్య మాదిగ,ఎమ్మార్పీఎస్ కేశపట్నం అధికార ప్రతినిధి కోడూరి మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

### రాజమౌళిని ఉపాధ్యాయులు

## ఆదర్శంగా తీసుకోవాలి

- తన శేష జీవితంలో సమాజ సేవలు చేపట్టాలి
- వరంగల్ ఆర్జెడి సత్యనారాయణ రెడ్డి
- పట్టణ సీఐ వరగంటి రవి



**జమ్మికుంట, జనవరి 6 (నినాదం న్యూస్):** జమ్మికుంట ఉపాధ్యాయుడు శెట్టి రాజమౌళిని ఉపాధ్యాయులు ఆదర్శంగా స్పూర్తిగా తీసుకోవాలని తన శేష జీవితంలో సామాజిక సేవ కార్యక్రమాలను చేపట్టాలని వరంగల్ ఆర్జెడి సత్యనారాయణ రెడ్డి, జమ్మికుంట పట్టణ సీఐ వరగంటి రవి అన్నారు. సోమవారం జమ్మికుంట మండలంలోని మడిపల్లి గ్రామ జడ్పీహెచ్ఎస్ పాఠశాల సోషల్ స్కూల్ అసిస్టెంట్ టీచర్ గా పదవి విరమణ వీడ్కోలు అభినందన సమావేశం ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు భాగ్యలక్ష్మి అధ్యక్షతన నిర్వహించారు. జెడ్పి మాజీ చైర్పర్సన్ కనుమల్ల విజయ, పట్టణ సీఐ వరగంటి రవి, ఆర్జెడి సత్యనారాయణ రెడ్డి జ్యోతి ప్రజ్వలన చేశారు .ఈ సమావేశానికి ఆర్జేడి సత్యనారాయణ రెడ్డి, సీఐ వరగంటి రవి, జెడ్పి మాజీ చైర్పర్సన్ కనుమల్ల విజయ మండల విద్యాధికారి మంథని హేమలత లు ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడారు.గత 28 సంవత్సరాలుగా వివిధ పాఠశాలల్లో ఎంతో నిబద్ధత, అంకితభావంతో విద్యార్థులకు ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యను అందించి, విద్యార్థుల, వారి తల్లిదండ్రుల మన్ననలు పొందడం ఎంతో అభినందనీయమని అన్నారు. శెట్టి రాజమౌళి సమాజానికి ఉపయోగపడే వందలాది మంది విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చి దిద్దారని వారు కొనియాడారు. ఆయన జీవితము ఉపాధ్యాయులకు ఆదర్శప్రాయం అన్నారు. అతని శేష జీవితం ఆయురారోగ్యంతో ఉండాలని వారు ఆకాంక్షించారు .విద్యార్థులు అలరించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని ఆకట్టుకున్నాయి. అనంతరం శాలువాతో, పూల మాలలతో ఘనంగా సన్మానించారు. జమ్మికుంట మాజీ సర్పంచ్ పొనగంటి మల్లయ్య, ఎస్ టి యు జిల్లా ప్రధాన బాధ్యులు రవీందర్ రెడ్డి, ఆకుల సదానందం, తాటిపాముల భావన ఋషి, పొనగంటి రాజన్న, సంద ముత్తయ్య, అవినాష్, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

అవని

# చూడవోయి... భారతీయుడా...

## సందర్శించాల్సిన 25 అత్యుత్తమ ప్రదేశాలు

**పర్యటనలే మనిషిని పరిపూర్ణుడిని చేస్తాయి. 'ఓ ఏడాది గడిచిపోయే సరికి ఇంతకుముందు చూడని ప్రదేశానికి వెళ్లిరావాలి' అంటారు బౌద్ధ గురువు దలైలామా. ఇంటినుంచి అడుగు బయట పెట్టకపోతే మాత్రం ఉన్నచోటనే ఉండిపోతాం. అదే కొత్త ప్రదేశాలను చుట్టేసి వస్తే కొత్త అనుభూతులు, సరికొత్త అనుభవాలు పోగేసుకుంటాం. మనసు విశాలమవుతుంది. ఇలాంటి దర్శనీయ స్థలాలు ప్రపంచంలో చాలానే ఉంటాయి. వాటిలోంచి ఈ ఏడాది సందర్శించాల్సిన 25 అత్యుత్తమ ప్రదేశాలను సిఫారసు చేస్తున్నారు పర్యాటక నిపుణులు. మనం ఎంచుకునే చోటును బట్టి, మన జీవనశైలిని బట్టి వ్యయాలు మారుతూ ఉంటాయి.**



### నెగొంబో, శ్రీలంక



శ్రీలంక రాజధాని కొలంబో సమీపంలోని సముద్రతీర నగరం నెగొంబో. బండారనాయకే అంతర్జాతీయ విమానాశ్రయానికి దగ్గర్లోనే ఉంటుంది. సముద్రపు కయ్య (లగూన్)ను అనుసరించుకుని ఉన్న నెగొంబో శ్రీలంకలో పురాతనమైన చేపల పరిశ్రమకు నెలవైన నగరం. ఇక్కడి బీచ్ ప్రశాంతంగా ఉంటుంది. సముద్రం మీద మత్స్యకారులు చేపల్ని వేటాడే దృశ్యాలు కట్టిపడేస్తాయి. రెండో ప్రపంచ యుద్ధ కాలంలో సముద్రంలో మునిగిపోయిన బ్రిటిష్ సరుకు రవాణా విమానాన్ని చూడటానికి డైవింగ్ సదుపాయం ఉంటుంది. తీర ప్రాంతంలో మడ అడవులు ప్రత్యేక ఆకర్షణ. వీటిని చూడటానికి పడవ సదుపాయం ఉంది. అలా వెళ్తూ వెళ్తూ నీటి ఉడుములు, వలస పక్షులను చూసి పరవశించిపోవచ్చు. ఇక్కడికి 20 కిలోమీటర్ల దూరంలో ఉన్న మున్నేశ్వరం దేవాలయం, స్థానికంగా ఉండే చేపల మార్కెట్ కూడా దర్శనీయమే. ఇక్కడి పెద్దపెద్ద హోటళ్లు విండ్ సర్ఫింగ్, సెయిలింగ్, స్కీయింగ్ సదుపాయాలు కూడా కల్పిస్తుండటం విశేషం.

### కోహ్ కేర్, కాంబోడియా



కాంబోడియా దేశంలోని పవిత్ర నగరం. నాలుగున్నర చదరపు మైళ్ల విస్తీర్ణంలో నెలకొన్న దేవాలయాల సముదాయమే కోహ్ కేర్. ప్రసాత్ థామ్ అనే ఏడంతస్తుల పిరమిడ్ ఇక్కడి ప్రసిద్ధ నిర్మాణం. రకరకాల శిల్పాలు, రాతి చెక్కడాలు, కొలనులు, పురాతన నిర్మాణాలతో పెనవేసుకుని భారీగా పెరిగిపోయిన చెట్లు ప్రధాన ఆకర్షణ. దగ్గరి విమానాశ్రయం సియెమ్ రీప్.



### మసా అండ్ కరారా, ఇటలీ

కళా ప్రేమికులకు స్వర్గధామం ఇటలీలోని మసా అండ్ కరారా ప్రావిన్స్. మన హిమాలయాలను తలపించే అపువన్ ఆల్ప్స్ పర్వతాలు ఇక్కడ ప్రధాన ఆకర్షణ. ప్రపంచ ప్రసిద్ధ పాలరాతి గనులు ఇక్కడే ఉన్నాయి. మైఖేలాంజెలో రూపొందించిన సుప్రసిద్ధ శిల్పం డేవిడ్ ఇక్కడి పాలరాతితో తీర్చిదిద్దిందే. రోడ్డు వారగా శిల్పుల ఉలి సవ్వళ్లు వినిపించడం మసా అండ్ కరారా విలక్షణత. ఆల్ప్స్ పర్వతాలకు తోడు మధ్యధరా సముద్రతీర బీచ్‌లు, భారీతనం ఉట్టిపడే క్రైస్తవ కేథడ్రెల్‌లు, మధ్యయుగాల ఐరోపా చరిత్రను గుర్తుకుతెచ్చే కోటలకు మసా అండ్ కరారా పెట్టింది పేరు.


### సింగపూర్


ఆసియా ఖండానికి చెందిన నగర దేశం సింగపూర్ నిజంగానే పర్యాటకుల స్వర్గధామం. హిందూ మహాసముద్రం, పసిఫిక్ మహాసముద్రాలను కలిపే మలక్కా జలసంధి ప్రాంతంలో భూమధ్య రేఖ సమీపంలో నెలకొన్న సింగపూర్‌లో... మెరీనా బే బీచ్ ఇసుకతిన్నెలు, కళ్లు చెదరగొట్టే ఉద్యానవనాలు, కోలాహలంగా ఉండే ఆర్చర్డ్ రోడ్, మండాయ్ అభయారణ్యంలోని పక్షుల పార్కు, పులావు సెంటోసా ద్వీపాలు, సింగపూర్ నేషనల్ మ్యూజియం, ప్రపంచంలోనే అత్యంత అరుదైన మాంగ్రూవ్ అడవులకు నిలయమైన సుంగేయి బులోహ్ వెట్‌లాండ్ అభయారణ్యం ప్రధాన సందర్శన స్థలాలు.



### ముస్తాంగ్, నేపాల్

నేపాల్ హిమాలయ దేశంగా ప్రసిద్ధి చెందింది. ఇక్కడి ముస్తాంగ్ ప్రాంతం చూపు తిప్పుకోనివ్వని అన్నపూర్ణ, ధవళగిరి హిమగిరులు, పర్వతాల మధ్య మలుపులు తిరుగుతూ లోయల్లో హొయలొలికే నదులు, మంచుకొండల నుంచి నెమ్మదిగా జాలువారుతున్న హిమనదాలు, ఎత్తుపల్లాలతో కూడుకున్న లోయలు, జడలబర్రెలు, గొర్రెలతో ముస్తాంగ్ ప్రాంతం చూడముచ్చటగా ఉంటుంది. మనదేశానికి పొరుగునే ఉండే నేపాల్‌లో పర్యటన సులభమే.





### అల్మాటీ, కజక్‌స్తాన్

**మధ్య ఆసియా దేశం కజక్‌స్తాన్‌లో అతిపెద్ద నగరం. పురాతనమైన సిల్క్‌రోడ్‌లో వెలసిన అల్మాటీ కజక్‌స్తాన్‌లో అత్యంత అందమైన నగరం. ట్రాన్స్ ఇలి ఆల్టాయ్ పర్వతాల నేపథ్యంతో ఉండే అల్మాటీ మంచి ప్రణాళికతో, దారికి రెండువైపులా చెట్లతో కూడిన రోడ్లు, లెక్కలేనన్ని పార్కులు, తోటలతో సందర్శకులకు మధురానుభూతులను అందిస్తుంది. ఇక్కడి అసెన్షన్ కేథడ్రెల్ ప్రపంచంలోనే రెండో అత్యంత ఎత్తయిన కొయ్య కట్టడం. దీన్ని 1907లో నిర్మించారు.**



### డొమినికా...

కరీబియన్ దీవుల్లో కొలువైన 750 చదరపు కిలోమీటర్ల దేశం డొమినికా. అగ్నిపర్వతాలు, ఉష్ణమండల వర్షారణ్యాలు, అంతెత్తునుంచి జాలు వారే జలపాతాలు ఇక్కడి ఆకర్షణ. అందుకే దీన్ని 'ప్రకృతి ద్వీపం' (నేచర్ ఐలాండ్) అని పిలుచుకుంటారు. దట్టమైన అడవులు, అందమైన రోజో లోయ, దాదాపు 200 అడుగుల వెడల్పుతో.. పొగలుకక్కుతూ మరిగే నీటి సరస్సు సందర్శనీయ స్థలాలు.

---

# మార్కెట్

## ఎంహెచ్‌పీవీ వైరస్

# కలకలం

### స్టాక్ మార్కెట్లు క్రాష్..! రూ.12లక్షల కోట్ల సంపద ఆవిరి..!



దేశీయ స్టాక్ మార్కెట్లు సోమవారం భారీ నష్టపోయాయి. చైనాలో కొత్తగా వెలుగులోకి వచ్చిన హెచ్‌ఎంపీవీ వైరస్‌పై మరోసారి ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. మొన్నటి వరకు చైనాకే పరిమితమైన కేసులు భారత్‌లోనూ నమోదయ్యాయి. కర్నాటక, గుజరాత్ కేసులు రికార్డయ్యాయి. వైరస్ వ్యాప్తి నేపథ్యంలో దేశీయ మార్కెట్లు ఒక్కసారిగా కుదేలయ్యాయి. మదుపరులు అప్రమత్తంగా వ్యవహరించడంతో మార్కెట్లు భారీగా నష్టపోయాయి. పెట్టుబడిదారులు దాదాపు రూ.12లక్షల కోట్లకుపైగా సంపదను కోల్పోయారు. క్రితం సెషన్‌తో పోలిస్తే సెన్సెక్స్.. సోమవారం ఉదయం 79,281.65 పాయింట్ల వద్ద లాభాల్లో మొదలైంది. మధ్యాహ్నం సెన్సెక్స్ 1200 పాయింట్లకుపైగా పతనమైంది. ఇంట్రాడేలో 79,532.67 పాయింట్ల గరిష్ఠాన్ని తాకిన సెన్సెక్స్.. కనిష్ఠంగా 77,781.62 పాయింట్లకు పడిపోయింది. చివరకు 1,258.12 పాయింట్లు తగ్గి.. 77,964.99 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 388.70 పాయింట్లు తగ్గి.. 23,616.05 వద్ద ముగిసింది. నిఫ్టీలో అత్యధికంగా నష్టపోయిన వాటిలో టాటా స్టీల్, ట్రెంట్, కోల్ ఇండియా, ఎన్‌టీపీసీ, బీపీసీఎల్ ఉన్నాయి. అయితే, అపోలో హాస్పిటల్స్, టాటా కన్స్యూమర్, టైటాన్ కంపెనీ, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్ లాభపడ్డాయి. పీఎస్‌యూ బ్యాంక్ 4శాతం పతనమైంది. మెటల్, రియాల్టీ, ఎనర్జీ, పీఎస్‌యూ, పవర్, ఆయిల్, గ్యాస్ ఒక్కొక్కటి 3 శాతం చొప్పున క్షీణించాయి. బీఎస్‌ఈ మిడ్‌క్యాప్ ఇండెక్స్ 2.4 శాతం, స్మాల్ క్యాప్ ఇండెక్స్ 3 శాతం పడిపోయాయి.


### హౌసింగ్ సెగ్మెంట్‌లో 46 శాతం పెరిగిన

# సంస్థాగత పెట్టుబడులు..!



రియల్ ఎస్టేట్ రంగంలో ప్రత్యేకించి ఇండ్ల నిర్మాణ పరిశ్రమలో సంస్థాగత పెట్టుబడులు పెరుగుతున్నాయి. 2023తో పోలిస్తే రియల్ ఎస్టేట్ రంగలో వృద్ధిరేటు 46 శాతం పెరిగిపోయింది. నివాస ఆస్తులకు గల డిమాండ్‌ను ఇన్వెస్టర్లు సొమ్ము చేసుకోవాలని భావిస్తున్నారని ప్రముఖ రియాల్టీ కన్సల్టెన్సీ సంస్థ కొల్లియర్స్ ఇండియా తెలిపారు. 2023లో ఇండ్ల నిర్మాణ పరిశ్రమలో సంస్థాగత పెట్టుబడులు 786.9మిలియన్ డాలర్లు. దీంతో పోలిస్తే 2024లో భారత రియల్ ఎస్టేట్ రంగంలో సంస్థాగత ఇన్వెస్టర్ల వాటా 22 శాతం వృద్ధి చెంది 6.5 బిలియన్ డాలర్లకు చేరుకున్నది. 2023లో 4.3 బిలియన్ డాలర్ల పెట్టుబడులను ఇన్వెస్టర్లు పెట్టారు. 2024లో మొత్తం పెట్టుబడులు 66 శాతం పెరిగాయి. ఇండస్ట్రీయల్ అండ్ వేర్ హౌసింగ్ సెగ్మెంట్‌లో 2024లో సంస్థాగత ఇన్వెస్టర్లు గరిష్టంగా 2.5 బిలియన్ డాలర్ల పెట్టుబడులు పెట్టారు. 2023లో 877.6 మిలియన్ డాలర్ల పెట్టుబడులు మాత్రమే వచ్చాయి. ఆఫీస్ సెగ్మెంట్‌లో మాత్రం 23శాతం పెట్టుబడులు తగ్గాయి. గత ఐదేండ్లుగా రియల్ ఎస్టేట్ రంగంలోని అన్ని సెగ్మెంట్లలో డిమాండ్ ఎక్కువగా ఉండటంతో దేశీయ, అంతర్జాతీయ సంస్థాగత ఇన్వెస్టర్ల నుంచి పెట్టుబడులు పుంజుకున్నాయి. అంతర్జాతీయ స్థాయిలోనే రియల్ ఎస్టేట్‌లో భారత్ మొదటి స్థానంలో నిలిచింది.

# డాకింగ్ టెస్ట్‌ను వాయిదా వేసిన ఇస్రో..




స్పాడెక్స్ మిషన్‌లో భాగంగా నిర్వహించిన డాకింగ్ టెస్ట్‌ను ప్రస్తుతానికి వాయిదా వేసినట్లు భారతీయ అంతరిక్ష పరిశోధనా సంస్థ ఇస్రో తెలిపింది. షెడ్యూల్ ప్రకారం డాకింగ్ ప్రక్రియ ఈ నెల 7న జరగాల్సి ఉండగా.. 9వ తేదీకి వాయిదా వేసినట్లు పేర్కొంది. డాకింగ్ ప్రక్రియను వాయిదాకు గల కారణాలను వెల్లడించలేదు. కేంద్ర ఎర్త్ సైన్స్ మంత్రి జితేంద్ర సింగ్ స్పాడెక్స్ మిషన్‌కు ఇండియన్ డాకింగ్ టెక్నాలజీగా నామకరణం చేశారు. ఇది పూర్తిగా స్వదేశీ పరిజ్ఞానంతో ఇస్రో ఈ మిషన్‌ను చేపట్టింది. తొలిసారిగా డాకింగ్ టెస్ట్‌ను నిర్వహించనున్నది. మిషన్‌లో భాగంగా ప్రత్యేకంగా రూపొందించిన ఉపగ్రహాలను భూమి తక్కువ కక్ష్యలో ఒకదానితో మరొకదాన్ని ఇస్రో అనుసంధించనున్నది. ఇప్పటి వరకు, రష్యా, అమెరికా, చైనాకు మాత్రమే క్లిష్టమైన ఈ సాంకేతిక టెక్నాలజీ అందుబాటులో ఉన్నది. ఇస్రో సైతం ఈ ఘనతను సాధించేందుకు రెడీ అవుతున్నది. ఇందులో ఇస్రో విజయవంతమైన డాకింగ్ టెక్నాలజీ కలిగిన నాలుగో దేశంగా భారత్ చరిత్ర సృష్టించనున్నది. ప్రక్రియలో భాగంగా దాదాపు గంటకు 28,800 కిలోమీట్ల వేగంతో ప్రయాణించే రెండు స్పేస్‌క్రాఫ్ట్‌లను అనుసంధానం చేస్తారు. టెస్ట్‌లో సెన్సార్ సెట్‌ని ఉపయోగించి ఉపగ్రహాల వేగాన్ని తగ్గించి.. ఆ తర్వాత ఒకదానితో ఒకటి అనుసంధానిస్తారు. ఆసక్తికరమైన విషయం ఏమిటంటే.. భారతీయ డాకింగ్ మెకానిజంపై ఇస్రో ఇప్పటికే పేటెంట్ తీసుకుంది. డాకింగ్ అనేది సంక్లిష్టమై ప్రక్రియ. ఎందుకంటే రెండు స్పేస్‌క్రాఫ్ట్‌లను కక్ష్యలో ఉంచాలి. ముఖ్యంగా ఒకదానితో మరొకటి ఢీకొట్టకుండా చూడాల్సి ఉంటుంది. భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ త్వరలో చంద్రయాన్-4 మిషన్‌కు సిద్ధమవుతుంది. చంద్రుడిపై నమూనాలను సేకరించనున్నది. ఈ మిషన్‌ను రెండు విడుతలుగా చేపట్టనున్నది. ఈ క్రమంలో డాకింగ్‌లో నైపుణ్యం సాధించడం తప్పనిసరని ఇస్రో చీఫ్ సోమనాథ్ వెల్లడించారు. ఇక స్పాడెక్స్ మిషన్‌లో భాగంగా డిసెంబర్ 30న శ్రీహరికోటలోని లాంచ్‌ప్యాడ్ నుంచి పీఎస్ఎల్వీ సీ-60 వాహహక నౌక నింగిలోకి దూసుకెళ్లింది. ఎస్‌డీఎక్స్01 (చేజర్), ఎస్‌డీఎక్స్02 (టార్గెట్) అనే 440 కిలోలు ఉన్న రెండు చిన్న ఉపగ్రహాలను ఈ వాహకనౌక నిర్ణీత భూ దిగువ కక్ష్యలోకి ప్రవేశపెట్టింది. వీటిని భూమికి 470 కిలోమీటర్ల ఎత్తులో ఈ రెండింటినీ 3 మీటర్ల సమీపానికి చేర్చి డాకింగ్ ప్రక్రియ నిర్వహించనున్నారు.



### రెడ్‌మీ నుంచి మరో

# బడ్జెట్ ఫోన్..

ప్రముఖ స్మార్ట్ ఫోన్ల తయారీ సంస్థ షియోమీ తన రెడ్‌మీ 14సీ 5జీ ఫోన్‌ను సోమవారం భారత్ మార్కెట్లో ఆవిష్కరించింది. రెడ్‌మీ 14సీ 5జీ ఫోన్ గ్లాస్ బ్యాక్ తోపాటు మూడు రంగుల ఆప్షన్లతో వస్తోంది. 6.88-అంగుళాల డిస్ ప్లే విత్ 120హెర్ట్జ్ రీఫ్రెష్ రేట్ తో వస్తోంది. క్వాల్ కామ్ స్నాప్ డ్రాగన్ 4 జెన్ 2 ఎస్వోసీ ప్రాసెసర్, 5,160 ఎంఏహెచ్ కెపాసిటీ గల బ్యాటరీ కలిగి ఉంటుంది. 50-మెగా పిక్సెల్ ప్రైమరీ సెన్సర్ కెమెరాతోపాటు డ్యుయల్ రేర్ కెమెరా సెటప్, సెల్ఫీలూ వీడియో కాల్స్ కోసం 8- మెగా పిక్సెల్ సెన్సర్ కెమెరా ఉంటాయి. రెడ్‌మీ 14సీ 5జీ ఫోన్ 4జీబీ ర్యామ్ విత్ 64 జీబీ స్టోరేజీ వేరియంట్ రూ.9,999, 4జీబీ ర్యామ్ విత్ 128జీబీ స్టోరేజీ వేరియంట్ రూ.10,999, 6జీబీ ర్యామ్ విత్ 128 జీబీ స్టోరేజీ వేరియంట్ రూ.11,999లకు లభిస్తుంది. స్టార్ లైట్ బ్లూ, స్టార్ డస్ట్ పర్పుల్, స్టార్ గేజ్ బ్లాక్ కలర్ ఆప్షన్లలో లభిస్తుంది. ఈ నెల 10వ తేదీ మధ్యాహ్నం 12 గంటల నుంచి అమెజాన్, ఫ్లిప్ కార్ట్, ఎంఐ.కాం, షియోమీ రిటైల్ స్టోర్ల నుంచి రెడ్‌మీ 14సీ 5జీ ఫోన్ విక్రయిస్తారు. రెడ్‌మీ 14సీ 5జీ ఫోన్ ఆండ్రాయిడ్ 14బేస్డ్ హైపర్ ఓఎస్ స్కిన్ వర్షన్‌పై పని చేస్తుంది. రెండేండ్ల పాటు ఆండ్రాయిడ్ అప్ డేట్స్, నాలుగేండ్ల పాటు సెక్యూరిటీ అప్ డేట్స్ అందించనున్నది. 120 హెర్ట్జ్ రీఫ్రెష్ రేటుతోపాటు 6.88 అంగుళాల హెచ్‌డీ+ పిక్సెల్స్ ఎల్‌సీడీ రిజొల్యూషన్ ఉంటుంది. 240 హెర్ట్జ్ టచ్ శాంప్లింగ్ రేట్, 600 నిట్స్ పీక్ బ్రైట్ నెస్ 4ఎన్ఎం స్నాప్ డ్రాగన్ 4 జెన్ 2 ఎస్వోసీ ప్రాసెసర్‌తో పని చేస్తుంది. ఫోన్ ర్యామ్ 12 జీబీ వరకూ వర్చువల్‌గా పెంచుకోవచ్చు. మైక్రో ఎస్డీకార్డ్ సాయంతో స్టోరేజీ కెపాసిటీ ఒక టిగా బైట్ వరకూ పొడిగించుకోవచ్చు. రెడ్‌మీ 14సీ 5జీ ఫోన్ బ్లూటూత్, జీపీఎస్, గ్లోనాస్, గెలీలియో, బైదూ, వై-ఫై, 3.5ఎంఎం ఆడియో జాక్, యూఎస్బీ టైప్-సీ పోర్ట్ కనెక్టివిటీ కలిగి ఉంటుంది. అంబియెంట్ లైట్ సెన్సర్, యాక్సిలరోమీటర్ వర్చువల్ ప్రాగ్జిమిటీ సెన్సర్, ఈ-కంపాస్ ఉంటాయి. 18వాట్ల ఫాస్ట్ చార్జింగ్ మద్దతుతో 5,160 ఎంఏహెచ్ కెపాసిటీ గల బ్యాటరీ ఉంటుంది. రూ.1,999 ధర గల 33వాట్ల ఇన్ బాక్స్ చార్జర్ కూడా అందిస్తారు. సింగిల్ చార్జింగ్‌తో స్టాండ్‌బై టైంగా 21 రోజులు, గరిష్టంగా 139 గంటలు మ్యూజిక్ ప్లే బ్యాక్ టైం బ్యాటరీ ఉంటుంది.

## ఆరోగ్యమే మహాభాగ్యం... నడవండి నడిపించండి

- డిప్యూటీ గవర్నర్ బుర్ర జగదీశ్వర్ గౌడ్
- పెద్దపల్లి ఐటిఐ వాకర్స్ అసోసియేషన్ క్యాలెండర్ ఆవిష్కరణ



**సుల్తానాబాద్, జనవరి 06 (నినాదం న్యూస్):** ఆరోగ్యమే మహాభాగ్యం... నడ వండి నడిపించండి అనే నినాదాన్ని అనుసరించి ప్రజలంతా ప్రతిరోజు నడకపై ఆసక్తి పెంచుకోవాలని డిప్యూటీ గవర్నర్ బుర్ర జగదీశ్వర్ గౌడ్ పిలుపునిచ్చారు.సోమవా రంసుల్తానాబాద్ ప్రభుత్వజూనియర్ కళాశాల మై దానంలో పెద్దపల్లి ఐటిఐ మైదానం వాకర్ అసోసి యేషన్ ద్వారా ముద్రించిన 2025 సంవత్సర నూ తన క్యాలెండర్ నువాకర్స్ ఇంటర్నేషనల్ అసోసి యేషన్ డిప్యూటీ గవర్నర్ బుర్ర జగదీశ్వర్ గౌడ్, మాజీ జెడ్పిటిసి,ఎంపీపీ ఐల రమేష్,డిస్ట్రిక్ట్ కో ఆ ర్డినేటర్ వెంకట్ రెడ్డి,పెద్దపల్లి,సుల్తానాబాద్ అధ్య క్ష, ప్రధానకార్యదర్శి లు లక్ష్మయ్య,రాజమల్లు, సం పత్ రెడ్డి,సతీష్,రాజమౌళి,బైరగోని రవీందర్ గౌడ్, మంద శ్రీనివాస్ గౌడ్,కొమరవెల్లి భాస్కర్ తో కలసి ఆవిష్కరించి,వాకర్స్ కు పంపిణీ చేశారు.ఈ కార్య క్రమానికి ముఖ్యఅతిథిగా డిప్యూటీ గవర్నర్ బుర్ర జగదీశ్వర్ గౌడ్ హాజరై,మాట్లాడుతూ..,ఆరోగ్యమే మహాభాగ్యం నడవండి నడిపించండి ఆరోగ్యంగా ఉండాలంటేయోగా,జిమ్,స్విమ్మింగ్ సైక్లింగ్, లాఫిం గ్ క్లబ్ లలో చేరండి అనే సందేశాన్ని ప్రపంచ వ్యా ప్తంగా వినిపించాలని లక్ష్యంతో మహానుభావుడు ఆల్వార్ దాసు మాజీ ఎమ్మెల్యే 1986 సంవత్సరం ప్రారంభించారని అన్నారు. అలాగే గ్రామ గ్రామాన వాకర్ అసోసియేషన్ లుఏర్పాటుచేసి ఆరోగ్యవం తమైనా సమాజాన్ని నిర్మించడమే లక్ష్యంగా, కరీం నగర్ 304డిస్టిక్ వాకర్ ఇంటర్నేషనల్ నూతన కేం ద్రంగా అత్యవసర ఏర్పాటుకు గవర్నర్ ద్వారా క రీంనగర్ ఉమ్మడి జిల్లా ప్రతినిధుల వాకర్స్ ఇంట ర్నేషనల్ ప్రెసిడెంట్ కి వినతి పత్రం సమర్పించడం జరిగిందని తెలిపారు.వాలీబాల్ క్రీడా కారుడు భా నుకి ప్రమాదం జరిగినప్పుడు అత్యవసర చికిత్స నిమిత్తం 30వేల రూపాయలను ఆర్థిక సహాయం అందించిన సుల్తానాబాద్ వాకర్ అసోసియేషన్ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు.

## సి.ఎం.కప్‌కు రాష్ట్రస్థాయి కరాటే పోటీల్లో గాయత్రి విద్యార్థిని



**పెద్దపల్లి,జనవరి 06(నినాదం న్యూస్):** సి.ఎం.కఫ్ 2024కు రాష్ట్రస్థాయి కరాటే పోటీలలో గాయత్రి విద్యానికేతన్ విద్యార్థి ఎంపికైనట్లు గాయత్రి విద్యా సంస్థల అధినేత శ్రీనివాస్ తెలిపారు.పల్లెల నుండి ప్రపంచ స్థాయి వరకు ఎదగాలని సీ.ఎం.రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టిన కరాటే సెలక్షన్ లో పెద్దపల్లి జిల్లాలోని గాయత్రి విద్యానికేతన్ లో 9 వ తరగతి చదువుతున్న విద్యార్థిని డి. స్ఫూర్తి జిల్లాలో సెలెక్ట్ అయి డిసెంబర్ 30 నుండి జనవరి 2వ తేదీ వరకు హైదరాబాద్ యూసుఫ్ గూడా, లోని కోట్ల విజయభాస్కర్ రెడ్డి స్టేడియంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి కరాటే పోటీల్లో పాల్గొని, ప్రశంస పత్రము పొందినట్లు కరాటే మాస్టర్ మల్యాల రామస్వామి ఒక ప్రకటనలో తెలియజేశారు.డి.స్ఫూర్తి ని గాయత్రి విద్యానికేతన్ చైర్మన్ అల్లెంకి శ్రీనివాస్,కరస్పాండెంట్ అల్లెంకి రజనీ దేవి,ప్రిన్సిపల్ విజయ్,ఉపాధ్యాయులు అభినందించారు.

## శ్రీపాద ప్రాజెక్ట్‌పై కర పత్రం విడుదల



**8ఇంక్లైన్ కాలనీ, జనవరి 06, నినాదం న్యూస్:** తెలంగాణ వరప్రదాత శ్రీ పాద ఎల్లంపల్లి ప్రాజెక్ట్ త్వరలో జాతికి అంకితం చేసి అధికారికంగా ప్రకటన రాబోతున్న నేపథ్యంలో రాష్ట్ర ఐ.టి, పరిశ్రమ, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి డి. శ్రీధర్ బాబు చేతుల మీదుగా పెద్దపల్లి జిల్లా యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు ఇరికి మహేష్ ఆధ్వర్యంలో కరపత్రం విడుదల చేయడం జరిగింది.ఇట్టి కార్యక్రమాలో పట్టణ అధ్యక్షుడు గుండేటి రాజేష్, కొండగటు దేవస్థానం డైరక్టర్ జె దామోదర్ రావు, కిషన్ నాయక్, కర్ర నవిన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.శ్రీపాద ప్రాజెక్ట్ ద్వారా గత దశాబ్ద కాలంగా తాగునీరు,సాగునీరు అందిస్తూ వివిధ ప్రాంతాలకు విడుదల అయ్యే నీటి యొక్క వివరాలు.హైదరాబాద్, సికింద్రాబాద్ నగరాలకు తాగునీరు 10 టీఎంసీలు. ఏంటీపీసీ కి 6.5 టీఎంసీలు,సింగరేణి పవర్ ప్లాంట్ 01 టీఎంసీ నీరురామగుండం కార్పొరేషన్ కు తాగునీరు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా 02 లక్షల ఎకరాల భూమి సాగునీరు.. మంథని నియోజకవర్గంలో 20,000 ఎకరాల సాగు నీరు గత దశాబ్ద కాలంగా అదిస్తుంది.ఉత్తర తెలంగాణ లో కీలకమైన వర ప్రదాతని అధికారికంగా ప్రారంభం చేయబోతున్న ప్రజా ప్రభుత్వం.

## ఓసీపీ-3 కాంటీన్‌లో ఆర్జీ1 జీఎం లలిత్‌కుమార్ ఆకస్మిక తనిఖీ



**8ఇంక్లైన్ కాలనీ, జనవరి 06, నినాదం న్యూస్:** రామగుండం ఎమ్మెల్యే ఓసీపీ -3 ని సందర్శించిన సమయంలో కార్మికుల తో కలిసి అల్పాహారం తిన్నపుడు ఫుడ్ బాగా లేదు అని డైరెక్టర్ (పా) కి ఫోన్ లో తెలియజేశారు. దీనికి సానుకూలంగా స్పందించిన డైరెక్టర్ (పా) వెంకటేష్, ఆర్జీ-1 జీఎం లలిత్ కుమార్ తో ఈ రోజు ఉదయం ఆకస్మికంగా క్యాంటీన్ ను సందర్శించడం జరిగింది. అక్కడ ఉన్న కార్మికులతో మాట్లాడి వారితో కలిసి అల్పాహారం తిని టీ తాగి ఇది ఏం ఫుడ్ అని చెప్పి అక్కడ ఉన్న సంబంధిత అధికారులను మందలించడం జరిగింది. అలాగే కుక్ ని మందలించడం జరిగింది. ఎమ్మెల్యే కి ఓసీపీ -3 కార్మికులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఐ ఎన్ టి సి వైస్ ప్రెసిడెంట్ కొత్త సత్యనారాయణ రెడ్డి, ఓసిపి త్రీ ఫిట్ సెక్రెటరీ ప్రసాద్, మల్లయ్య గౌడ్, ఇస్మాయిల్ అనంత రాములు, అశోక్ బేకం రవి, జాన్ తదితర సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## రాగినేడు గ్రామాన్ని రూరల్ మండలంగా ప్రకటించాలి



**పెద్దపల్లి,రూరల్ జనవరి 6 (నినాదం న్యూస్):** పెద్దపల్లి మండల పరిధిలోని రాఘి నేడు గ్రామాన్ని రూరల్ మండలంగా ప్రకటించాలని భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు తంగెడ రాజేశ్వరరావు ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు సోమవారం జిల్లా కలెక్టరుకు వినతిపత్రం సమర్పించారు. అనంతరం రాజేశ్వరరావు మాట్లాడుతూ,చిన్న జిల్లాల ఏర్పాటులో భాగంగా పెద్దపల్లి మండల కేంద్రాన్ని జిల్లాగా మార్చారని తెలిపిన ఆయన రూరల్ మండలాన్ని రాజకీయ కారణాల వల్ల ఏర్పాటు చేయలేదన్నారు.మళ్ళీ కొత్త మండలాల అంశం తెరమీదకు రావడాన్ని స్వాగతించిన ఆయన మండల కేంద్రానికి ఉండవలసిన అన్ని అర్హతలు రాఘనేడు గ్రామానికి ఉన్నాయన్నారు.13 గ్రామ పంచాయతిలకు సమాన దూరంలో ఉండటంతో పాటు కేంద్ర ప్రభుత్వం నూతనంగా ఏర్పాటు చేయదలిచిన ఎయిర్ పోర్టుల జాబితాలో రాఘనేడు పేరు ఉండటం గమనించాలని కలెక్టరుకు వివరించారు.రాఘనేడును రూరల్ మండలంగా ప్రకటించని పక్షంలో ఉద్యమాలకు పిలుపునిస్తామని రాజేశ్వరరావు స్పష్టం చేశారు.వివిధ పార్టీలకు చెందిన నాయకులు బుర్ర అంజయ్య, మల్కా కుమారస్వామి,మామిడిపల్లి బాపయ్య,పిప్పళ్ళ శ్రీనివాస్,గుమ్మడి విజయ్,సూత్రం పరమేష్,తాళ్ల లక్ష్మణ్, గుర్రాల లింగయ్య,చింతపండు మల్లయ్య,కట్ల కనకయ్య,చింతపండు శంకరయ్య,మల్కా మధు,మల్కా కొమురయ్య ఉన్నారు.

# సామాన్య మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రభుత్వ లక్ష్యం

- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్







**మంచిర్యాల టౌన్ జనవరి 06 నినాదం న్యూస్ :** రాష్ట్రంలో సామాన్య మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయం ఆవరణలో ఇందిరా మహిళా శక్తి పథకంలో భాగంగా హాజీపూర్ మండలం ముల్కల్ల గ్రామపంచాయతీలోని వీరాంజనేయ గ్రామ సంఘం-రాజరాజేశ్వరి చిన్న సంఘం సభ్యురాలు సుద్దాల విజయ పొందిన సంచార చేపల విక్రయ వాహనాన్ని జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి కిషన్, మంచిర్యాల, బెల్లంపల్లి రాజస్వ మండల అధికారులు శ్రీనివాస్ రావు, హరికృష్ణ లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా వివిధ అంశాలలో స్వయం సహాయక సంఘాల మహిళలను ప్రోత్సహిస్తూ ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు అవకాశం కల్పించడం జరుగుతుందని తెలిపారు. చేపల విక్రయ వాహనంలో తాజా చేపలు, అన్ని రకాల రుచికరమైన ఫిష్ ఫ్రై లభిస్తాయని తెలిపారు. లబ్దిదారులకు కేటాయించిన 10 లక్షల రూపాయల ప్రాజెక్టు విలువలో 4 లక్షల రూపాయలు సభ్యురాలి వాటాధనం, 6 లక్షల రూపాయలు ప్రభుత్వ రాయితీ ఉందని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఆర్థిక స్వావలంబన పొందాలని తెలిపారు. మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు అవసరమైన అన్ని రకాల శిక్షణ అందిస్తామని, మహిళలు ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాన్ని అందిపుచ్చుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని తెలిపారు. ఈ వాహనం ద్వారా చేపలు పొందేందుకు 7416639967 నంబర్లో సంప్రదించవచ్చని, ప్రజలు ఈ వాహనాన్ని వినియోగించుకొని లబ్దిదారులను ప్రోత్సహించాలని తెలిపారు. వివిధ శాఖల జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రైతు సంక్షేమ పథకాలు అమలు చేసిన ఘనత కేసీఆర్ దే



**పెద్దపల్లి,జనవరి 06(నినాదం న్యూస్):** కేసీఆర్ అంటే రైతుబంధు అని కాంగ్రెస్ అంటేనే మోసపూరితమైన పార్టీ అని మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి అన్నారు.సోమవారం బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు పెద్దపల్లి నియోజకవర్గంలోని అంబేద్కర్ కూడలిలో పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే,నియోజకవర్గ ఇంచార్జ్ దాసరి మనోహర్ రెడ్డి ఆధ్వర్యంలో అర్హులైన ప్రతి రైతుకి ఎకరానికి 15000 చెల్లించాలని నిరసన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆనాడు పదివేలు బిచ్చం అన్నారు. మరిప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తున్నదేమిటి,నువ్వు పెంచిన రెండు వేలు ముష్టి వేస్తున్నవా అని ప్రశ్నించారు.తెలంగాణలో పెద్ద ఎత్తున రైతు సంక్షేమ పథకాలు అమలుచేసి కేసీఆర్ రైతుబంధుగా నిలిస్తే. హామీలకు కోతపెడుతూ రేవంత్‌రెడ్డి రాబందుగా మారాడని అన్నారు. కాంగ్రెస్ అంటేనే మోసం, దగా, నయవంచన అని మరోసారి రుజువైందని.రైతుభరోసా ఎకరానికి రూ.15 వేలు ఇస్తామని మ్యానిఫెస్టోలో ప్రకటించి,12 వేలకు కుదించడమంటే రైతులను నిలువునా వంచించడమేనని ఆరోపించారు. స్థానిక సంస్థల ఎన్నికల గండాన్ని దాటేందుకే రైతు భరోసాపై కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటన చేసిందని.ఈ ద్రోహాన్ని రైతులు క్షమించరని అన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## గురుగోబింద్ సింగ్ జయంతి సందర్భంగా సిక్కుమతస్తుల భారీ ర్యాలీ..!

- ముఖ్య అతిథిగా భాజపా రామగుండం ఇన్‌చార్జ్ కందుల సాంధ్యారాణి..!



**గోదావరిఖని జనవరి 06 (నినాదం న్యూస్):** ఎన్టీపీసీ మేడిపల్లి సెంటర్లో బిజెపి సీనియర్ నాయకులు తోట కుమారస్వామి ఆధ్వర్యంలో సిక్కు మతస్తుల గురువు గురుగోబింద్ సింగ్ జయంతి సందర్భంగా ప్రత్యేక ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భాజపా రామగుండం ఇన్‌చార్జ్ కందుల సాంధ్యారాణి హాజరై ర్యాలిని ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గురుగోబింద్ సింగ్ ధర్మం కోసం, ప్రజల కోసం అందించిన సేవలను,వారి ధైర్యాన్ని, ఆత్మవిశ్వాసాన్ని ఈ సందర్భంగా గుర్తు చేసారు..ఆధ్యాత్మికంగా, సామాజికంగా గురుగోబింద్ సింగ్ జయంతి ఉత్సవం మనందరికీ ప్రేరణ కలిగించే పర్వదినమని అన్నారు.కార్యక్రమంలో సాంధ్యారాణి తమ ప్రత్యేక ప్రతిభతో కర్రసాము ప్రదర్శన చేసి అందరినీ ఆకట్టుకున్నారు. ఈ ప్రదర్శనపై సిక్కు సమాజం సభ్యులు ప్రశంసలు కురిపించారు.ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు మేరుగు హన్మంతు గౌడ్,కోమల మహేష్,పల్లికొండ నర్సింగ్ మరియు రఘుబీర్ సింగ్ , భీం సింగ్,అజీత్ సింగ్,బచన్ సింగ్,విక్రం సింగ్,రంజీత్ సింగ్,మంగల్ సింగ్,దోనాలత్ సింగ్,జర్నల్ సింగ్,అర్జున్ సింగ్,జీత్ కౌర్,కమల్ కౌర్,బసత్ కౌర్,రాజ్ కౌర్,అన్ను కౌర్,కిరణ్ కౌర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పనితీరును ఓర్వలేకనే ప్రతిపక్షాల ఆరోపణలు

- మాజీ మంత్రి, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి



**నిజామాబాద్ ప్రతినిధి, జనవరి 6 (నినాదం న్యూస్) :** రైతులకు అనుకూలంగా ప్రభుత్వ తీరును ఓర్వలేకనే బిజెపి , బీఆర్ఎస్ నాయకులు ఆరోపణలు చేస్తున్నారని మాజీ మంత్రి, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి అన్నారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సోమవారం మాజీ మంత్రి, బోధన్ నియోజకవర్గ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాగుచేసే ప్రతి ఎకరాకు సంవత్సరానికి రూ.12 వేలు, భూమిలేని నిరుపేదలకు ఏడాదికి రూ.12 వేలు అందజేస్తుందని అన్నారు.సన్నవడ్లు పండించే ప్రతి రైతుకు రెండు పంటలలో ప్రతి క్వింటాలుకు రైతు బోనస్, నిరుపేదలందరికీ రేషన్ కార్డులు,ఇండ్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లను ఈ నెల 26 నుండి అందిస్తామని చెప్పిన రాష్ట్ర ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలిపారు. తమ పార్టీల ఉనికికి ప్రమాదమని తెలిసే బిజెపి టిఆర్ఎస్ నాయకుల గగ్గోలు పెడుతున్నారని విమర్శించారు. అరెస్టు భయంతో కేటీఆర్ ఆగమాగం మాట్లాడుతున్నారని, గత ప్రభుత్వ తప్పిదాల వల్లే ఆర్థిక పరిస్థితి దిగజారిందన్నారు. ఒక్కొక్క వ్యవస్థను సవరించుకుంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముందుకు వెళు తున్నారన్నారు. రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తహర్ బిన్ హాందాన్, గ్రంథాలయ చైర్మన్ అంతారెడ్డి రాజారెడ్డి,మార్కెట్ కమిటీ చైర్మన్ గంగారెడ్డి, రాష్ట్ర ప్రచార కమిటీ మెంబర్ జవీద్ అక్రమ్, జిల్లా ఎన్ఎస్ యుఐ అధ్యక్షులు వేణు రాజ్,సేవాదళ్ సంతోష్, బొబ్బిలి రామకృష్ణ,ఈసా,అబ్దుల్ ఏజాజ్,అపర్ణ పాల్గొన్నారు.

**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం...**

కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన రైతు భరోసా హామీ మేరకు రైతులకు 12,000 రూపాయలు రైతు భరోసా, భూమిలేని రైతు కూలీలకు 12,000 రూపాయలు,ఇందిరమ్మ ఇండ్ల మంజూరు,రేషన్ కార్డుల మంజూరు ఈ నెల 26 తేదీన చేస్తామని ప్రకటించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. సోమవారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నగర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు కేశ వేణు ఆధ్వర్యంలో ముఖ్య అతిథులుగా మాజీ మంత్రి బోధన్ నియోజకవర్గ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.

## రైతులను 'భరోస' పేరుతో మోసం చేసిన రేవంత్ సర్కార్

- రైతుభరోసా ప్రకటించే మీటింగ్‌లో మంథని ఎమ్మెల్యే ఎందుకు కన్పించలే
- ఊసరవెల్లిలా రంగులు మార్చే మేనిఫెస్టో కమిటీ చైర్మన్
- మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్



**మంథని జనవరి 6 (నినాదం న్యూస్):** ఏడాది పాలనలో ఇచ్చిన ఏ ఒక్క మాటను నిలబెట్టుకోని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఈనాడు రైతుభరోసా పేరుతో మరోసారి రైతులను మోసం చేశాడని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. రైతుభరోసాపై స్పష్టత ఇవ్వకపోవడాన్ని నిరసిస్తూ బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపులో బాగంగా సోమవారం మంథని మండలం ఎగ్లాస్‌పూర్ గ్రామ శివారులోని ఓ రైతు పంట పొలంలో ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీ పత్రాలను స్థానిక నాయకులు, రైతులతో కలిసి ఆయన బురదలో పాతర వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనేక వాగ్దానాలు, హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ప్రజలను ప్రతీసారి మోసం చేస్తూనే ఉందన్నారు. రైతే రాజు అని చెప్పుకునే ఈ దేశంలో రైతుకు ఏ విషయంలోనూ రేవంత్ సర్కార్ స్పష్టత ఇవ్వడం లేదన్నారు. ఎన్నికల సమయంలో రైతుభరోసా పేరుతో ప్రతి రైతుకు ఎకరాకు రూ.15వేలు ఇస్తామంటూ హామీ ఇచ్చి ఏడాది తర్వాత రైతుభరోసా కింద రూ.12వేలు మాత్రమే ఇస్తామంటూ ప్రకటించడం విడ్డూరంగా ఉందన్నారు. ఆనాడు రైతులకు, కౌలు రైతులకు, రైతు కూలీలకు ఆసరా కల్పించేలా చూస్తామని భరోసా కల్పించి ఈనాడు ఆ విషయాలను గాలికి వదిలేశారని ఆయన ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీ అంటేనే అబద్దాలు అని మళ్లీ నిరూపించుకున్నారని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరిపాలనపై దృష్టి పెట్టాలని, ఢిల్లీకి సంచులు మోసే పనిని పక్కకు పెట్టాలని ఆయన హితవు పలికారు. ఆనాడు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు, మాటలను నమ్మి ప్రజలు ఓట్లు వేసి గెలిపించి అధికారం ఇస్తే ప్రజా వ్యతిరేక విదానాలు అవలం బిస్తూ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారని ఆయన దుయ్యబట్టారు. అయితే రైతు భరోసా కింద రూ.12వేలు ఇస్తామంటూ సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించిన మీటింగ్‌లో మానీఫెస్టో కమిటి చైర్మన్ ఎందుకు కన్పించలేదని ప్రశ్నించారు. మానీఫెస్టో తానే తయారు చేస్తున్నానని, ప్రజా సంక్షేమం కోసం అనేక పథకాలకు రూపకల్పన చేస్తున్నామని గొప్పలు చెప్పుకునే మానీఫెస్టో కమిటి చైర్మన్ రైతుభరోసా ప్రకటించే మీటింగ్‌లో సీఎం పక్కన లేకపోవడంపై ఆలోచన చేయాలన్నారు..

## 9న ఎస్ఎస్ఆర్ కళాశాలలో క్యాంపస్ ప్లేస్ మెంట్ డ్రైవ్

**నిజామాబాద్ ప్రతినిధి, జనవరి 6 (నినాదం న్యూస్) :** నగరంలోని ఎస్ఎస్ఆర్ డిగ్రీ కాలేజ్ లో ఈనెల 9న గురువారం క్యాంపస్ ప్లేస్ మెంట్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు కాలేజ్ చైర్మన్ డా.మారయ్య గౌడ్ తెలిపారు.. క్యాంపస్ ఇంటర్వ్యూలు గురువారం ఉదయం 10 గంటలకు ప్రారంభమవుతాయని తెలిపారు. తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్స్ అండ్ నాలెడ్జ్ (టాస్క్) ఆధ్వర్యంలో ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రముఖ కంపెనీలలో సర్టిఫైడ్ ఇంటర్ నెట్ కన్స్ ల్టెంట్ గా ఉద్యోగ అవకాలుశాలు ఉన్నట్లు తెలిపారు. గ్రాడ్యుయేట్ పూర్తి చేసినవారు, ప్రస్తుతం ఫైనల్ ఇయర్ చదువుతున్న వారు అర్హులని తెలిపారు. ఇంటర్వ్యూకు హాజరయ్యే వారు పదోతరగతి, ఇంటర్, డిగ్రీ మార్కుల సర్టిఫికెట్లతో పాటు ఆధార్ కార్డు, పాన్ కార్డు, పాస్ పోర్ట్ సైజ్ ఫోటోలు తీసుకుని రావాలని తెలిపారు.

## ప్రజావాణికి 122 ఫిర్యాదులు



**నిజామాబాద్ ప్రతినిధి, జనవరి 6 (నినాదం న్యూస్) :** ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు అధికారులకు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 122 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు అదనపు కలెక్టర్ అంకిత్, డీఆర్డీఓ సాయాగౌడ్, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, మెప్మా పీ.డీ రాజేందర్, ఇంచార్జ్ డీపీఓ శ్రీనివాస్, బోధన్ ఏసీపీ శ్రీనివాస్ లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ త్వరితగతిన పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఉన్నత లక్ష్యంతో విద్యార్థులు రాణించాలి

- సామాజిక సేవలో ప్రతీ ఒక్కరూ ముందుండాలి
- పోలీస్ హౌసింగ్ బోర్డు మాజీ చైర్మన్ కోలేటి



**పెద్దపల్లి రూరల్,జనవరి 06(నినాదం న్యూస్):** ఉన్నత లక్ష్యంతో విద్యార్థులు చదువుల్లో రాణించాలని రాష్ట్ర పోలీస్ హౌసింగ్ బోర్డు మాజీ చైర్మన్ కోలేటి దామోదర్ అన్నారు.పెద్దపల్లి మండలం రాగినేడు ప్రభుత్వ పాఠశాలకు బెస్ట్ రన్నర్స్ ఆర్గనైజేషన్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో సోమవారం రెండు బీరువాలు,15 సైకిళ్ళు,మధ్యాహ్న భోజనం ప్లేట్లు, విద్యార్థులకు స్కూల్ బ్యాగులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బెస్ట్ రన్నర్స్ కోలేటి సతీష్ ను అభినందించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో దామోదర్ మాట్లాడుతూ,సమాజంలో ప్రతి ఒక్కరూ తమవంతుగా తోటివారికి సామజిక సేవ చేయాలని పిలుపునిచ్చారు. విద్యార్థుల్లో క్రమశిక్షణ,పట్టుదల పెరగాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యాబోధన అందిస్తున్నారని పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పనలో స్వచ్ఛంద సంస్థ సహకరిస్తుందని హామీ ఇచ్చారు.బెస్ట్ రన్నర్ సతీష్ మాట్లాడుతూ జీవితంలో కష్టపడి అనుకున్న లక్ష్యాలను చేరుకోవాలని అవగాహణ చెడుకు దూరంగా ఉండాలని, తద్వారా మంచి ఆలోచనలు పెంచుకుని సన్మార్గంలో పయనిం చాలని సూచించారు. అనంతరం విద్యార్థులకు సైకిళ్ళు, బ్యాగులు,ప్లేట్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా గ్రామస్థులు కోలేటి దామోదర్,సతీష్ లను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో హెచ్ఎంలు చాట్ల ఆగయ్య,మెరుగు సతీష్, కోలేటి రమేష్,ఆల్లంకి లింగమూర్తి,కోలేటీ సంపత్,కోలేటి శ్రీనివాస్,అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ పద్మ,గుమ్మడి విజయ్,తంగెడ రాజేశ్వర్ రావు,మామిడిపల్లి బాపయ్య,బుర్ర అంజయ్య,కనకయ్య, శ్రీనివాస్,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## తప్పులు ఎత్తి చూపితే జైలుకు పంపుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం

### బీఆర్ఎస్ నేత, ఎమ్మెల్సీ కవిత



**ఆదిలాబాద్, (నినాదం):** కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న తప్పుడు పనులను నిలదీస్తే అక్రమంగా కేసులు బనాయించి జైలుకు పంపుతుందని బీఆర్ఎస్ నేత, ఎమ్మెల్సీ కవిత విమర్శించారు. మంగళవారం జిల్లాలోని ఇంద్రవెల్లి మండల కేంద్రంలోని అమరవీరుల స్థూపానికి బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బోథ్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్‌తో పాటు పలువురు నాయకులు పాల్గొని నివాళులర్పించారు. ఆసిఫాబాద్‌లోని దేవునిగూడ గ్రామంలోని ఆదివాసీ గోండు అక్కాచెల్లెళ్ళతో ఎమ్మెల్సీ కవిత ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వారు చూపించిన ఆప్యాయతకు, అభిమానానికి కవిత హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. అమరవీరుల స్థూపానికి నివాళులర్పించిన అనంతరం ఎమ్మెల్సీ కవిత మీడియాతో మాట్లాడారు. ప్రజల తరపున ఎవరు తమ గళం వినిపించినా ప్రభుత్వం వారిపై తప్పుడు కేసులు పెట్టి వేధింపులకు గురిచేస్తున్నదని ఆమె మండిపడ్డారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పై రేవంత్ సర్కారు ప్రతీకారేచ్ఛతో రగిలిపోతున్నదని, అందుకే ఆయనపై తప్పుడు కేసులు పెట్టి వేధిస్తున్నదని ఆరోపించారు. ప్రభుత్వం తమపై ఎన్ని అక్రమ కేసులు పెట్టినా భయపడేది లేదని ఎమ్మెల్సీ కవిత స్పష్టం చేశారు. ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ రైతు భరోసా కింద రైతులకు ఎకరాకు రూ.15 వేలు ఇస్తామని హామీ ఇచ్చిందని, కానీ ఇప్పుడు ఆ మొత్తాన్ని రూ.12 వేలకు తగ్గించి రైతులను తీవ్ర నిరుత్సాహానికి గురిచేసిందని కవిత విమర్శించారు.

# ఆర్టీసీని అభివృద్ధిలోకి తెచ్చాం



- కారుణ్య నియామకాలు చేశాం
  - రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్
- సంక్రాంతిలోగా ప్రతి నియోజకవర్గానికి ఇందిరమ్మ ఇళ్లు
  - మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి
- హనుమకొండలో ఎలక్ట్రికల్ బస్సులను ప్రారంభించిన మంత్రులు

**వరంగల్ బ్యూరో, (నినాదం) :** రాష్ట్రంలో ఆర్టీసీని అభివృద్ధి పథంలో నడిపించేందుకు ఇందిరమ్మ ప్రభుత్వం కృషి చేస్తుందని రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. సోమవారం హనుమకొండ హయాగ్రీవా చారి మైదానంలో వరంగల్ రీజియన్‌కు రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిన 50 ఎలక్ట్రికల్ బస్సులను రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పర్యావరణ అటవీ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ తదితరులతో కలిసి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం మాట్లాడుతూ గత ప్రభుత్వం ఆర్టీసీని దండగగా మార్చే ప్రయత్నం చేసిందని, కానీ తమ ప్రభుత్వం ఆర్టీసీని పండగ వాతావరణంలోకి తీసుకువచ్చిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కారుణ్య నియామకాలను చేపట్టిందన్నారు. కొత్తగా 3000 మందిని నియామకాల ద్వారా ఆర్టీసీ లో ఉద్యోగాలను కల్పించిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా 1000 బస్సులను కొనుగోలు చేసిందన్నారు. పర్యావరణ హితమైన ఎలక్ట్రిక్ బస్సులను కొనుగోలు చేసిందన్నారు. తొలిదశలో ఎలక్ట్రిక్ బస్సులను జిల్లా కేంద్రాల నుంచి హైదరాబాద్ కు నడిపిస్తుందన్నారు. హనుమకొండ జిల్లాకు 112 ఎలక్ట్రిక్ బస్సులను ప్రభుత్వం కేటాయించిందని, మొదటి విడతలో 50 బస్సులను వరంగల్ రీజియన్ కు కేటాయించిందన్నారు. సంక్రాంతి పండుగకు మరో 30 బస్సులను ప్రభుత్వం కేటాయించనుందని తెలిపారు. పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీల్లో భాగంగా ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణాన్ని చేపట్టినట్లు చెప్పారు. ఇప్పటి వరకు 127 కోట్ల మంది మహిళలు రాష్ట్రవ్యాప్తంగా ఉచితంగా ప్రయాణం చేశారని, దీంతో 4,500 కోట్ల రూపాయలను ప్రభుత్వం ఆర్టీసీకి చెల్లించిందన్నారు. జిల్లాలో ఎలక్ట్రికల్ బస్సుల నిర్వహణ కోసం స్టేషనులకు 10 కోట్ల రూపాయలను ఖర్చు చేయనుందని తెలిపారు. భవిష్యత్తులో ఆర్టీసీకి మరిన్ని మంచి రోజులు రానున్నాయి అన్నారు.

**సంక్రాంతికి ప్రతి నియోజకవర్గానికి ఇందిరమ్మ ఇండ్లు: మంత్రి పొంగులేటి**

ఆర్టీసీని గత ప్రభుత్వం ప్రైవేట్ పరం చేసేందుకు ప్రయత్నించిందని తప్పని పరిస్థితుల్లో అప్పటి ప్రభుత్వం యూటర్న్ తీసుకుందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. సంక్రాంతి నాటికి ప్రతి నియోజకవర్గానికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయనున్నట్లు చెప్పారు. ఇచ్చిన వాగ్దానాలతో పాటు ప్రజల సంక్షేమం అభివృద్ధి దృష్ట్యా అనేక పథకాలను అమలు చేస్తున్నామన్నారు. హాస్టల్స్ విద్యార్థులకు 40 శాతం మెస్ చార్జీలు, 200 శాతం కాస్మోటిక్ చార్జీలను ప్రభుత్వం అందిస్తుందన్నారు. ఇందిరమ్మ రాజ్యంలో సన్న వడ్లకు ప్రభుత్వం 500 రూపాయల బోనస్ అందిస్తుందన్నారు. ప్రతి సంవత్సరం నాలుగు లక్షల ఇళ్లను కట్టిస్తామని, మొత్తం 20 లక్షల ఇళ్లను తమ ప్రభుత్వం కట్టించేందుకు కృషి చేస్తామన్నారు. గత సర్కార్ అసంపూర్తిగా వదిలిన ఇళ్ల నిర్మాణాన్ని పూర్తి చేస్తామన్నారు. ధరణిని ప్రక్షాళన చేసి రెవెన్యూలో కొత్త చట్టాన్ని తీసుకువచ్చామని చెప్పారు. రైతు భరోసా ఇస్తామని, పేదోడి అవసరాలను గుర్తించి అవసరాలను నెరవేరుస్తామన్నారు.



**ఉచిత ప్రయాణం కోట్లాదిమందికి ఉపయోగం: మంత్రి సురేఖ**

ప్రభుత్వం అమలు చేస్తున్న ఉచిత బస్సు సౌకర్యాన్ని కోట్లాదిమంది మహిళలు సద్వినియోగం చేసుకుంటున్నారని మంత్రి కొండా సురేఖ పేర్కొన్నారు. వైద్య సేవల నిమిత్తం హైదరాబాద్ మహానగరానికి రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి ఆర్టీసీ బస్సుల్లో మహిళలు ఉచితంగా వెళ్లి వస్తున్నారన్నారు. పుణ్యక్షేత్రాలను కూడా మహిళలు ఉచితంగా దర్శించుకోగలుగుతున్నారని తెలిపారు. ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం ఉండడంతో గతంలో కంటే దేవాలయాల ఆదాయం మరింత పెరిగిందన్నారు. వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ ఆర్టీసీ బలోపేతానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రజలు గమనిస్తున్నారన్నారు. నగరానికి మంచి రోజులు వచ్చాయని, ప్రభుత్వం నగరాభివృద్ధికి కృషి చేస్తుందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 125 కోట్ల మంది మహిళలు ఉచితంగా ప్రయాణించారని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. ఈ పథకం ద్వారా మహిళల్లో సామాజిక అభ్యున్నతి కలిగిందన్నారు. హనుమకొండ జిల్లా కేంద్రం నుండి 112 ఎలక్ట్రికల్ బస్సులు నడవనున్నాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్యేలు రేవూరి ప్రకాష్ రెడ్డి, కేఆర్ నాగరాజు రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య, ఎమ్మెల్సీ బస్వరాజ్ సారయ్య, కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రాం రెడ్డి, హనుమకొండ వరంగల్ జిల్లాల కలెక్టర్లు ప్రావీణ్య, డాక్టర్ సత్య శారద, ఆర్టీసీ, రవాణా శాఖ అధికారులు పాల్గొన్నారు.

## సంచలనాత్మక కథనాలను వెలికి తీస్తున్న నినాదం

### రంగారెడ్డి జిల్లా మాజీ డిసిసి అధ్యక్షులు కేఎం ప్రతాప్



**కుత్బుల్లాపూర్, జనవరి 6 (నినాదం) :** సంచలనాత్మక వార్తా కథనాలు ప్రచురించడంలో నినాదం పత్రిక ప్రత్యేకత చాటుకున్నదని రంగారెడ్డి జిల్లా మాజీ డిసిసి అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కేఎం ప్రతాప్ తెలిపారు. సోమవారం కుత్బుల్లాపూర్ లోని ఆయన నివాసంలో నినాదం పత్రిక కాలమాని 2025 నూతన సంవత్సర క్యాలెండర్ ను పార్టీ ముఖ్యఅతిథలతో కలిసి ఆయన చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా కేఎం ప్రతాప్ మాట్లాడుతూ సమాజంలో నెలకొన్న అవినీతిపై నినాదం దినపత్రిక నిరంతర పోరాటం చేస్తున్నదని తెలిపారు. సామాజిక దృక్పథముతో ఏ పార్టీకి నాయకుడికి ప్రాధాన్యత ఇవ్వకుండా సమకాలీన వార్తలను సమదృష్టితో చూస్తూ వాస్త వికకథనాలు ప్రచురించడం నినాదం ప్రత్యేకతగా కొనియాడారు. వార్త సేకరణలో, ప్రచురణలో ఎటువంటి పక్షపాత వైఖరి పాటించకుండా స్వేచ్ఛాయుత వాతావరణంలో స్వచ్ఛతతో వార్తలను అందించడం నినాదం పత్రికకు సాటి లేదని ఆయన పేర్కొన్నారు.

పోటీ ప్రపంచంలో పెద్ద పత్రికలతో ఏమాత్రం తీసిపోకుండా సమాజానికి కావలసిన ఉత్తమ వార్తా సేకరణలో నినాదంకు ఎవరూ సాటి రారని వివరించారు. రానున్న కాలంలో నినాదం పత్రిక మరింత అభివృద్ధిని సాధించి పెద్ద పత్రికల సరసన నిలవాలని ఆశాభావం వ్యక్తం చేశారు.

## నిజాలు రాసే వార్తా వేదిక నినాదం

### అట్టహాసంగా పత్రిక క్యాలెండ్ ఆవిష్కరణ



**కరీంనగర్ జనవరి 6(నినాదం):** తీవ్ర పోటీగల ప్రస్తుత పరిస్థితుల్లో నిజాలు మాత్రమే రాసే పత్రికగా నినాదం నిలిచిందని శాతవాహన అర్బల్ డెవలప్‌మెంట్ చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు.సోమవారం నగర కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో నినాదం కరీంనగర్ జిల్లా నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆయన ఆవిష్కరించారు. ఆర్సీ ఇంచార్జి పూసాల సంపత్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో వివిధ పత్రికల రిపోర్టర్లు రంగు నగేష్, రాజు, కాంగ్రెస్ నాయకులు గుండాటి శ్రీనివాస్ రెడ్డి, షైన్ షా, ఖలీల్, షరీఫ్, మహాలక్ష్మి , షభానా, హనీఫ్, మీరాజ్, మామిడి సత్యనారాయణ, కమల్ తదితరులు పాల్గొన్నారు.

## పార్వతీదేవిగా కాజల్

మంచు కుటుంబం నుంచి వస్తున్న మోస్ట్ ప్రెస్టీజియస్ ప్రాజెక్ట్ కన్నప్ప. దాదాపు రూ.100 కోట్ల బడ్జెట్‌తో వస్తున్న ఈ సినిమాను కలెక్షన్ కింగ్ మంచు మోహన్ బాబు నిర్మిస్తుండగా.. మంచు విష్ణు కథానాయకుడిగా నటిస్తున్నాడు. విష్ణు సరసన ప్రీతి ముకుందన్ కథానాయికగా నటిస్తుంది. హిస్టారికల్ కం మైథాలజీ బ్యాక్‌డ్రాప్‌లో వస్తున్న ఈ చిత్రంలో ప్రభాస్‌తో పాటు బాలీవుడ్, కోలీవుడ్ అగ్ర తారలు నటిస్తున్న విషయం తెలిసిందే. ఈ చిత్రానికి మహాభారతం సీరియల్ ఫేమ్ ముఖేష్‌కుమార్ సింగ్ దర్శకత్వం వహిస్తున్నాడు. ఇప్పటికే మూవీ నుంచి మోహన్ బాబు, మంచు విష్ణులతో పాటు మోహన్ లాల్, శరత్ కుమార్ తదితర ప్రముఖుల ఫస్ట్ లుక్‌లను పంచుకున్న చిత్రబృందం తాజాగా స్టార్ బ్యూటీ కాజల్ అగర్వాల్ ఫస్ట్ లుక్‌ను విడుదల చేసింది. ఈ సినిమాలో కాజల్ అగర్వాల్ శివుడి భార్య పార్వతి దేవిగా కనిపించబోతుంది. "ముల్లోకాలు ఏలే తల్లి ! భక్తుల్ని ఆదుకునే త్రిశక్తి ! శ్రీ కాళహస్తిలో వెలసిన శ్రీ జ్ఞాన ప్రసూనాంబిక !" అంటూ ఫస్ట్ లుక్‌ను పంచుకున్నారు మేకర్స్. ఈ సినిమాలో పరమశివుడి పాత్రలో అక్షయ్ కుమార్ నటిస్తుండగా.. పార్వతి పాత్రలో కాజల్ నటిస్తున్నట్లు వెల్లడిరచింది.




## డైలమాకు చెక్...

### పొంగల్ కానుకగా థియేటర్లలోకి అజిత్‌కుమార్ గుడ్ బ్యాడ్ అగ్లీ

అభిమానులను ఊపిరాడకుండా చేసేందుకు బ్యాక్ టు బ్యాక్ సినిమాలను లైన్‌లో పెట్టిన యాక్టర్లలో టాప్‌లో ఉంటాడు కోలీవుడ్ స్టార్ యాక్టర్ అజిత్ కుమార్ ఈ స్టార్ యాక్టర్ నటిస్తోన్న చిత్రాల్లో ఒకటి గుడ్ బ్యాడ్ అగ్లీ అధిక్ రవిచంద్రన్ దర్శకత్వం వహిస్తున్నాడు. టాలీవుడ్ టాప్ బ్యానర్ మైత్రీ మూవీ మేకర్స్ తెరకెక్కిస్తున్న ఈ మూవీ యాక్షన్ డ్రామా నేపథ్యంలో వస్తోంది. ఈ చిత్రం పొంగల్ కానుకగా ప్రేక్షకుల ముందుకు రాబోతుందని వార్తలు వచ్చినా.. రిలీజ్ విషయంలో డైలామా కొనసాగుతూనే ఉంది. ఫైనల్‌గా మేకర్స్ విడుదలపై క్లారిటీ ఇచ్చేశారు. ఈ చిత్రాన్ని ఏప్రిల్ 10న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల చేస్తున్నట్టు ప్రకటిస్తూ కొత్త లుక్ ఒకటి షేర్ చేశారు. వేరే లెవల్ ఎంటర్‌టైన్‌మెంట్ కోసం డేట్ లాక్ చేశాం.. అంటూ లాంచ్ చేసిన పోస్టర్‌లో అజిత్ కుమార్ చేతిలో పిస్తోల్ పట్టుకొని సాల్ట్ పెప్పర్ స్టైలిష్ లుక్‌లో కనిపిస్తున్నాడు. ఈ చిత్రంలో త్రిష ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తుండగా.. యోగిబాబు, రాహుల్ దేవ్, అర్జున్ దాస్, సునీల్, ప్రభు ఇతక కీలక పాత్రల్లో నటిస్తున్నారు. అజిత్ కుమార్ దీంతోపాటు మగిజ్ తిరుమేని డైరెక్షన్‌లో విదాముయార్చి సినిమా కూడా చేస్తున్నాడు. అజిత్ సార్ నాకు ఈ జీవితకాల అవకాశాన్ని అందించినందుకు ధన్యవాదాలు. లవ్ యూ సో మచ్ సార్ అంటూ అధిక్ రవిచంద్రన్ షేర్ చేసిన వీడియో, ఫొటో ఇప్పటికే నెట్టింట రౌండప్ చేస్తూ సినిమాపై హైప్ క్రియేట్ చేస్తున్నాయి.



నినాదం సినిమా

### అల్లు అర్జున్‌కి హైదరాబాద్ రాంగోపాల్ పేట్ పోలీసులు మరోసారి నోటీసులు

సినీ నటుడు అల్లు అర్జున్‌కి హైదరాబాద్ రాంగోపాల్ పేట్ పోలీసులు మరోసారి నోటీసులపారు. సంధ్య థియేటర్ ఘటనలో గాయపడి.. సికింద్రాబాద్ కిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న శ్రీతేజ్‌ను పరామర్శించేందుకు అల్లు అర్జున్ వెళుతున్నాడని సమాచారం అందుకున్న పోలీసులు బన్నీకి ఆదివారం నోటీసులు పంపిన సంగతి తెలిసిందే. ఈ నోటీసులలో అల్లు అర్జున్ ఆసుపత్రికి వస్తున్నాడని మాకు సమాచారం అందింది. దయచేసి మీరు ఇక్కడ రావొద్దని పోలీసులు సూచించారు. ఒకవేళ పరమర్శకు వస్తే తమ సూచనలు పాటించాలన్నారు. ఏదైనా జరిగితే అల్లు అర్జున్ బాధ్యత వహించాల్సి వస్తుందని నోటీసుల్లో పేర్కొన్నారు. దీంతో తన పర్యటనను అల్లు అర్జున్ వాయిదా వేసుకున్నట్లు తెలిసింది. ఇదిలావుంటే అల్లు అర్జున్‌కి మరోసారి నోటీసులు పంపారు రాంగోపాల్ పేట్ పోలీసులు.

## గేమ్ ఛేంజర్ విడుదల చేయొద్దు

### శంకర్‌కు ఇండియన్ - 3 టీం అల్టిమేటం



కోలీవుడ్ స్టార్ డైరెక్టర్ శంకర్ దర్శకత్వం వహిస్తున్న పాన్ ఇండియా ఫ్రాంఛైజీ ప్రాజెక్ట్ ఇండియన్ 3. భారతీయుడుకు కొనసాగింపుగా వస్తోన్న ఈ చిత్రంలో కమల్‌హాసన్ టైటిల్ రోల్‌లో నటిస్తున్నాడు. మరోవైపు శంకర్ దర్శకత్వంలో రాంచరణ్ హీరోగా నటిస్తోన్న గేమ్ ఛేంజర్ జనవరి 10న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో గేమ్ ఛేంజర్ విడుదలపై సందిగ్ధం నెలకొంది. దీనిక్కారణం పాపులర్ ప్రొడక్షన్ హౌస్ లైకా ప్రొడక్షన్స్ తీసుకున్న నిర్ణయమే. ఇండియన్ 3 షూటింగ్‌ను పూర్తి చేసి విడుదల చేసే వరకు తమిళనాడులో గేమ్ ఛేంజర్‌ను విడుదల చేయొద్దని శంకర్‌కు లైకా ప్రొడక్షన్స్ అల్టిమేటమ్ జారీ చేసింది. ఈ మేరకు లైకా ప్రొడక్షన్స్ తమిళ నిర్మాత మండలిని కలిసి ఫిర్యాదు చేసింది. అయితే ఇండియన్ 3కి సంబంధించి కొన్ని పోర్షన్లతోపాటు పాట చిత్రీకరణ పెండిరగ్‌లో ఉండగా.. గేమ్ ఛేంజర్ విడుదల తర్వాత చిత్రీకరణ పూర్తి చేస్తానని శంకర్ లైకా టీంకు చెప్పినట్టు ఇన్‌సైడ్ టాక్. ఈ విషయంపై శంకర్–లైకా ప్రొడక్షన్స్ మధ్య చర్చలు కొనసాగుతున్నట్టు కోలీవుడ్ సర్కిల్ సమాచారం. ఈ నేపథ్యంలో మరి తమిళనాడులో గేమ్ ఛేంజర్ అనుకున్న సమయానికే విడుదలవుతుందా..? లేదా..? అనేది సర్వత్రా ఉత్కంఠ నెలకొంది.

## ట్రోల్స్‌తో డిప్రెషన్స్‌లోకి వెళ్లిపోయా

### - మీనాక్షి చౌదరి



ప్రస్తుతం తెలుగు, తమిళ భాషల్లో స్టార్ హీరోలతో సినిమాలు చేస్తూ ఫుల్ బిజీగా ఉన్న భామల్లో ఒకరు మీనాక్షి చౌదరి. ఈ బ్యూటీ గతేడాది దళపతి విజయ్‌తో ది గోట్ సినిమాలో మెరిసిన విషయం తెలిసిందే. ఆ తర్వాత లక్కీ భాస్కర్‌తో బ్లాక్ బస్టర్ హిట్టందుకుంది. అయితే ది గోట్ సినిమా ఈ బ్యూటీ మాత్రం ఆశించిన స్థాయిలో బ్రేక్ ఇవ్వలేకపోయింది. త్వరలోనే అనిల్ రావిపూడి దర్శకత్వంలో వెంకటేశ్ హీరోగా రాబోతున్న సంక్రాంతికి వస్తున్నాం సినిమాతో ప్రేక్షకులకు హాయ్ చెప్పనుంది. ఈ సినిమా జనవరి 14న విడుదల కానుంది. ఈ నేపథ్యంలో ప్రమోషనల్ ఇంటర్వ్యూలో మీనాక్షి చౌదరి తన లైఫ్‌లో ఎదుర్కొన్న కష్టతరమైన విషయాన్ని ఒకటి షేర్ చేసుకుంది. విజయ్‌తో కలిసి నటించిన ది గోట్ సినిమా విడుదలయ్యాక నా నటనపై ఆన్‌లైన్‌లో చాలా ట్రోల్స్ వచ్చాయి. ఈ ట్రోల్స్‌తో వారంపాటు నేను డిప్రెషన్‌లోకి వెళ్లేలా చేశాయంటూ చెప్పుకొచ్చింది మీనాక్షి చౌదరి. ఇప్పుడీ కామెంట్స్ నెట్టింట వైరల్ అవుతున్నాయి. ఇటీవలే ఈ మూవీ నుంచి విడుదల చేసిన వెడ్డింగ్ వీడియో నెట్టింట వైరల్ అవుతోంది.

## ఎమర్జెన్సీ ట్రైలర్ రిలీజ్



బాలీవుడ్ ఫైర్ బ్రాండ్ కంగనా రనౌత్ స్వీయ దర్శకత్వంలో వస్తున్న తాజా చిత్రం 'ఎమర్జెన్సీ'. దివంగత భారత ప్రధాని ఇందిరాగాంధీ జీవిత చరిత్ర ఆధారంగా రూపొందిన ఈ సినిమాలో ఇందిరాగాంధీగా కంగనా నటిస్తున్న విషయం తెలిసిందే. ఈ చిత్రం గతేడాది ప్రేక్షకుల ముందుకు రావాల్సి ఉండగా.. అనుకోని కారణాల వలన వాయిదా పడిరది. అయితే రీసెం ట్‌గా సెన్సార్ పూర్తి చేసుకున్న ఈ చిత్రం జనవరి 17న ప్రేక్షకుల ముందుకు రానున్నట్లు ప్రకటించింది. ఈ సందర్భంగా ట్రైలర్‌ను విడుదల చేసింది చిత్రబృందం. ఇందిరా గాంధీ ప్రధాన మంత్రిగా ఉన్న సమయంలో 1975 నుంచి 1977 వరకు 21 నెలల పాటు 'ఎమర్జెన్సీ' విధించిన విషయం తెలిసిందే. ఈ సమయంలో భారత ప్రజలు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొన్నారు. మీడియా ఎలా అణచివేయబడిరది. వంటి యదార్థ సంఘటనల ఆధారంగా ఈ సినిమా రాబోతుంది. ఈ సినిమాను జీ స్టూడియోస్, మణికర్ణిక ఫిలిమ్స్ బ్యానర్లు నిర్మిస్తున్నాయి. ఈ చిత్రంలో అనుపమ్ ఖేర్, మహిమా చౌదరి, మిలింద్ సోమన్, శ్రేయాస్ తల్పాడే తదితరులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు.

Printed, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai Enterprises Plot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S).
Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, RNI NO. APTEL /2003/11288, CELL : +91 80742 79741